REGD No. H 18

విడిప్రతి 0-25 పై.

3-6-66 శుక్రవారం

యువాణి

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 38] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [సంచిక 22

కాకినాడ-చీరాల

ఒకచోట సంజీవరెడ్డిగారికి బ్రహ్మరథం-ఇంకోచోట సంజీవయ్య బలప్రదర్శనం!

ముఖ్యమంత్రిలో అసంతృప్తి, విరక్తి, ఉదాసీనత

(మా హైదరాబాదు లేఖ)



కాకినాడ రాజకీయ మహానభ నందర్భంలో నీలం సంజీవరెడ్డిగారిని ఈ విధే ఖరి కలుసుకున్నప్పుడు బొంబాయి కేంద్ర ఎన్నిక సంచూనికి జరిగిన ఎన్నికలో ఆయనకు లభించిన మనవిజయంగూర్చి ప్రస్తావించి, అభినందించినప్పుడు, "అందులో దించేమున్నది; మీరు ఆశించలేదా?" అన్నాడు.

ఆయన విజయంపై అపనమ్మకంలేదు కాని అన్ని హెచ్చువోట్లతో విజయం పొందుతారని సాధారణంగా ఆశించలేదు. అయనే 100 వోట్లు అశించానని కాని 118 వచ్చాయనీ చెప్పారు.


ఏమైతేనేమి ఆంధ్రలో సంజీవరెడ్డి అనుయాయులు తమ నాయకునికి విజయం లభిస్తుందనీ, దానికి తగ్గట్టుగా తమ సంతోష సంబరాలను కాకినాడ రాజకీయ మహానభలో అత్యుత్సాహంతో, తమ వాయకుని అనమాన వలంకుబడీ ప్రభావాలనూ ఎదిరి హృదయ భయంకరంగా ప్రదర్శించాలనీ అన్నివిధాల్లో ముందుగానే చేసుకున్నారు. మహానభ ఏర్పాట్లను, కార్యక్రమాలను అవిధంగానే జరిపించారు. సంజీవయ్య వర్గమునుంచి తప్పుకున్నప్పటికీ, ఇంకా పూర్తిగా సంజీవరెడ్డిగారికి దాసోహమనని వారుకూడా వారి ముఠాలో చేరిపోయారు. అటు సంజీవయ్య, ఇటు సంజీవరెడ్డి నాయకత్వాలనుకాక మధ్యే మార్గ మవలంబించ దలచుకున్న వి. వి. రాజా ప్రభృతులుకూడా సంజీవరెడ్డిగారికి కాకినాడలో బ్రహ్మరథం బట్టారు. సంజీవరెడ్డిగారుకూడా న్యాయంగా ఎంతోతృప్తిగా వుత్సాహంగా కనిపించారు.

బొంబాయిలో జరిగిన ఎన్నికల చరితం వార్తలు రాగానే రాజధానిలో సంజీవయ్య పట్ల వలువరికి చాలా సానుభూతి కలిగింది. ఓటమి తప్పని సరని తెలుస్తున్నప్పటికీ ముందుగానే వువనంహరించుకొని ప్రజల్లో, తమ అనుచర వర్గంలోను మొదటినుంచీ వున్న ఆశావిశ్వాసాలను ఎందుకు వరిరక్షించుకోలేదు - అనేభావాలు కలిగాయి. సంజీవయ్యగారికి ఇక ఆంధ్రరాజకీయాల్లో చెప్పుకోదగిన వలుకుబడి వుండబోదని, సంజీవయ్య అధ్యాయం వరినమాప్తి చెందిందనికూడా భావించారు.

ఈవిషయమై అనలు సంజీవయ్యగారినే ప్రశ్నిస్తే ప్రస్తుతం నేనేమీ చెప్పదలచుకోలేదనీ, సరియైనసమయానికి తగు నమాకుని అనమాన వలుకుబడీ ప్రభావాలనూ ఎదిరి హృదయ భయంకరంగా ప్రదర్శించాలనీ అన్నివిధాల్లో ముందుగానే చేసుకున్నారు. మహానభ ఏర్పాట్లను, కార్యక్రమాలను అవిధంగానే జరిపించారు. సంజీవయ్య వర్గమునుంచి తప్పుకున్నప్పటికీ, ఇంకా పూర్తిగా సంజీవరెడ్డిగారికి దాసోహమనని వారుకూడా వారి ముఠాలో చేరిపోయారు. అటు సంజీవయ్య, ఇటు సంజీవరెడ్డి నాయకత్వాలనుకాక మధ్యే మార్గ మవలంబించ దలచుకున్న వి. వి. రాజా ప్రభృతులుకూడా సంజీవరెడ్డిగారికి కాకినాడలో బ్రహ్మరథం బట్టారు. సంజీవరెడ్డిగారుకూడా న్యాయంగా ఎంతోతృప్తిగా వుత్సాహంగా కనిపించారు.

—కొరవ 12 వ పేజీలో

శ్రీ దర్శి గురుస్వామి శెట్టి నిర్యాణం



నెల్లూరువైశ్యప్రముఖులు, నెల్లూరు బ్రదర్‌అండ్ టింబరు మర్చంట్సు అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు శ్రీ దర్శి గురుస్వామిశెట్టి గారు 26-5-66 తేది రాత్రి 9-51 గంటలకు స్వగృహంలో స్వర్గస్థులయినారు.

వీరు నెల్లూరులో థక్కర్ బాపా పేరుతో నెలకొల్పబడిన యానాది బాలుర హాస్టలుకు భవనాన్ని నిర్మించి యిచ్చిన దాత. కర్నూలుజిల్లా గజ్జలకొండకు హైస్కూలు ప్రసాదించిన విద్యాభిమాని. నెల్లూరు వైశ్యహాస్టలు, తదితర అనేక సంస్థలకు గుప్తదానము లొసర్చిన వుదార హృదయులు.

వారి పుత్రుడు

శ్రీ డి. రామచంద్రరావు

వారికి నిత్యకర్మలు చేయుచున్నారు.

గురుస్వామిశెట్టిగారి ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించుగాక!

ముఖ్యమంత్రి పార్టీ విశ్వాసాన్ని కోరుతారా?

రాష్ట్రరాజకీయాల ప్రత్యేక పరిస్థితి దృష్ట్యానూ, తన మంత్రివర్గసహచరులు కొందరు తనకు వ్యతిరేకంగావున్నారనే అభిప్రాయందృష్ట్యానూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు ఈ నెలాఖరులో జరుగే శాసనసభ కాంగ్రెస్‌పార్టీలో తనపట్ల విశ్వాసాన్ని ప్రకటించవలసిందిగా కోరవచ్చునని రాజకీయవర్గాలలో ఒక వూహాగానం. శాస్త్రవకటనతర్వాత శాఖల మార్పుల-చేర్పుల విషయంలో స్వతంత్రంగా వ్యవహరించగలరనేదికూడా ఆ వదంతులలో ఒ భాగం.

కాని ముఖ్యమంత్రి ఇప్పుడు ఆ 'రిస్క్' తీసుకోరని మరికొందరు బల్లగుద్ది వాదిస్తున్నారు.

— —

పోటాపోటీలుగా ఐక్యతా ప్రయత్నాలు!

(మా హైదరాబాదు విలేఖరి పోస్ట్ వర్తమానం)



"సంజీవరెడ్డి-సంజీవయ్య ఏకంకావాలి"

కాకినాడ-చీరాలలో జరిగిన రాజకీయ పరిణామాలను పూనుకొని మే మాసాంతానికి హైదరాబాద్ చేరుకోగానే ఎవ్వరూ శేనంతగా విచిత్రమైన, వొకరకంగా బాహాటమైన ఐక్యతా ప్రయత్నాలతో రాబోవాని రాజకీయ వాతావరణం దట్టంగా కనపడింది. ఏమిటీ ఐక్యతా ప్రయత్నాలు? ఏమిటి పిటిన్యూహవ న్యూహాలు?

వి. సి. గారు యిటీవల అదేవనిగా చెప్తున్న సంజీవరెడ్డి - సంజీవయ్యగారల ఐక్యతా ప్రయత్నం వొకటి వుండనేవుంది. ఏ. సి. హైద్రాబాదు వచ్చినతర్వాత యీ 30-31 తేదుల్లో యీ సంజీవయ్య

ఏ. సి. కి హెచ్చరిక?



"బ్రహ్మానందరెడ్డి-సంజీవయ్య సమైక్యంకావాలి"

ఐక్యతాసాధనలో వుభయులకూ వొక 'రాజకీయ లంచ్' యేర్పాటు కోసం ప్రయత్నించి మూతారసి, ఆ ప్రయత్నానికి సంజీవరెడ్డిగారు కొంత సుముఖతలాంటిది ప్రదర్శించినా సంజీవయ్యగారినుండి అంత సుముఖత వ్యక్తంకాలేదనీ, అందువల్లనే ప్రస్తుతానికి అట్టాంటిదేదీ పిర్యాటుగాకుండానే విఫలమైందనీ తెలుస్తున్నది.

దీనికి వ్యతిరేకంగా సంజీవయ్య-బ్రహ్మానందరెడ్డిగార్లను కలిపే ఐక్యతా ప్రయత్నమొకటి వి. వి. రాజా, టి. సి. కొండయ్యగారలనుండి జరుగుతున్నట్లు గత కొన్నాళ్లుగా వినబడుతున్నది. అయితే యిది సైతం సఫలమైనదనడానికి వీలులేదు కాని, అంత నిరాశాజనకంగామాత్రం లేదని అర్థమౌతున్నది. ఈ నెలలో ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ అంధ్రలో పర్యటించే సందర్భంలో ముఖ్యమంత్రితోబాటు సంజీవయ్యగారుకూడా వుండేటట్లు కొన్ని ప్రయత్నాలు సాగుతున్నట్లున్నాయి. ఇందుకు సంజీవయ్యగారిని వొప్పించడానికి,

—కొరవ 7 వ పేజీలో

శ్రీ వేంకటేశ్వర ట్యుటోరియల్ కాలేజి

ఉస్మాఖాసాహెబుపేట — నెల్లూరు - 2.

[TYPE INSTITUTE ATTACHED]

P. U. C., VII Form, MATRIC, S. S. L. C. లకు, హిందీ పరీక్షలకు ఉత్తమ శిక్షణ యివ్వబడును.

క్లాసులు 10-6-66 నుంచి ప్రారంభం.

I, 2 పారములు చదువుకొన్నవారినైనను 2 నెలలలో మెట్రిక్ పరీక్షకు పంపి పాస్ అగునట్లు చేయుచున్నాము. వ్యయమేకుగా S. S. L. C. కి పోవు బాలికలకు ఉత్తమ శిక్షణ యివ్వబడును.

MERITS of the COLLEGE

(1) అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులద్వారా ఉత్తమ శిక్షణ (2) ప్రిన్సిపాల్ గారు 24 గంటలు కాలేజిలోనే యుండి రాత్రిళ్ళు విద్యార్థులచే చదివించుట (3) అర్హులైనవారికి ఫీజు తగ్గింపు (4) ఇంగ్లీషు - లెక్కలు - సైన్సులకు యెక్కువ ప్రాముఖ్యత (5) పైపు - షార్టు హాండు కూడ నేర్పుకొనుటకు వనతి (6) మంది చిన్నవులు - తక్కువ ఫీజు (7) బాలికలకు వ్యక్తిగత సౌకర్యములు (8) వ్యక్తిగతమైన శ్రద్ధ (9) మంది ప్రత్యక్షణ.

పూర్తివివరములకు:-

వి. వెంకటరమణయ్య, B. A. B. Ed. ప్రిన్సిపాల్.

క్రాప్ ఇన్‌స్పెక్టర్స్ ట్రైనింగ్ ఇండస్ట్రియల్ ట్రైనింగ్‌స్కూలు సర్టిఫికేట్ కోర్సులకు

ప్రవేశ దరఖాస్తులు

(1) వీవింగు, స్పిన్నింగు, (కం) అగ్రికల్చర్ (బాలురకు)

(2) కటింగ్, టైలరింగ్, యంబ్రాయిడరీ, నిడిల్‌వర్కు అండ్ డ్రస్ మేకింగ్ (బాలికలకు)

అర్హతలు:- 8-వతరగతి ప్యాసై వయస్సు బాలురకు 13 నుండి 18 నం॥ వరకు, బాలికలకు 12 నం॥ నుండి 17 నం॥ వరకు వుండవలెను. ఆదికవయస్సుగలవారి విషయమై డైరెక్టర్ అఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (హైదరాబాద్) వారి వుత్తరువులకి లోబడి వ్యక్తిగత పరిస్థితులలో వ్యవేశము లీయబడును. శిక్షణ పూర్తిచేసి ఉత్తీర్ణులైనవారికి టెక్నికల్ డైరెక్టర్ హైదరాబాదువారు స్కూలు సూపరింటెండెంటు యొక్క రిపోర్టునుబట్టి సర్టిఫికేటు ఇచ్చెదరు. వీరు జిల్లా పరిషత్‌లోను, పంచాయతీ సమితులు గవర్నమెంటుసంస్థలలో క్రాప్ ఇన్‌స్పెక్టరు ఉద్యోగములకు అర్హులగుదురు. రు. 1/- యం. ఓ. చేసి, దరఖాస్తులు ప్రాస్పెక్టస్ను పొందవచ్చును. ట్రైనింగు కాలపరిమితి 2 నం॥లు. దరఖాస్తులు వంపగోరువారు 20-6-66 లేదిలోగా ఈ క్రింది అడ్రసుకు వంపగోరెదము.

హాస్టలు వసతికూడా కలదు.

టి. జయవాణి - కరస్పాండెంటు.

పి. కృష్ణమూర్తి,
మావరింటెండెంటు.

ఇండస్ట్రియల్ ట్రైనింగు స్కూలు,
కావలి - నెల్లూరుజిల్లా

నంద్యాల డి॥ ము॥ కోర్టులో

S.C. 108 of 65 E.P. 153 of 66

నత్తి చిన్నవుర్‌రెడ్డి —వాది.

దివ్వెవు పోలిరెడ్డిగారి బాలవీరారెడ్డి —ప్రతివాది.

ఈ నెంబరు ప్రతివాది తాలూకు యీ క్రింద కనువరచిన ఆస్తిని పై కోర్టువారి యెదుట 15-6-1966 తేది వుదయం 10 గంటలకు వేలంచేయబడును. సదరు వేలంరోజా నవాలుదారులు హాజరయి వేలంలో నవాలు చేయవచ్చును.

— షెడ్యూలు —

1. న. వుండ నె 319 పైకి ఎ 1-28 ట్టు శిస్తు రూ. 1-30 లు శిగంతాతచేను. 2. ఇన్నాళ్ళ వుండ నె 309 రు పయిక్కి య 1-37 ట్లు శిస్తు రూ 1-40 లు పావని చేను. ఈ ఆస్తులు అర్దగడ్డ తాలూకా దబ్బగుంట్ల గ్రామంలోనివి.

—జి. శ్యామరావు, అడ్వకేటు.

Before the Estate Abolition Tribunal, CHITTOR

O. P. No. 46 of 1966

Jade Mari Siddappa —Petitioner.

K. V. Anantha Subba Rao —Respondent.

The above petition recognise the claim of the petitioner to the sum of Rs. 3000 representing the petitioners share in the first Instalment of the final compensation deposited for his Easte of Venugopalapuram included in the Karkambadi Estate, Chandragiri Taluq is posted to 15-6-1966. Objections, if any, can be filed then by 10 a. m.

—G. RAGHAVACHARI,
Advocate for the petitioner.

★ జమీన్‌రైతు ★

శ్రీ పరాభవ జ్యేష్ఠ శుద్ధ పూర్ణిమ ★ శుక్రవారం 3-6-1966

ప్రమాదాలా? విద్రోహచర్యలా?

విజయవాడ, గుంటూరు, ఆ పరిసరాల్లో నిత్యం జరుగుతున్న దహనకాండకు కారణాలేమిటో విచారణచేయుటకు హైకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో ఒక సంఘాన్ని నియమించుటకు ఆంధ్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఇప్పటికైనా ఈచర్య తీసుకున్నందుకు ఆంధ్రమంత్రివర్గం అభినందనీయమైనది.

వేనవిడాలంలో అగ్నిప్రమాదాలు సంభవించడం అసహజమేమీకాదు. ఈప్రమాదాలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతుంటాయి. వాటిలో కొన్ని దారుణంగావుంటాయి. నష్టము విపరీతంగా వుంటుంటుంది. ఇవి ప్రజల అజాగ్రత్తవల్ల, ప్రకృతి అనుకూలతవల్ల జరుగుతుంటాయి. విజయవాడ, గుంటూరు పరిస్థితులుమాత్రం వేరు. ఇక్కడ ఒక్కప్రమాదంకాదు, ఒక్కరోజుకాదు. అనుదినం, అనంఖ్యాకంగా, వరుసగా జరుగుతున్నాయి. కొంపగోడి, ఆస్తిపాస్తి అంతాకోల్పోయి, కొన్నిసందర్భాలలో అప్తులను సైతం అహుతిచేసుకొని, తిండి-గుడ్డ-నీడలేక పిల్లాజల్లా, అడమగ అందరూ గోడు గోడుమంటున్నారు, దిక్కుతోచక విలపిస్తున్నారు, భయభ్రాంతులై బ్రతుకుతున్నారు. గుంటూరు, విజయవాడ ప్రజలకీవితాలు బాధామయంగా, దయనీయంగా వుంటున్నవి.

ఇవి ప్రమాదాలా? లేక, విద్రోహచర్యలా? అనేది తేలలేదు. విజయవాడలో సంభవించినవుడు ఇవి కేవలం ప్రమాదాలేనని, విద్రోహచర్యలుకావని ప్రభుత్వాధిపతులు, పోలీస్‌అధికారులుకూడా భావించారు. గుంటూరు సంఘటనలకు సంబంధించి అవి ప్రమాదంవల్ల సంభవించినవికావని, కేవలం విద్రోహచర్యలేనని ఒక జననాయకుడు, ఒక కాంగ్రెస్ నాయకుడు ప్రకటించారు. ఇందులో ఏనసంఘనాయకుడు దీనికి కారణం కమ్యూనిస్టులేనని బహిరంగంగా ఆరోపించుటకుకూడా వెనుదీయలేదు. యదార్థమేమిటో విచారణలో బహిర్గతం కావలసివున్నది.

ఈ అగ్నిప్రమాదాల స్వభావము, శీఘ్రత చూస్తేమాత్రం వీటిని ప్రజలు ప్రమాదాలని నమ్మలేకున్నారు. న్యాయవిచారణలో యివి విద్రోహచర్యలేనని రుజువైతే, ప్రజలను ఈవిధంగా భీభత్సపెట్టిన ఆసంఘ వ్యతిరేకశక్తులేవో, వ్యక్తులెవరో వారిపై కఠినాతికఠినంగా చర్య తీసుకొని, మున్ముందైనాప్రజలకు భద్రత కల్పించవలసివున్నది. వూనా రైలుప్రమాదానికి కారకులైనవారిని వురితీయాలని రైల్వేమంత్రి శ్రీ పాటిల్ అన్నారు. ఈ అగ్నిప్రమాదాలకు ప్రజల అజాగ్రత్త, మందుపెండలు కారణంకాక; విద్రోహచర్యలే కారణమైతే, అలాంటివారుకూడా పాటిల్ చెప్పిన శిక్షకే అర్హులవుతారు.

ఏమైనా విచారణసంఘానికి ప్రజల సహకారం పూర్తిగావుంటేనే, అది తన కర్తవ్యాన్ని సంతృప్తికరంగా నిర్వహించగలుగుతుంది. అందువల్ల తమకు తెలిసిన సమాచారంతో ప్రజలు తమకుతాముగా విచారణసంఘంముందు హాజరై సాక్ష్యం యివ్వవలసివుంది. ఈ విచారణవల్ల సత్యం బయటపడగలదని, భవిష్యత్తులో విజయవాడ - గుంటూరు నగరాలు, అగ్నిప్రమాదాలనుండి విముక్తి పొందగలవని ఆశిస్తాము.

—

కందుకూరు డివిజ కాలేజి

బిడవలూరు, గూడూరు, వాకాడు కళాశాలలకు ప్రయత్నం జరుగుతున్నవుడు, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు తనకుతానుగా వెనుకబడిన కందుకూరు డివిజకు ఒకకాలేజి అవసరమని, ఎవరైనా వూనుకొనేవఱకూ వెంటనే మంజూరుచేయగలనని చెప్పారు. ప్రజల వంత విచారం విషయంలోకూడా ప్రత్యేకత చూపగలనని వాగ్దానం చేశారు. వెనుకబడిన కందుకూరుడివిజ విషయంలో స్థానికపెద్దలు, జిల్లానాయకులు చూపలేనిశ్రద్ధను శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు ప్రదర్శించినందుకు అందరూ హర్షించారు, అభినందించారు.

ముఖ్యమంత్రి ప్రస్తావించి, వాగ్దానంచేసి సంవత్సరందాటింది. కాని ఈనాటికీ కందుకూరుడివిజ కాలేజి కలగానే వుండిపోయింది. ప్రభుత్వనహాయం సంపూర్ణంగావున్నా, స్థానికంగా చలవంలేని కారణంగా అది కార్యరూపం పొందలేదు. ఈ పరిస్థితికి ఒకరిని నిందించడం కంటే, ఆ వెనుకబడినప్రజల దురదృష్టమనుకోవడం వుత్తమంగావుంటుంది.

కందుకూరుడివిజలో కాలేజి అన్నవ్యక్తి, కనిగిరిఅయితే అన్ని విధాల అనుకూలంగావుంటుందని, అందరికీ అందుబాటుగా వుంటుందని పలువురు భావించారు. దానికితోడు కనిగిరి కాంగ్రెసు వాములు వుత్సాహాన్నిచూపారు. వచ్చిన మంత్రికంటా నివేదించుకున్నారు. దాతలెవరైనా దొరుకుతారేమోనని ప్రయత్నించారు. వారి అదృష్టంకొద్దీ శ్రీ తిక్కవరపు రామరెడ్డిగారు అదరించారు. రెండులక్షలరూపాయలు యివ్వగలనని వాగ్దానం జేశారు. ప్రభుత్వామోదాన్ని పొంది, త్వరగా తనకావిషయం తెలియజేయవలసిందిగా కోరారు. ఇదిజరిగి సంవత్సరం కావస్తున్నది. కాని ఈనాటికీ వారేవిషయమూ తెలియజేయలేదు. రామరెడ్డిగారిని కలసుకొని, వాగ్దానంపొందినవారిలో ఒక కాననన్యుడు, ఇద్దరు సమితిఅధ్యక్షులు, ఒక పంచాయతీఅధ్యక్షుడు వగైరాలంతావున్నారు. కనిగిరి కాలేజివిషయంలో ప్రభుత్వస్థాయిలో పీరు జరిపినకృషివీమిటో, పొందిన ఫలితాలేమిటో తెలియదు. రెండులక్షలిస్తానన్న దాతకు వీవిషయమూ తెలియజేయలేదు. ప్రయత్నం వున్నదా, విరమించుకున్నారా అని తెలుసుకోదలిస్తే, దానికీ సమాధానంలేదు. పీరి ఈవైఖరి అశ్చర్యాన్ని, అపేదననుకూడా కల్గించింది. కనిగిరి వారి వుత్సాహమంతా అరంభశూరత్వమేనా అనిపించింది.

ఈనంవత్సరం కందుకూరులో కాలేజి నెలకొల్పుకోవాలనే ప్రయత్నం ప్రారంభమైంది. మంత్రి శ్రీ పెంచలరామానాయుడుగారు ఈకృషికి గడంగారు. ప్రభుత్వస్థాయిలోను, ఇక్కడాకూడా చురుగ్గా వ్యవహరిస్తున్నారు. ధనాన్ని గడించేటప్పుడు రేపనేది ఒకటున్నదిని గడించమంటారు; దానం చేసేటప్పుడు రేపనేదిలేదని దానం చేయమంటారనేది ఒకసామెత. శ్రీ తిక్కవరపు రామరెడ్డి గారు ఈమాట్లాన్ని అనునరించేవారుగా కనుపిస్తారు. వారు వాగ్దానంచేస్తే వెనకుపోవడమంటూవుండదు కనిగిరివాగ్దానాన్నినెరవేర్చాలనివారు ఎంతగానోతహతహవడినారు. సంవత్సరం వేచిచూచారు. ఏ సంగతీ తెలియలేదు. కనిగిరివారికి తనవిరాళం అవసరంలేదనుకున్నారు. ఇంకానీక్షించడం వుచితంకాదనుకున్నారు. కందుకూరువారు వారిని ఆశ్రయించారు. వెంటనే మాట యివ్వకపోయినా, కనిగిరివారి నిరాసక్తతను వేదికపైన తర్వాత; తన విరాళం కందుకూరు డివిజకే వినియోగపడుతుందికాబట్టి, కందుకూరి వారి కోర్కెను కాదనలేకపోయారు. ఇదీ జరిగిన సంగతి. ఇక కందుకూరువారు రామరెడ్డిగారి విరాళాన్ని ఎంత తొందరగా సద్వినియోగం చేసుకోగలరో; కళాశాలను ఎంతత్వరగా సాధించుకోగలరో చూడవలసివుంది.

విద్యాసంవత్సరం ప్రారంభంకాబోతున్నది. కందుకూరు డివిజ కాలేజి ప్రస్తావన జరిగినతర్వాత, జిల్లాలో మూడు కళాశాలలువెలిశాయి. కందుకూరేమోవెనుకబడిపోయింది. తీవ్రంగా, అవిరామంగాకృషిచేసి ఈ సంవత్సరమైనా కళాశాలను నెలకొల్పుకోగలరని ఆశిస్తాము. వెంకురామానాయుడుగారు వూనుకుంటే ఇది అసాధ్యమేమీకాదు. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు తన వాగ్దానాన్ని ఈ సంవత్సరం తప్పక నెరవేర్చగలరని విశ్వసిస్తాము.

—

ఈవారం విశేషాంశాలు

బ్రిటన్ ప్రముఖదినపత్రిక 'గార్డియన్' లో ప్రాసే ప్రముఖ కమ్యూనిస్టు రాష్ట్రాల వార్తా వ్యాఖ్యాత విక్టర్ జోర్డా అనేఆయన అంటున్నాడు, ఏమని? - చైనా మళ్ళీ త్వరలోనే ఇండియామీద సరిహద్దు చర్యలు జరపవచ్చు అని. ఆయన ఆమాట అనడానికి ఆధారం ఏమిటంటారా? అయనే వ్రాశాడు: ఇప్పుడు చైనాలో పైనికాధికార వర్గాలవారికీ, ప్రభుత్వపార్టీ వర్గీయులకు మధ్య రాజకీయ - మిలటరీ సంబంధమైన అనేక విషయాల్లో తీవ్రమైన విభేదాలు, వైషమ్యాలు వసిచేస్తున్నాయనీ; సైన్యం దృష్టి మరల్చేందుకుగాను చైనా ప్రభుత్వం మళ్ళీ దండయాత్రలాంటిది తలపెట్టవచ్చు నేమోనని వివరిస్తూ 'గార్డియన్'లో వ్యాసకర్త వ్రాశాడు.

' ' '

తూర్పుపాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాల్లో అనేకబోట్లు పెద్దయెత్తున సైనిక సమీకరణలు జరుగుతున్నవనీ, చైనా మిలటరీ అధికారులు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారనీ గతవారం చదివాము. ఈవారం పశ్చిమపాకిస్తాన్-వంజాబ్ సరిహద్దు ప్రాంతాల్లో కూడాదాదాపు ఇట్టాంటి సైనికసమీకరణలే పెద్దయెత్తున జరుగుతున్నవని వంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ రామ్‌కిషన్ న్యాయంగా వ్రాసాని ఇందిరాగాంధీకి విన్నవించాడు. స్టేట్స్‌మెన్ అనే పశ్చిమ జర్మనీ యాత్రికుడు పాకిస్తాన్ ప్రాంతాల్లో పర్యటించిచీనగర్‌కు చేరుకున్న వెంటనే చెప్పాడు-చైనా సైనికాధికారుల ప్రమేయంతో పాకిస్తాన్ సైన్యం ముందుకు భాగా మోహరిస్తున్నదనీ, అయుధసామాగ్రి అంతా సరిహద్దుప్రాంతాలకు చేరవేయబడుతున్నదనీ, పాకిస్తాన్ మిలటరీ అధికారులు తమ సైనిక వ్యూహాల గురించి బాహాటంగానే చెప్తున్నారనీ తెలిపారు. ఇవన్నీ మనంఅత్యంతఅప్రమత్తతో గమనిస్తుండవల్సిన అంశాలుగదా!

' ' '

నాగావిద్రోహకాండల విధ్వంసకాండలు

మితిమీరి పోతున్నాయి. మణిపూర్‌దగ్గర వుఖ్రుల్‌కు చెందిన రెండు పోలిస్‌క్యాంపుల మీద 300 మంది అజ్ఞాత నాగాలు మూకుమ్మడిగా దాడిచేసి, దాదాపు 6 గంటలసేపు పోలీసులతో పోరాడి అలిసిగాక అడవుల్లోకి తిరిగివెళ్ళిపోయారు. అజ్ఞాత నాగాలతో చేసుకున్న కాల్పుల విరమణ పొవ్వందంయీ వుఖ్రుల్ ప్రాంతానికి వర్తిస్తున్నప్పటికీ యీ దౌర్జన్య సంఘటన జరిగింది.

అట్టడే వుత్తర అంగామి నియోజకవర్గం నుండి నాగాలాండ్ కాననన్యకు వువఎన్నిక జరుగుతున్న సందర్భంలో కోహిమాకు దగ్గర పొక గ్రామంలో పోలింగ్ జరుగుతుండగా అజ్ఞాతనాగాలు దాదాపు అర్ధగంటసేపు గ్రామీణులపై బాల్పులు జరిపారు. ఎల్వర్ డ్యూటీలో వున్న పోలీసులు వెంటనే ప్రతిదాడిచేయగానే అడవుల్లోకి పారిపోయారు. మిజోలహింసాకాండలుకూడా ఇట్టడే ఇంకా జరుగుతూనే వున్నాయి. మన సరిహద్దులో తలవేపన గాయల్లాగ తయారైనయీ సమస్యలు తీరేదెప్పుడోమరి?

' ' '

నాగా శాంతిసంఘం నభ్యులుగావుండి ఇండియానుండి బహిష్కరింపబడిన మైకేల్ స్కాట్‌గారు మొన్న లండన్ 'టైమ్స్' పత్రికలో పొక ప్రకటనజేస్తూ ఇండియా ప్రభుత్వం యీ నాగానమస్యవిషయంలో యేదో పొక విధమైన మధ్యవర్తిత్వానికి వొప్పుకోకపోతే నాగాలో జరిగే యీ ఘోర హత్యాకాండలకు మోక్షమనేది వుండదేమోఅంటూ, నాగాలతోరాజకీయ పరిష్కారం సాధించేందుకై భారత ప్రభుత్వం తీవ్రప్రయత్నాలేమీ చేయలేదనీ అన్నారు. పరాయిదేశ మధ్యవర్తిత్వ నివాదాన్ని స్కాట్‌గారు యింకా వదులుకోలేదు. మొత్తానికి పిచ్చి కుదిరింది తలకు రోకలి చుట్టమన్నాడట వొకాయన, అట్టావుంది యీయన ప్రకటన.

' ' '

పాక్ అధ్యక్షులు అయుబ్‌ఖాన్‌కు వ్యతిరేకంగా తూర్పు పాకిస్తాన్ ప్రతిపక్షం తారస్థాయినందుకోబోతున్నట్టున్నది. ఈ వ్యతిరేకోద్యమానికి నేతృత్వం వహిస్తున్న అవామిలీగ్ అధ్వర్యంలో పోమవారంనాడు తూర్పు పాకిస్తాన్ అంతటా ప్రత్యక్ష కార్యాదినంగా, నిరవధిక దినంగా జరపబోతున్నారు. ఈ అవామిలీగ్ వాయకులు శ్రీ ముజిబర్ రెహ్మాన్ అరెస్టుకాబోయేముందు వొక అరు సూత్ర వ్రతాశిక వొకదానిని ప్రకటించారు. మొత్తానికి తూర్పుపాకిస్తాన్ అయూబ్‌కు ప్రాణసంకటంగానే తయారౌతున్నట్టున్నది

' ' '

పాకిస్తాన్ మనమూ విడిపోయి 18 సంవత్సరాలు కావస్తున్నా యింకా సరిహద్దుల నృష్టీకరణలు వలబోద్డి పూర్తికాలేదంటే ఆశ్చర్యమేమరి. పశ్చిమబెంగాల్, తూర్పు పాకిస్తాన్‌లమధ్య బెరుబరీ, హిలీల వద్ద సరిహద్దురేఖలగుర్తింపు వచ్చేవారంలో ప్రారంభించడానికి వుభయదేశాల సర్వే అధికారులమధ్య అంగీకారం కుదిరిందంటున్నారు. భారత సర్వే ప్రతినిధివర్గం నాయకులు శ్రీ ఆర్. బెనర్జీ. ఈ కార్యక్రమాన్ని నిర్వహించాల్సిన వారికి నక్రమంగా 'విసాలు' లేనందున కార్యం జరుగుతున్నదని చెప్తున్నారు. పోని వచ్చేవారాని కైనా యీ సమస్య సంతృప్తికరంగా పరిష్కారమవుతుందని ఆశిద్దాం.

' ' '

వంజాబీసుబా, హరియానా, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలమధ్య బౌండరీలను నూదించడానికి యేర్పాటుచేసిన షా కమిటీ తన నివేదికను కేంద్రప్రభుత్వానికి అందజేసింది. ప్రభుత్వం యేమి నిర్ణయిస్తుందో చూడాలి. —

కాంగ్రెస్‌ను బయటనుండి సవాల్ చేయడం సాధ్యమా?

"ప్రభుత్వాన్ని దుయ్యబట్టే వారు పార్టీద్వారా ప్రజలకు సన్నిహితం గావడానికి ఏం ప్రయత్నం చేశారు?" ఇది నాటి ప్రశ్న. దీనిని వేసింది ప్రభుత్వనేత. సమాధానంచెప్పే పార్టీ నేతలేరి? ఈ పరిణామానికి హేతువు?

వినండి: "కాంగ్రెస్‌నుండి, స్వార్థపర వర్గాలను, బ్లాక్ మార్కెట్ దారులను, సమాజ వ్యతిరేకశక్తులను, సోషలిజానికి-ప్రగతికి శత్రువులైనవారిని ఏరివేయవలెను"

బొంబాయిలో కాంగ్రెస్‌ప్రభుత్వ ప్రధాని అడిగిన ప్రశ్నకు సమాధానం లేకపోగా, కాంగ్రెస్‌సంస్థను క్షాళనచేయవలెనని సంస్థకుచెందిన కొందరు ముఖ్యులే సోషలిస్టుఫోరంద్వారా కాకినాడలో స్పష్టంగా కోరినారు.

అనగా, కాంగ్రెస్ ప్రభుత్వముఖ్యులూ, కాంగ్రెస్ సంస్థలోని ముఖ్యులనేతలు కాంగ్రెస్‌పార్టీని మరమ్మత్తు చేయవలెనని ప్రకటించారు.

ఈ ప్రకటనకనుగుణంగా జరిగే దెప్పుడు? ప్రజల ఆదరాన్నిపొందే నాయకులను సర్వేసర్వత్రా కాంగ్రెస్‌పార్టీ పొందగలిగేదెప్పుడు? రేపటి ఎన్నికలలో కాంగ్రెస్‌నెగ్గినా, ఈ సమస్య తీరదు. ఇది తీరనన్నాళ్లూ, కాంగ్రెస్‌పార్టీ అధికారంలో వుంటూనే నలుగురి నోళ్లల్లో నానక తప్పదు.

' ' '

కాంగ్రెస్ పార్టీని వెలుపలినుంచి సవాల్ చేయడం అసంభవమని తేలింది.

బంగాళంలో కాంగ్రెసు నెదిరించే సంయుక్త వేదికలు రెండు కానున్నవి. కేరళలో రెండు కాకున్నా తత్తుల్యమైన పరిస్థితి ఏర్పడింది. కమ్యూనిస్టు పార్టీలోని రైట్-లెఫ్టు చీలిక ఈ గొడవకు మూలకారణం. ఈ దేశంలో ఎప్పటికప్పుడు క. పార్టీ అనేకవిధాలు సాయపడుతూనే వున్నదీ విధంగా!

క-పార్టీ తర్వాత చెప్పుకోదగ్గది స్వతంత్రపార్టీ. జాతీయాభిమానం లేకుండా అమెరికా రక్షణను స్వీకరించి మనం బాంబ్ చేయరాదనే అస్వతంత్ర ప్రవృత్తిని దేశం హర్షించదు. ఆర్థికంగాకూడా అమెరికన్ పెట్టుబడిదారులతో పొత్తు మనకు క్షేమకరమనే ఈపార్టీ ధోరణిని దేశం ఆమోదించదు. ఇది పేరుకు స్వతంత్ర-నిజానికి అస్వతంత్ర.

అందువలన వెలుపలినుంచి కాంగ్రెస్ మీద తాకిడితేగల శక్తి లేదని తెలుస్తున్నది. లోపలినుంచే ఒత్తిడి రావలెను. రాగలదా?



దుర్గాపూర్ ఎ. ఐ. సి. సి. లో కాంగ్రెస్ సోషలిస్టుఫోరం కలియడానికి తావు దొరకలేదు. అతుల్యుని మహిమ. నేడాతడు సెంట్రల్ ఎలెక్షన్ కమిటీలోకి ఎన్నికై వున్నాడు. ఐతే, అతడు కాకినాడ రాజకీయ సభలలో హాజరైవున్నవుడే. ఆ నగరంలో మరొకతావున కాంగ్రెస్ సోషలిస్టు ఫోరంకలిసి, యిదివరకు తెలియజేసిన విధంగా తీర్మానించింది.

దీని భావమేమి? కాంగ్రెస్ సంస్థలోని సోషలిస్టు - నాన్‌సోషలిస్ట్, పురోగామి-సంకుచితవాది వగైరాభేదాలు మసిలింది, భవిష్యత్తులో అది మూడు ముక్కలై పోనున్నదా? అట్లా ముక్కలైనవి వేరుగా వుండవు. ఒకటి-అన్నిటికంటె పెద్దముక్క-అన్యతంత్రులలో కలుస్తుంది; ఇంకొకటి కాంగ్రెస్ లెఫ్ట్ అనబడేది ఆధీనులలో (క. పార్టీవారు ఆధీనులుగాక స్వేచ్ఛగల వారా?) కలుస్తుంది; మరొకటి మిగిలిపోయి, తనవలె ప్రజాస్వామికమందు విశ్వసించే పక్షాలలోగల స్వచ్ఛమైన జాతీయ శక్తులను ఆకర్షించుకుంటుంది.

అది మామూలుగా నడిచేకథ. కాని, దేశాన్ని గొప్పసంకటం బాధిస్తే, కాంగ్రెస్ కలగూరగంపను-అన్యతంత్రులను-ఆధీనులను-విపరీతవాదులను తుడిచిపెట్టే సృష్టి సంభవం ఆసృష్టి అమాంతంగావచ్చి మీద పడకుండా, యిప్పటినుండీ దేశాభిమానం గలవారు, ఎక్కడున్నాసరే, ఒక వేదిక మీదికువచ్చి దేశానికి సరియైన జాతీయ మార్గాన్ని సూచించగల్గితే ధన్యులం.

' ' '

దేశాభిమానమంటే ఒక దృష్టాంతం. స్వతంత్రపార్టీ అస్వతంత్రధోరణిలో మన రక్షణపై నుడివిన సంగతి విన్నాం. ప్రజాసోషలిస్టుపార్టీ ధోరణి వినండి. మే 26 న ఆపార్టీ జాతీయ కార్యవర్గం గోవాలో సమావేశమై చేసిన తీర్మానాలలో ఒకటి మన బాంబ్ తయారీనిగూర్చి. ఆ నిర్ణయాన్ని విశదీకరిస్తూ పార్టీ అధ్యక్షుడు శ్రీ యన్. జి. గోరే అట్లనెను: "ఏమైనాసరే బాంబును చేయవలసిందే. అధికసప్పుల భారాన్ని సహించడానికి, ఇందుకోసం, మనం సిద్ధంగా వుండవలెను-అవసరమైతే! చైనాకు విరుద్ధంగా అణుశక్తి రాజ్యాలు మనకు నమస్థిగ్యారంటీ యివ్వవు; తమ తమ రాజకీయాలు భిన్నమైనంగనక అట్టి గ్యారంటీ రాదు."

మే 25 న లండన్‌లో బ్రిటిష్‌ప్రధాని అణుశస్త్రాల విషయం ముచ్చటించి పలికిన పలుకుల తాత్పర్యం శ్రీ గోరే చెప్పిందే గదా!

'లింక్' పత్రిక వ్యాఖ్యలోగా విన్నాం. 'ఆర్గనైజర్' జనసంఘవాణి యిందుకోసం లేవదీసిన ఉద్యమం సంగతి విన్నాం. దేశరక్షణకోసం తహతహలాడే ముఖ్యులనేకుల ఆవేదన ఉపరకే వెల్లడైవున్నది.

నిపుణులైన పరిశీలకుల చెప్పడంలో, యిప్పుడు మనం 18 మాసాల పరిశ్రమ ద్వారా బాంబును చేయగలం; మూడు

—తరువ 8 వ పేజీలో

కారం... కారం...

దేశభ్రమరి

★ కాంగ్రెస్ మరమ్మత్తు జరిగేదెప్పుడు? అది సాధ్యమంటారా?

★ భవిష్యత్తులో కాంగ్రెస్ మూడు ముక్కలైపోకతప్పదా?

★ అందరూ తుడిచిపెట్టకముందే ఏకవేదిక, ఏకమార్గం కావాలె

★ ముందు దేశం, తర్వాత బాంబు!

లోకసంచారి

* దేశరక్షణలో తనకుమాలినధర్మం మనంతప్ప ఎవ్వరూ అనుసరించరు!
* యుగోస్లోవియా నూత్న ప్రయోగం
* వీత్‌నాంలో విడ్డూరపు ప్రదర్శనలు

చైనా - పాకసీమ లేకమై పాక్ 'రక్షణ' సన్నాహాలుచేసే వార్తలు ధృవపడినవి. ఈసారి తూర్పుపాకిస్తాన్‌లో ఉభయుల సంయుక్త పథకాలు అమలు జరుగుతున్నవి.

దీని భావం? బలహీనమైన తూర్పు భాగాన్ని కాపాడుదామనా? కాదు.

మరేమిటి? భారతదేశం తలచుకుంటే, ముజీబుర్‌రహమాన్ వంటివారి సంకల్పం స్థిరపడి, ఆ శక్తులతో పశ్చిమ బంగాళ కలయిక జరిగితే, నిమిషంలో తూర్పుపాకిస్తాన్ భారత భూభాగమై పోతుంది.

ఈ భయాన్ని వెలిబుచ్చడానికి వీల్లేదు. కావున, వెలుపలినుంచి దాడివస్తే రక్షణకై సన్నాహాలుజరుగుతున్నవని అంటున్నారు. రక్షణయత్నం చైనా విధానానుసారం జరుగుతున్నది!

పోయినసారి యుద్ధంలో తూర్పు పాకిస్తాన్ కేవలం మన దయాదాక్షిణ్యాలకు వదలివేయబడినది. దీని పరిణామం ఏమైనదీ మనకు తెలుసు.

ఈసారి మన శత్రువులు వేర్వేరుగాగానీ, కలిసిగానీ దాడిచేస్తే, శత్రుభూభాగంలో అతిబలహీనమైనది ముందుఅవలకు పోతుందేమోననే భయం సహజంగా శత్రువులకు వుంటుంది. అందుకై ఈ ప్రయత్నాలు వారు చేస్తున్నారు కాబోలు!

ఇందువలన మనకు తెలియవలసిందేమంటే, మన విరోధులైన దుష్టద్వయం మళ్ళీ మనమీదకు ఎక్కడనో ఒకతావున రానున్నదనేవార్త యిందువల్ల (ఈ 'రక్షణ' ప్రయత్నాల మూలాన) ధృవపడుతున్నదని యెంచవచ్చును.

' ' '

దేశరక్షణ విషయంలో తనకుమాలిన ధర్మం భారతదేశం తప్ప ఏ దేశం అవలంబించదు. మన అతీనవు నేస్తం అరబ్ రిపబ్లిక్ చర్యను గమనించండి (వాషింగ్టన్, మే 26, టి.వి. పరశురామ్ పంపిన వృత్తాంతం, 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్', మే 27 పత్రిక, పేజీ 5).

ఇస్రాయిల్ బాంబ్‌తయారీలో పొందిన ప్రగతికి విరుగుడుగా అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్ కమ్యూనిస్టు చైనా వద్ద సాయం పొందవచ్చునని కెయిరో నుంచి వచ్చిన అమెరికన్ రేడియో రిపోర్టులద్వారా తెలిసింది. రష్యా అణుశస్త్రాలవ్యాప్తి విషయంలో అవలంబించిన వైఖరితో అరబ్ రిపబ్లిక్ పొందినదట. చైనాతో ఈపొత్తు

—తరువ 8 వ పేజీలో

హిందూపురం మునసబు మేజిస్ట్రేటువారి కోర్టులో

O. S. No. 268 of 1964. E. P. No. 24 of 1966.

బి. నారాయణరెడ్డి S/o చిన్నబయన్న - కాపు - సాకిన్ - బయన్నపల్లి H/o కందినముద్యము - హిందూపురము తాలూకు —వాది.

(1) చిక్కల్ల S/o జాలు పుట్టప్ప - శివాదారం - సాకిన్ - వుప్పరపల్లి, H/o కల్లూరు - హిందూపురం తాలూకు (2) బనమ్మ W/o గంగాధరప్ప and daughter of శివాదారం బాలయ్య - శివాదారం - సాకిన్ బననపల్లి H/o కందినముద్యం - హిందూపురం తాలూకు —ప్రతివాదులు.

ప్రతివాదుల బాపతు ఈ క్రిందకనిన షెడ్యూలు దాఖలా ఆయకాస్తులను బహిరంగముగా పై కోర్టువారిచే కోర్టుయెదుట 17-6-1966 తేదిన పగలు 11 గంటలనుండి యాలము వేయబడును. కొనుదారు వచ్చి సవాలు చేయవచ్చునను సంగతి తెలుపడమయినది.

షెడ్యూలు - ఆయకాస్తులు:-

అనంతపురం రి॥ డి॥ హిందూపురం సెబ్ రి॥ డి॥ కు చేరిన కల్లూరు గ్రామం పొలములో గల ఆయకాస్తి వివరము:-

బాబు	S. L. N.	య.ట్లు.		య.ట్లు.	తరం
(1) సర్కారు తరి	435-2	2—08	పైకి	0—30	2—6—0

చెక్కుబంది:- [తూ] హాజాం చిన్నహనుమంతప్ప చేల [ప] ఇదేనెంబరు పైకి శిద్దప్ప హిస్సాజమీను [ఉ] గానోళ్ల నంజయ్యజమీను [ద] కూతుల నారాయణరెడ్డిజమీను. ఈ చెక్కుబంది మధ్యగల య 0-30 ట్లు జమీను.

బాబు	S. L. N.	య.ట్లు.		య.ట్లు.	తరం
(2) సర్కారు తరి	442-6	0—79	పైకి	0—40	1—9—0

[తూ] ఇదేనెంబరులో శిద్దప్ప హిస్సాజమీను [ప] చెర్వుకాల్వ [ఉ] వుప్పర ఆదెమ్మ వగైరాల జమీనులు [ద] చిన్నహనుమంతప్ప జమీను. యీ మధ్యగల య 0-40 సెంట్లు జమీను.

బాబు	S. L. N.	య.ట్లు.		య.ట్లు.	తరం
(3) సర్కారు తరి	442-2	0—38	పైకి	0—19	1—3—0

[తూ] ఇదేనెంబరులో శిద్దప్ప హిస్సా జమీను [ప] చెర్వుకాలువ [ఉ] చెర్వుకాలువ [ద] వుప్పర గంగప్ప జమీను. యీ చెక్కుబంది మధ్యగల య 0-19 సెంట్లు జమీను.

బాబు	S. L. N.	య.ట్లు.		య.ట్లు.	తరం
(4) సర్కారుఖుష్కి	468-2	6—58	పైకి	1—10	0—7—0

[తూ] ఇదేనెంబరు పైకి శిద్దప్ప హిస్సాజమీను [ప] ఆర్. గోవిందరెడ్డి జమీను [ఉ] ఇదేనెంబరు పైకి శిద్దలింగప్ప - మూలింటి చిన్నతిమ్మన్న వగయిరాల జమీను [ద] మూలింటి చిన్నతిమ్మన్న జమీను. యీ మధ్యగల య 1-10 సెంట్లు జమీను.

—డి. ఫక్కీర్‌రెడ్డి - వాది అడ్వకేటు.

శ్రీ జి. టి. కాలేజి

(శ్రీ గోపాల్స్ ట్యుటోరియల్ కాలేజి)

పొగతోట (స్థాపితం : 1961) నెల్లూరు

పునఃప్రారంభము 10-6-1966

* అయిదు వత్సరములుగ వందలాది విద్యార్థుల యభ్యుదయమునకు దోహదమొనంగినదీ సంస్థ.
* P. U. C; 7th ఫారము- గ్రూపు (Groups) లందు ప్రతి సబ్జక్టునందు స్పెషల్ కోచింగ్ యివ్వబడును.
* 4th ఫారం విద్యార్థులకు - ఒక్కసంవత్సరం మాత్రమే మా యొద్ద శిక్షణపొంది Matric పరీక్షలో కృతార్థులు గాగలరని హామీ యిచ్చుచున్నాము.
* IIIrd ఫారమువరకు చదివిన బాలికలు (Girls) 1965 మార్చి S. S. L. C. పరీక్షలో మాయొద్ద తర్ఫీదునంది కృతార్థులైయున్నారని చెప్పుటకు గర్వించుచున్నాము.

రండి! చేరండి!! విద్యార్థులారా! ఆలసించకండి!!

—ప్రిన్సిపాల్.



కండల నొప్పులు
పోగొట్టుకోండి
ఇదిగో
అమృతాంజనము

అమృతాంజన్‌లో శమనాన్ని కలిగించే 10 రకాల ఔషధాలు ఉన్నాయి. త్వరగా నమ్మకంగా నివారణ కలిగిస్తుంది. అతి కొంచెము వాడవలసి ఉంటుంటేగద ఒకే సీసా నెలంపాటు వస్తుంది. 70 ఏళ్ళు పేరు గడించిన అమృతాంజన్ బెణుకులకు, తలనొప్పికి, గుండె జలుబుకు, ఇతర బాధలు, జలుబులు మరియు నొప్పులకు అమోఘమైనది.

గాలిమార్పు, విశ్వజీవితంలో కావ్యక్రియాలు హెచ్చుగను. జలుబులను ఇతర బాధలను కలిగిస్తాయి. ఇంట్లో ఒక అమృతాంజన్ సీసా ఉంచుకోండి.

అమృతాంజన్ 10 రకాల
ఔషధాలు చేరిన మందు



అమృతాంజన్ క్రొత్తగా, అట్టపెట్టెలో వస్తుంది. సీసా 'అయా'కాక్‌తో సీలు చేయబడి ఉంటుంది.

అమృతాంజన్ లిమిటెడ్
మద్రాసు బొంబాయి . కలకత్తా . ఢిల్లీ

విశాఖపట్నం సబు కోర్టులో

O. S. 25 of 65. I. A. 482 of 65.

అవధానుల లింగమూర్తి —వాది.

శర్మ రామునాయుడు వగైరా—ప్రతివాదులు.

To: శర్మ చినరామునాయుడు తండ్రి జగన్నాథం - సాకిన - అనకాపల్లి 10-వ ప్రతివాది.

నోటీసు:- ఈ నెంబరువాది సి వగైరాలపైన వసళ్లా డిక్రీ యిచ్చిన ఫైనల్ డిక్రీ నిమిత్తం పిటీషను దాఖలుచేసియుంటెను. సదరు పిటిషనులో ఆక్షేపణనిమిత్తం 20-6-1966 తేదికి వాయిదా అయివున్నందున సదరు తేదిన ఆక్షేపణలున్న పై కోర్టువారిఎదుట తెల్పుకోవలెను.

—బుర్రా భీమశంకరశాస్త్రి.
వాది అడ్వకేటు.

కబుర్లు — లోకేశ్

★ పద్మవ్యూహంమాదిరిగా తయారైన నెల్లూరు రాచమార్గాలు
★ కరెంటు గొడవలను గూర్చి....

ఇటీవల పుత్తరాదివారికి తిరుపతిఅంటే బాగా సరియేర్పడిపోయింది గనుక నెల్లూరు ట్రంకురోడ్డుమీదనుండి కార్లరద్దీ యెక్కువైందనే విషయం నర్వులా ఎరిగిందేగదా! దీనికితోడు మద్రాసుకూడా చేరువలోనేవుండికాబట్టి మద్రాసుమార్గం బట్టే కార్లరద్దీకూడా జాస్తయికూర్చున్నది. సరే, వీటన్నిటికీతోడు నానావిధ సరకుల సరఫరా రవాణాల పేరుతో లారీలరద్దీ కూడా యీ మార్గంగుండా యితోధికంగా యెక్కువైన విషయం సైతం మనం చూస్తున్నదేగదా! ఇట్లా నానావిధ శకటయానాల రద్దీకి తగినట్లుగా నెల్లూరు ఆవరణంలో మన ట్రంకురోడ్డు సుద్దంగావుందా? గతుకులులేకుండా సాఫీగా విశాలంగా వున్నదా?—అనే అంశాలను నేనిప్పుడు ప్రస్తావించదల్చుకోలేదుగనుక వాటి వివేచనగాని, ప్రస్తావనగాని మానేస్తాను.

నేనిప్పుడు చెప్పదల్చుకొన్నది చాలా చిన్న విషయమే. కొత్తగా యీ మార్గాన బడి నెల్లూరు చేరుకున్న లారీలు, కార్ల వాళ్ళు పద్మవ్యూహంలో ప్రవేశించినవారి మాదిరిగా యెటు వెళ్ళాల్నో సరిగా తెలియక తికమక పడిపోతూ ట్రంకురోడ్డున నడిచివెళ్ళే పాదచారుల దగ్గరకు వచ్చి తమతమకార్లు, లారీలను ఆపుకొని—ఏమండీ తిరుపతికి యెటువెళ్ళాలి—లేదా బెజవాడకు యెటువెళ్లాలి — అని పాపం వాళ్ళు అడుగుతూవుంటే యీపాదచారులు చేతులు త్రిప్పుతూ చెప్తూవుంటే ఆ సీనులను మనం నిత్యం చూస్తూనేవున్నాం. నెల్లూరు సరిహద్దుల్లో ప్రవేశించిన శకటధారులను యిలా తికమక పెట్టించడం మనకు భావ్యమేనా, మనకు మర్యాదేనా అని ప్రశ్నిస్తున్నాను.

ఇటీవలదాక వి. ఆర్. కాలేజి కూడలిలో — యిది ముత్తుకూరురోడ్డు — యిది మద్రాసురోడ్డు—యిది బెజవాడరోడ్డు అనే సూచనలు కల్గిన బోర్డులు స్తంభానికి వుంటుండేవి. ఎందువల్లనో ఆ సూచన బోర్డులే యిప్పుడక్కడలేవు. అట్లనే స్టోన్‌హౌస్‌పేటబస్టాండుదగ్గరరోడ్డు కూడలిలో గాని, ఇటు మద్రాసు బస్టాండురోడ్డు కూడలిలోగాని యిట్లాంటి రోడ్డు సూచనలున్న బోర్డులుగాని, స్తంభాలుగాని లేనే లేవు. ఇట్లాంటి ముఖ్యమైన కూడలిస్థలాల్లో రోడ్డు మార్గసూచనలు లేనందువల్లనే కొత్తవాళ్ళు యింతగా తికమక పడవలసి వస్తున్నది. ఇట్లాంటి సూచనలతో అన్ని కూడలి స్థలాల్లో బోర్డులు యేర్పాటుచేద్దామనే ఆలోచన అటు మునిసిపాల్టీ అధికార్లలోగాని, యిటు హైవేస్‌శాఖాధికారుల్లోగాని యింతవరకు కలగకపోవడం, పైగావున్నవాటిని తీసేసి కూర్చోవడం శోచనీయమంటాను. ఆఫ్టరాల్, యివి చాలా స్వల్పమైన విషయాలు. ఇట్లాంటి అతిస్వల్పమైన విషయాల్లోనే మన ప్రభుత్వశాఖలు యింత అబందరగా పనిచేస్తున్నవంటే ఎవర్ని మాత్రం యేమని ప్రయోజనం?

★ ★ ★

కరెంట్ కట్ అమలునుగూర్చి రెండు మాటలు చెప్పి ముగిస్తాను. ఇప్పుడుకోర్టు సెలవులుగనుక రికామీగా తిరుగుతున్న యిద్దరు యువలాయర్లు ట్రంకురోడ్లో మాట్లాడుకొంటూ వెళ్తుంటే వినడం తటస్థించింది. ఒకాయన అన్నాడు—ఒరే అబ్బాయీ యీ ఎలక్ట్రిసిటీశాఖమీద ఒక కేసువడేయవచ్చు, మంచి పాయింట్ వొకటుంది, అదేమిటంటే ఎలక్ట్రిసిటీ డిస్ట్రిబ్యూషనువారితో మనం చేసుకునే అగ్రిమెంటు ప్రకారం 220 ఓల్టేజి కరెంటు మనకు సప్లయిచేయవలసి వుండగా యీ కట్‌పేరుతో మనకు నాసిరకం వోల్టేజి కరెంటు సప్లయి చేస్తున్నారు. అదీగాక యీ వోల్టేజి యెప్పుడూ వొకరకంగా వుండడంలేదు, క్షణక్షణానికి మారుతూ వుంది. దీన్నిబట్టి ప్రభుత్వంవారిచ్చే అగ్రిమెంటునే ఉల్లంఘిస్తున్నారుగనుక మనమెవరమన్నా ప్రభుత్వంమీద కేసుపెడ్తే సులభంగా గెలుస్తాం, సరేనా—అని ఆయన అంటుంటే; యింకొకాయన అంటున్నాడు గదా—ఒరే అబ్బాయీ యిట్లాంటి చేవలేని ప్రభుత్వంమీద మనబోటివాళ్లం యెన్ని కేసులేస్తే యేంప్రయోజనం? దమ్ములుంటే వచ్చే ఎన్నికల్లో యీ ప్రభుత్వానికి పాఠంచెప్పే పనేదైనా చేయాలిగాని—అని అన్నాడు. అప్పుడు నాకనిపించింది—వీళ్లేనా ప్రభుత్వం మీద కేసులుపెట్టి ప్రభుత్వానికి గుణపాఠాలుచెప్పేది. పాపం దచ్చెక్కడున్నాడో మన సివిల్ లిబర్టీస్ కొల్లపూడి ఆదిశేషారెడ్డి లాంటి ధైర్యంగల మనిషి యిప్పుడుంటేనా యీ ప్రభుత్వాన్ని యీ ప్రభుత్వశాఖల్ని మూడు చెరువులనీళ్ళు త్రాగించకూడదూ? ఎందుకు వీళ్లంతా 'లా' చదివినట్టు పట్టం కట్టుకోగానే సరేనా? — అని క్షణకాలంపాటు తల పోసుకోవలసివచ్చింది.

కరెంటు సక్రమంగా సప్లయిచేయలేని యీ ప్రభుత్వం రైతుల దగ్గరనుంచి పంపుసెట్లు అమర్చుకొన్నందుకుగాను ప్రత్యేకంగా ''మినిమమ్ గ్యారంటీ'' అని సంవత్సరానికి రు 250 లు కాబోలు విధిగా వసూలుచేయాలని వొక దగుల్బాజీ నిబంధనవుంది. అంటే పంపుసెట్లకు కరెంటు అంత వినియోగించినా, వినియోగించక పోయినా అంత మొత్తం రైతు విధిగా కరెంటు శాఖవారికి చెల్లించాలన్నమాట! అసలిప్పుడు నూటికి పదివంతుల కరెంటైనా సప్లయిచేయలేక పండేవంటల్ని ఎండబెడ్తున్న యీ చేతకాని ప్రభుత్వం యీ 'మినిమమ్ గ్యారంటీ' సూత్రాన్ని రద్దుచేసుకొని తన మానం కాపాడుకోవాలని హైదరాబాద్‌లోని మన నెల్లూరు లాయరు వొకరు హైకోర్టులో వొక కేసు వడేయబోతున్నాడట. అంతేకాదు యీ నాసిరకం వోల్టేజి కరెంటువల్ల మన ప్రాంతాల్లోని ధనికులు తమయిళ్లల్లో అమర్చుకున్న ఏర్‌కండిషన్ యంత్రాలు, ఫ్రిజిడర్ యంత్రభాగాలు కొన్ని కాలిపోయాయట. ధనికులవి పోతేపోయాయి—రైతుల పంపుసెట్లుకూడా కొన్నికాలిపోతున్నాయట. ఈ కాలిపోవడానికి కారణం ప్రభుత్వం అగ్రిమెంటుప్రకారం 220 ఓల్టేజి కరెంటుసప్లయి చేయలేకపోవడమే. కనుక యిట్లాంటి కరెంటు బాధితులు కొందరు సంయుక్తంగా ప్రభుత్వంమీద కేసుపెట్టి తమకు జరిగిన నష్టాన్ని కట్టివ్వమని కోరబోతున్నట్లు ఒక అభిజ్ఞవార్త.

ఆ కేసులగొడవ మనకెందుకుగాని ఈ కరెంట్‌కట్ విషయమై జరుగుతున్న కొన్ని అబందరలు గమనార్హంగా వున్నాయి. ప్రభుత్వంవారు అందరికీ నెలకు యిన్నియూనిట్లు కరెంట్ అని కోటా నిర్ణయించివున్నారు.బాగానేవుంది, అకోటాను

—కొరవ 10 వ పేజీలో



నెల్లూరుజిల్లా పొదలకూరు సమితిలోని కనుపర్తిగ్రామంలోని వయోజన పాఠశాలను చూస్తున్న విద్యాశాఖ డైరెక్టరు శ్రీ ఎం. వి. రాజగోపాల్. సమితి అధ్యక్షుడు శ్రీ కాకాణి రమణారెడ్డి; డి. ఇ. ఓ. శ్రీ బసవరాజు, విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టరు పోలా గారలుకూడా చిత్రంలో వున్నారు.

ఒంగోలు వార్తలు ★★★

మళ్లీరచ్చకెక్కిన ఒంగోలు కాలేజి

శాసనసభకు ఒంగోలునుండి నారపరెడ్డి, సంతనూతలపాడునుండి కేశవరావుపోటీ?

(మా ఒంగోలు విలేఖరి)

ఒంగోలు కాలేజివిషయం మరీ అన్యాయంగా వున్నట్లుంది. కాలేజికి కమిటీ అంటూ ఒకటివుందికాని 9 నెలలు కావస్తున్నా సమావేశమంటూ వొకటైనా జరగలేదు. కమిటీలోని రెండుగ్రూపులకు యిటీవల కొంత రాజీలాంటిదేదో జరిగిందంటున్నారు. కాలేజికమిటీఏర్పడి 14 సంవత్సరాలుదాటినా యింతదాక ఎన్నికలంటూజరగలేదు, జరిపే ఆలోచనాలేదు, జరిపించే ప్రయత్నాలూలేవు. లెక్కలన్నకు సకాలంలో యెప్పుడూ ఆడిటుముట్టవు, క్రమశిక్షణా కానరాదు. ఇన్నాళ్లు ప్రిన్సిపాల్—సహాయకార్యదర్శులమధ్య తగాదాలతోనే సరిపోయింది. తాత్కాలికంగా కార్యదర్శిపదవిని చేపట్టిన సహాయకార్యదర్శి చెర్వు సుబ్రహ్మణ్యశాస్త్రిగారిని కార్యదర్శి శ్రీ రామచార్య తనకు మళ్లీ కార్యదర్శి దార్జియివ్వమని 5 నెలలనాడు కోరివున్నా దార్జి యింతదాక యివ్వలేదట.

ఈ వాతావరణంలో కాలేజి జనరల్ బాడీసమావేశం మే 7 తేదిన జరిగింది. ప్రిన్సిపాల్‌గారి ప్రత్యేక కోర్కె మేరకు ఆంధ్ర విశ్వవిద్యాలయంనుండి వో లేఖ

—కొరవ 9 వ పేజీలో

నెల్లూరుజిల్లా ప్రి॥ ము॥ మేజస్ట్రేటువారి కోర్టులో

E. P. No. 47 of 66. Ongole D. M. C. No. 337 of 61.

జె. వి. సుబ్బారావు —డిక్రీహోల్డరు - (వాది.)

సోమయాజుల సుశీలమ్మ — పతివాది - (జె. డెట్టర్.)

యాలం ప్రకటన:-

పై నెంబరు డిక్రీబాకీకిగాను ప్రతివాది తాలూకు షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టువద్ద 13-6-66 తేదిన బహిరంగ యాలము వేయబడును. సదరు షెడ్యూలు దాఖలా ఆస్తిమీద లేటు సోమయాజుల శివరామయ్యగారు చేసిన 15-9-1958; 13-9-1958 తేది విక్రయముల నామకార్థమే, చెల్లనేరవని పై కోర్టువారు నిర్ణయించినారు.

— షెడ్యూలు —

నెల్లూరు తాలూకా, ముత్తుకూరు సబ్ రిజిస్ట్రేషనులో చేరిన బ్రహ్మదేవం గ్రామంలో ప్రతివాది హక్కు అనుభవంలోవుండే భూముంవివరం:-

	పట్టా నెం.	సర్వే నెం.	విస్తీర్ణం	డి. హో. క్రయం	కోర్టువారి క్రయం
(1)	81	732	య 1—12 ట్లు	రు. 3360/-	రు. 3360/-
(2)	81	790	య 1—25 ట్లు	రు. 3750/-	రు. 3750/-
(3)	81	792	య 1—36 ట్లు	రు. 4080/-	రు. 4080/-
(4)	81	789/3	య 0—15 ట్లు	రు. 450/-	రు. 450/-
(5)	81	801/13	య 0—29 ట్లు	రు. 870/-	రు. 870/-
(6)	81	804/2	య 0—66 ట్లు	రు. 1980/-	రు. 1980/-
(7)	81	804/3	య 0—56 ట్లు	రు. 1680/-	రు. 1680/-
(8)	192	721	య 0—56 ట్లు	రు. 1680/-	రు. 1680/-
(9)	196	768	య 1—97ట్లులో య 0—99 ట్లు	రు. 2970/-	రు. 2970/-
(10)	196	774	య 1—97ట్లులో య 0—99 ట్లు	రు. 2820/-	రు. 2820/-

-యం. మల్లికార్జునరావు - డి. హో. వకీలు.



* 30 ఏండ్ల ప్రజాసేవావకాశం– సూళ్ళూరుపేట మిత్రులతో గోపాలరెడ్డి
* సర్వేపల్లికి ఫోన్ సౌకర్యం
* చెన్నూరులో నెహ్రూవర్ధంతి
* డాక్టరు అంబేత్కర్ జయంతి
* కలికివాయి చలివేంద్ర అదృశ్యం

సూళ్ళూరుపేట వార్తలు

29 తేది హైదరాబాదుఎక్స్‌ప్రెస్‌లో మద్రాసునుండి నెల్లూరుకుపోతుండిన శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారిని సూళ్ళూరుపేట స్టేషన్‌లో పందాయతీఅధ్యక్షుడు శ్రీ కాళంగి రాజగోపాల్, పాత కాంగ్రెస్ వాది శ్రీ యాగంటి రామలింగం, హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ హనుమంతరావు వ్యక్తులనేకులు కలసుకోగా, వారు వది నిమిషాలసేపు దాల కులాసాగా మాట్లాడారు. శ్రీ రామలింగం గోపాలరెడ్డిగారికి చిద్విలాసాయలరసం యిచ్చారు.

కలసుకున్నవారిలో ఒకరు మీరు ఈ సారి ఎన్నికలలో పోటీచేస్తారా అని అడుగగా తానివ్వటికి ఆ విషయంలో ఒకనిర్ణయానికిరాలేదని, తనకు పోటీచేయాలనే వుద్దేశ్యంకూడాలేదని శ్రీ గోపాలరెడ్డిగారన్నారు. తనకు 1967 ఆగస్టుకు 60 చిల్లు పూర్తికాగలవని, తనకు ముప్పయి సంవత్సరాలపాటు ప్రజలకు సేవజేసేఅవకాశం కలిగిందని, ఇక తాను పదవులవ్యామోహాన్ని వదలిపెట్టవచ్చునని శ్రీ గోపాలరెడ్డిగారన్నారు.

* * *

సూళ్ళూరుపేట తాలూకా జమాబందిని కలెక్టరు శ్రీ మురళీధరరావుగారు మే 1 తేది నుండి 25 తేది వరకు నిర్వహించారు.

—కొరవ 11 వ పేజీలో



గూడూరుశేంద్రంలో రైఫిల్ ట్రెయినింగ్‌లో వృత్తిర్హులై సర్టిఫికేట్లు పొందినవారితో జిల్లాకలెక్టరు శ్రీ ఎమ్. కె. మురళీధరరావు, వారి సతీమణి; జిల్లాపోలీసూపరింటెండెంటు శ్రీ కె. శరణ్యా, వారి సతీమణి. సర్టిఫికేట్లు పొందినవారిలో 'జమీన్ రైతు' గూడూరు విశేషకర్త శ్రీ వి. రమణయ్య, అడ్వొకేటు శ్రీ పి. సి. రెడ్డిగారలుకూడా వున్నారు.

నెల్లూరు రాజకీయ దృక్కోణంనుంచి

కాకినాడ మహాసభలు

కాకినాడ కాంగ్రెస్ సభల వందడి నభూతోమణిగిందికాని ఆ సభలకు హాజరైన నెల్లూరు కాంగ్రెస్ యిరువర్గాలలో ఎవరు బాగా 'షైన్' అయ్యారనే విషయమై నెల్లూరు ట్రంకురోడ్డో యింకా తర్జనభర్జనలు జరుగుతున్నాయి.

ఈ కాకినాడ కాంగ్రెస్ తిరునాళ్ళకు నెల్లూరుజిల్లా కాంగ్రెస్ రెండు వర్గాలవారు కమ కూటమి నహచరులలో ఎక్కువ సంఖ్యలోనే కార్లమీద రైళ్లమీదవెళ్ళి హాజరేసుకోవడం జరిగింది ప్రత్యేకమైన విడిది గృహాల్లో వాశేపిధిలో ప్రక్కప్రక్కనే 'మాధవనగర్'లో మకాం పెట్టారు. ఆ యింటిమీద 'కాకి' యీ యింటిమీద వాలినపాపాన పోయినట్లులేదు. ఆ మూడు రోజుల్లో నానారకాల పేర్లతో సభలు జరిగాయి– రాష్ట్రవందాయతీ ఛేంజరుమహాసభ; రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయసభ, కాంగ్రెస్ సోషలిస్టుఫోరమ్, యువజన

సభకు హాజరైన ఒక నెల్లూరీయుడు

కాంగ్రెస్ మహాసభ–యిట్లా నానారకాల పేర్లతో నానారకాలసభలు జరిగాయి. వీటన్నిటికీ జిల్లాలోని రెండువర్గాల సోదరులూ వొక్కటికూడా వదలకుండా వెళ్ళి హాజరయ్యారు. ఒకరిమీదవొకరు యీ మహాసభల్లో మహానాయకుల ముందర దినుసు వదులుతారేమో, దానికి ప్రతిదినర్దు వేయాల్సివుంటుందేమోనని ముందు జాగ్రత్తతోనే వెళ్ళికూర్చున్నాడు.

మొదటిరోజు శ్రీ జలగం వెంగళరావు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర పందాయతీచేంజరుమహాసభ పేరుతో జరిగినసభలో కోట సమితిఅధ్యక్షులు శ్రీ నల్లవరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఒకణాం వదిలారు– నెల్లూరుజిల్లా పేరుచెప్పకుండానే (ఇంతదూరం వచ్చినతర్వాత పేరుచెప్పితే పీమో, బహుశా పేరుచెప్పడానికి కొంచెం బంకారేమో!) రాష్ట్రంలోని ఒకజిల్లాలో జిల్లావందాయతీచేంజర్ అధ్యక్షునిమీద అవిశ్వాసప్రతిపాదనతీర్మానాన్ని మెజారిటీ సభ్యులు సంతకాలుచేసి జిల్లాకలెక్టరుకు, జిల్లా పందాయతీఆఫీసరుకు, వందాయతీ రాజ్ మంత్రిగారికి పంపడం జరిగిందని, మెజారిటీసభ్యులు విశ్వాసంలేదని ప్రకటించినతర్వాతకూడా ఆ అధ్యక్షుడు కొనసాగడం ఆశ్చర్యమనీ, వెంటనే తగినచర్య తీసుకోవాలని కోరారు. అప్పుడు వేదిక మీద రాష్ట్ర స్థాయి మహానాయకులంతా వున్నారు. ఈసభలోవున్న శ్రీ ఆనం భర్తవర్ధనరెడ్డి ప్రతినిధానమివ్వడానికి కూడా ప్రయత్నించినట్లు లేదు. 'గడ్ బాయ్'లాగానే కూర్చుండిపోయారు. ఇక ఈసభలో చర్చను ప్రారంభించేఅవకాశం నెల్లూరు జి. వ. అధ్యక్షురాలికిచ్చింది. ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చంద్రశేఖరరెడ్డి అనేక సమస్యలనుగూర్చి చక్కగానేమాట్లాడారు.

ఇక కాంగ్రెస్ సోషలిస్టుఫోరమ్‌సభలో జి. సి. కొండయ్యగారి వుపన్యాసం వశేనరి, ఎంతో రాజకీయ రసమయంగా వుండింది. ఆనం వర్గంవారిలో వొక్కరుకూడా చర్చల్లో పాల్గొనే అవకాశంకాని, వుపన్యసించే అవకాశంకాని పొందినట్లులేదు. ఇక నెల్లూరుజిల్లా కాంగ్రెస్ అధ్యక్షతనుండి శ్రీ చంద్రశేఖరరెడ్డిని తొలగించా

—కొరవ 12 వ పేజీలో

జిల్లాలో పలుచోట్ల అగ్నిప్రమాదాలు

నెల్లూరు, మహమ్మదాపురం, చేజర్లలలో విపరీతనష్టం

వరాహవ వందాంగం చెప్పనే చెప్పింది– ఈ వంవత్సరం దేశం అగ్నిక్రోధానికిగురి కావలసివుంటుందని. అ క్ష రా లా అట్లనే జరుగుతున్నది. విజయవాడ, గుంటూరు పట్టణాలలో అగ్నిప్రమాదం నంభవించని రోజులేదు, వందలాది ఇండ్లు తగులబడి ఆస్తినష్టం, జననష్టం వివరీతంగా నంభవించని దినంలేదు. ఈ అగ్నిప్రమాదాలు విచిత్రంగా వున్నాయి. ఈ అగ్నిప్రమాదాలంతాలుచూస్తే ఈర్ష్యాద్వేషాలతో జరుగుతున్న విధ్వంసకాండలుగా కనబడుతున్నవి కాని, వాస్తవంగా దురదృష్టంకొద్దీ నంభవిస్తున్న నంఘటనలుగా తోచవు. ప్రభుత్వము, పోలీసుఅధికార్లుమాత్రం వీటిని దురదృష్టకరనంఘటనలుగానేభావించారు కాని, ఇప్పుడు ఇవి విద్రోహచర్యలుగావుంటాయనే అనుమానం వారికే కలుగుతున్నది

నెల్లూరు జిల్లాలోకూడా అగ్నిప్రమాదాలు ఎక్కువవుతున్నవి. వాటి వివరం దిగువ ఇస్తున్నాము, నెల్లూరు, కావలిలో వున్న అగ్నిమాపకదళ వాహనాలు గుంటూరుకు పోయినందువల్ల, నెల్లూరు పరిసరాలలోని ప్రమాదాల నివారణకు నెల్లూరుదళం వుపయోగపడలేకున్నది. ఈదురు, సాల్టు ఇన్కవల్ల, వద్మనాతుని సత్రం వగైరాచోట్లనుండి సహాయానికి రమ్మనివస్తే, నెల్లూరుదళం తన నిస్సహాయతను ప్రదర్శించి నట్లుంది!

ఇంతో చిన్నవిషయం: నెల్లూరు, కోవూరు తాలూకాలలోని వెల్లాగ్రామాలలో గడ్డివామూలన్నీ వూళ్ళల్లో యిళ్ళ మధ్యనే వున్నున్నవి. ఇది అత్యవసర పరిస్థితుల్లో దాల ప్రమాదకరమైన విషయం. ఒక్క గడ్డివామిని ఆర్పేలోగా నూరు ఇళ్లను అర్పవచ్చు ఈ విషయంలో రైతులే స్వచ్ఛందంగా వామూలను ఇళ్లకు దూరం చేసుకోడం బాగుంటుంది; ప్రభుత్వం కూడా అవసరమైతే బోక్యం కల్గించుకొని ఈవని జేయించడంకూడా ముఖ్యమే.

ఇక నెల్లూరు జిల్లాలోని అగ్నిప్రమాద వివరాలు—

నెల్లూరు

నెల్లూరు కోటమిట్ట (పాతవవర్‌హౌస్ ఎదురుగావున్న ప్రాంత్రం) 29 తేది అగ్నిప్రమాదానికి గురియైంది. 91 ఇండ్లు కాలిపోయ్యాయి. అన్నీ పేద ముస్లింలవి. మోటారు స్పేర్‌పార్టులున్న ఒక పూరిల్లు; 20 నవర్ల బంగారు; 7 వేల రూపాయల విలువగల కరెన్సీకూడా కాలిపోయ్యాయి. నష్టం రూ 48000 లు వుంటుందని అగ్నిమాపకదళంవారి అంచనా. నెల్లూరు అగ్నిమాపకదళంవారు అలస్యంగావచ్చినా, ప్రజలుమాత్రం హోరాహోరీగా పోరాడి, మంటలు ఇతరదోట్లకు వ్యాపించకుండా అరికట్టగలిగారు. నెల్లూరులో ఇటీవల ఇంతపెద్ద అగ్నిప్రమాదం నంభవించలేదు.

మహమ్మదాపురం

29 తేది అకస్మికంగా అగ్నిప్రమాదం నంభవించింది. రెండుమూడుగంటల్లో 91 ఇండ్లు బుగ్గిఅయిపోనాయి. ఇందులో

—కొరవ 11 వ పేజీలో

గ్రామ్స్ : భారత్. * టెలిఫోన్ : 44.

కమ్మని కాఫీకి - సువాసన వక్కపొడికి

రెడ్డీస్ కాఫీపొడి

భారత్ వక్కపొడి

పేరు ప్రఖ్యాతి చెందినవి.

—— విక్రేతలు ——

పి. కోటారెడ్డి, బి. తిరుపతిరెడ్డి కంపెనీ

ట్రంకురోడ్డు—కావలి.

తణుకు 1-వ అ॥ ము॥ మే॥ వారి కోర్టులో

O. S. No. 543 of 1964. E. P No. 92 of 1966.

కోనాల సత్యనారాయణరెడ్డి ... —డిక్రిహోల్డరు.

కొవ్వూరి పల్లారెడ్డి .... —జెడ్జిమెంటు డెట్టరు.

డిక్రిహోల్డరు చేయించిన యిర్వ్యేషిమెంటు:-

వశ్చిమ గోదావరిజిల్లా, తణుకు తాలూకా, పెనుగొండ నబు డివిజనులో చేరిన పిట్టల వేమవరం గ్రామము తాలూకు:-

(1) తిరాయితీ వల్లం R. S. నెం. 19/5 రు, యు 1-94 ట్లలో నగంవంతు దక్షిణంవైపు యు 0-97 ట్లుకు హద్దులు:- [తూ] నర్కాయి వంక [ప] మంద గంగిరెడ్డి భూమి [ఉ] కొవ్వూరి నుబ్బి రెడ్డి భూమి [ద] వడాల రామిరెడ్డి – నల్లమిల్లి వీరెడ్డి భూమి.

(2) తిరాయితీ వల్లం R. S. నెం. 39/2 రు, యు 1-68 ట్లలో వగంవంతు వరమరవైపు 0-84 ట్లుకు హద్దులు:- [తూ] కొవ్వూరి నుబ్బిరెడ్డి భూమి [ప] మంద గంగిరెడ్డి భూమి [ద-ఉ] మేడపాటి రామిరెడ్డి భూమి.

(3) తిరాయితీ వల్లం R. S. నెం. 264/8 రు, యు 3-78 సెంట్లులో తూర్పువైపు యు 1-53 ట్లలో వరమరవైపు నగంవంతు యు 0-76½ ట్లుకు హద్దులు:- [తూ] కొవ్వూరి నుబ్బిరెడ్డి భూమి [ప] కావలివారవ విశ్వేశ్వరావు భూమి [ప] కొవ్వూరి తాతారెడ్డి భూమి [ఉ] నల్లమిల్లి వెంకటరత్నారెడ్డి భూమి. వెరశి:- యు 2-57½ సెంట్లు భూమున్నూ, ఇంటనానావిధ ఫలావృక్షములున్నూ.

నవరాస్తిపై లావాదేవీలు ఏమిలేవు. నవరాస్తి పై కోర్టువారి యిమ్మట 6-6-66 తేది వగలు 11 గంటలు లగాయతు వేలము చేయబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

—కొవ్వూరి శివనుబ్బారావు, డి. హెూ. అధ్యక్షుడు.

నెల్లూరు వుత్పత్తులు

విమర్శకుడు

శ్రీ గోపాలరెడ్డి

డాక్టరు పెనవాడ గోపాలరెడ్డిగారు 29 వ తేది నెల్లూరు వచ్చారు. 14 వ తేది హైదరాబాదుకుపోయి, సాహిత్య అకాడమి సమావేశాల్లో పాల్గొని; 28 వ తేది నుండి నాలుగు రోజులపాటు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీగారితోపాటు అంధ్రలో పర్యటించి, తిరుగా నెల్లూరుకు వస్తారు.

గోపాలరెడ్డిగారు పార్లమెంటుకు పోటీ చేయడమా చేయకపోవడమా అనే నిర్ణయానికి ఇంకా వచ్చినట్లులేదు. కాని కడకు పోటీచేయుటకే నిర్ణయించుకో వచ్చునని మావూహ. ఈ విషయం వచ్చేవారం తెలుసుకుందాం.

తన సంగతి?

'రాష్ట్రశ్రేయస్సుదృష్ట్యా' నంజీవరెడ్డి-నంజీవయ్యగార్లమధ్య సమైక్యతను సాధించుటకు శ్రీ వి. సి. సుబ్బారెడ్డిగారు దీక్షతో కృషిజేస్తున్నారని అనుదినం వార్తలొస్తున్నవి. సుబ్బారెడ్డిగారు చాల మందివనే చేవట్టారు. సందేహంలేదు.

కాని జిల్లాలో కాంగ్రెస్ రెండు ముక్కలై, కొట్టుకొని చిట్టుకొని చస్తుంటే, ఇక్కడ ఐక్యతాకృషి అవసరమని సుబ్బారెడ్డిగారికి తోచలేదు, దానికి ప్రయత్నం లేదు, జిల్లాశ్రేయస్సు వారికి పట్టలేదు-ఎక్కడో రాష్ట్రశ్రేయస్సట, దానికి నంజీవ రెడ్డి-నంజీవయ్య సమైక్యతట! హాస్యాస్పదంగా లేదూ? ముందు ఇంటగెలిచిరచా, రచ్చకుపోవాలి! తన జిల్లాలో తాను నర్దుబాటు జేసుకోలేక, బయట ఎవరికో సీతులు చెప్పుతోతె, వాటికి ఎంతమాత్రం విలువుంటుంది? రాష్ట్రస్థాయిలో వి. సి. సుబ్బారెడ్డి సమైక్యతా ప్రయత్నం బ్రహ్మానందరెడ్డిగారిని వదగొట్టడానికి కాకుండా; సుబ్బారెడ్డిగారి సామరస్యకృషి చిత్తశుద్ధితో కూడినదైతే-ఆ కృషి నితనినుండే, తన స్వస్థానంనుండే ప్రారంభిస్తే నంతో విస్తారము.

ఏ. ఆర్. కాలేజి

కాలేజి ఎన్నికలనుగూర్చి యూనివర్సిటీకి ప్రాసింది, ముఖ్యమంత్రికి నివేదించింది ఎవరోకాదు, శ్రీ కాకాణి రమణారెడ్డి. ఈయనే ఆ అజ్ఞాతవ్యక్తి.

రమణారెడ్డిగారు ప్రాసినజాబుపై విశ్వవిద్యాలయాధికార్లు కాన్త కదలినట్లు తెలుస్తున్నది. రిజిస్ట్రారుగారు గతవారంలో కాలేజి కర్పపాండెంటుకు ఒకజాబు, రాష్ట్రోన్నత విద్యాశాఖ డైరెక్టరుకు మరొక జాబు ప్రాసినట్లు తెలుస్తున్నది. కర్పపాండెంటుకు ప్రాసిన జాబులో కాలవరిమితి అయిపోయిన తర్వాత ఇంతవరకు కమిటీకి ఎన్నికలు జరపకుండవలసిన కారణాలను తెలియజేయవలసిందిగా కోరుతూ, వెంటనే సంతృప్తికరమైన సమాధానం రాకుంటే అవసరమైన చర్యలు తీసుకోవలసినట్లు హెచ్చరించినట్లు తెలుస్తున్నది.

విద్యాశాఖడైరెక్టరుకు ప్రాసినజాబులో ఇదివరకుప్రాసిన వుత్తరాన్ని వుల్లేఖిస్తూ, కాకాణి రమణారెడ్డిగారుప్రాసిన జాబు నకలును పంపుతూ, వెంటనే నివారణచర్యలు తీసుకోవలసిందని, కాలేజి పాలకవర్గం మీద ఆర్థికమైనఅంశాలు విధించవలసిందని కోరినట్లు తెలుస్తున్నది.

వీటన్నిటిపై కాలేజికమిటీ ఏమిచర్యలు తీసుకున్నదోతెలియదు. కసినం యివ్వటి కైనా జవాబిచ్చిందో లేదో తెలియదు. శ్రీ అదిశేషారెడ్డిగారు నిర్బంధంగా కార్యదర్శి చేయబడినవారేకాని, వదవికాంక్షతో తనకుతానుగా వచ్చినవారుకాదు. వివాదరహితుడు, గౌరవపాత్రుడు. అలాంటి అదిశేషారెడ్డిగారు విమర్శలకు, వాగ్వివాదాలకు, రాజకీయరభసలకు అస్పదులు కావడం వారివట్ల నదభిప్రాయంకలవారికి కష్టంగానేవుంటుంది. ఐదేళ్లు అయిపోయిన తర్వాత ఎన్నికలు జరిపివుంటే వీరిప్రతిష్ఠ ఎంత ఇనుమడించివుండేది? పరిజలం ఎంత పెరిగివుండేది? అప్పుడైతే అనలు పోటీచేసేసాహసం ఎవ్వరికీవుండేదికాదు; ఒకవేళ పోటీజేసినా గెలుపొందివుండేవారు కాదు. ఒకరు ప్రేరెక్తి చూపే అవకాశం లేకుండా మళ్ళీ పాతకమిటీయే ఐదేళ్లపాటు కాలేజిని యధేచ్ఛగా, స్వేచ్ఛగా వరిపాలించివుండవచ్చు. ఇప్పుడైనా, ఇతరుల విషయం యెట్లున్నా, అదిశేషారెడ్డిగారు వెంటనే ఎన్నికలకు ఏర్పాటుజేయడం వుదితంగా, వుదాత్తంగా వుండగలదని విజ్ఞప్తి జేస్తున్నాము.

మరణాలు

నెల్లూరు న్యాయవాది శ్రీ కె. వి. రమణారెడ్డిగారు 27 వ తేది దివంగతులైనారు. వారు గత రెండు మూడేళ్లుగా అస్వస్థులుగా ఇంటి వద్దనే వుంటున్నారు.

• • •

కావలి న్యాయవాది, కావలికాలేజి కమిటీ వుపాధ్యక్షుడు, కాంగ్రెస్ అభిమాని శ్రీ వసుమర్తి నత్యనారాయణగారుకూడా గత శుక్రవారంరోజే మరణించారు. వారూ అనారోగ్యవంతులైనా, బాగ తిరుగుతూ, చివరివరకు ప్రాక్టీసుచేస్తు వుండినవారు.

• • •

ప్రెసిస్టు, ఆంధ్రప్రభ నెల్లూరు విజంటు, ట్రంకురోడ్డులో తనగదిని వివిధ విభిన్న రాజకీయవాదుల కూడలిగా, చర్చావేదికగా జేసి, అనేకమంది మిత్రులను, అభిమానులను పొందిన శ్రీ ఎం. వి. కృష్ణారావు 27 వ తేది అకస్మాత్తుగా చనిపోయారు.

వారి కుటుంబాలవారికి, అప్త బంధువులకు మాగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.

లండన్ వెళ్తున్న రఘునాథరెడ్డి

కామన్వెల్తు పార్లమెంటరీ సమావేశంలో పాల్గొనడానికి భారత ప్రతినిధి వర్గంలో వొకరుగా రాజ్యసభ సభ్యులు మన కె.వి. రఘునాథరెడ్డిగారు లండన్ వెళ్తున్నారు. ఈరోజుల్లో విదేశాలకు వెళ్లడమనేదాన్లో 'మోజు' కొంత తగ్గినమాట వాస్తవం కావచ్చుగాని రఘునాథరెడ్డిగారు యువ ప్రాయంలోనే యీ ఎన్నిక, పరిగణనను పొందడం కొనియాడదగింది. ఈ నుదర్శనాన్ని పురస్కరించుకొని కొందరు నెల్లూరు మిత్రులు అతిథేయ నంఘంగా చేరి మొన్న బుధవారం సెంట్రల్ బ్యాంకులో వారిని సాళ లభువైనవిందుతో సత్కరించారు.

డాక్టర్ పెనవాడ గోపాలరెడ్డిగారు అధ్యక్షత వహించారు. ఆంధ్రా యూనివర్సిటీయులు డాక్టర్ ఎ. సుబ్బారెడ్డిగారు మాట్లాడుతూ వదవులకన్నా సిద్ధాంత పరమైన రాజకీయాలవట్ల వారిమనసు నదా లగ్నమైన భావుకుడుగానే వుండాలని అకాంక్షించారు. శ్రీ ఆర్. ఎల్. రెడ్డిగారు మాట్లాడుతూ ప్రస్తుతం శ్రీ రమణాధరెడ్డి బ్రిటిసల్ చట్టచరిత్ర గురించి; ప్రజాస్వామ్య సోషలిజం-నెహ్రూ సంప్రదాయం - అనే గ్రంథాలు ప్రాస్తున్నారనీ వెల్లడించారు. వారి విదేశయాత్ర జయప్రదం కావాలని శ్రీ గోపాలరెడ్డి ఆశీర్వదించారు. రమణాధరెడ్డి పర్యటన వలప్రదం కావాలని మేమూ అకాంక్షిస్తున్నాం.

రిక్షాల సమ్మె

అప్పుడప్పుడు నెల్లూరు రిక్షా కార్మికులు సుఖంమరగిన ప్రజలకు నడవడం నేర్పుతుంటారు. ఈవారంలోకూడా కాడుగలు ఎక్కువని సమ్మెజేశారు. రెండురోజులు ఒక్కరిక్షాకూడా తిరగకుండా కట్టుబాటు జేశారు. కాని తర్వాత కడువుగాలినవాళ్ళు రిక్షాలువేస్తే, వాటిపైర్దుకోసివేయడం, వాళ్ల మీద దౌర్జన్యంజరపడం ప్రారంభమైంది. రెండురిక్షాలనుఎత్తి పెన్నకాల్వలోవేయడం, ఒకరిక్షాకార్మికుడు ఈనాటివరకు కనవడకుండడం సంభవించింది. టవున్లో 144 సెక్షన్ విధించవలసిన అవసరం కూడా కలిగింది. సర్కిల్ ఇన్స్పెక్టరు శ్రీరంగవ్ప, వారి సిబ్బంది శాంతిభద్రతలు కాపాడడంలో మెళకువగా, నమర్థవంతంగా వ్యవహరించారు. 82 మందిని అరెస్టుజేసి, అందులో 40 మందిని విడుదల జేశారు. కార్మికులు-యజమానులమధ్య రాజీకృషి జేశారుకాని, ఇంకా వీలీభావం కుదిరినట్లు లేదు. ఇవ్వాళ రిక్షాలన్నీ తిరుగుతున్నవి; ప్రజల బాధలు తీరినవి.

రిక్షాకార్మికులు తమ కాడుగలు తగ్గించమనడం బాగనేవున్నది; కాని తాము మాత్రం విచక్షణా రహితంగా ప్రయాణికులనుండి కాడుగలు వసూలు చేయవచ్చా? తాము న్యాయం కోరేటప్పుడు, తాముకూడా న్యాయంగా వ్యవహరించవలసి వుంటుంది. అది లేకుంటే ప్రజల సానుభూతి వుండదు-కమ్యూనిస్టుల ప్రేరేపణ తప్ప. రిక్షా కార్మికులు దీన్ని గమనించడం అవసరం.

కావలి కాల్వసభ

9 వ తేది సాయంత్రం కావలిలో, కావలి కాల్వ రైతు మహాసభ జరుగుతుందని; ప్రజిక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రమ్మారెడ్డి, మంత్రి శ్రీ వెంచురామానాయుడు, రోడ్డురవాణాసంస్థ అధ్యక్షుడు శ్రీ వి. వి. రాఘవాచారులు పాల్గొంటారని జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖరరెడ్డిగారు తెలియజేస్తున్నాడు.

వాకాడు కాలేజిలో డిగ్రీ తరగతులు

వాకాడు కళాశాలలో వాలుగు గ్రూపులతో బి. ఏ., మూడు గ్రూపులతో బి. ఎస్సీ. తరగతులు ఈ సంవత్సరం నుండి ప్రారంభించుటకు వైస్ చాన్సలర్ అనుమతి యిచ్చారు. ఏ. యు. సి. తో పాటు ఈ సంవత్సరం ఈ డిగ్రీ తరగతులు కూడా ప్రారంభమవుతాయి.

ప్రమాదకర ధోరణి

మొన్న ఒకపెళ్ళిలో 'అజ్ఞాతవ్యక్తి'తో కాలేజివిషయాలు, జిల్లారాజకీయాలు ప్రస్తావించి ఇరువురుయువకులు వాళ్ళతెలియని వుద్రేకంతో, ఏదిపడితే అదిమాట్లాడుతున్నది తెలియని అవేశంతో దురుసుగా మాట్లాడారట. వాళ్ళమాటలు యధాతథంగా దింపే, పిరు ముక్కుమీద వ్రేళ్ళేసుకుంటారు, ఈ ప్రమాదకర ధోరణికి విస్తుపోతారు, విచారిస్తారు. వీరిరువురు అనామకులుకాదు, బాధ్యతారహితులుకాదు, మాటల చేటును గుర్తెరుగలేనివారుకాదు. అయినా మాట్లాడారు. ఆ 'అజ్ఞాత వ్యక్తి' మాత్రం సౌమ్యంగా, శాంతంగా, నర్మగర్భంగా, మర్యాదగా జవాబుచెప్పి, అనవసర ఘర్షణము నివారించారట.

ఈ వ్యక్తులెవరో, వారు మాట్లాడిన మాటలేమిటో నమయము, సందర్భము అవసరాన్నికల్పిస్తే,ప్రస్తావించుకుందాము. కాని తమకేగాక, తమ పెద్దలకుకూడా న్యూనతకల్గించే ఇలాంటి ధోరణిని విడనాడడం మంచిదని మాత్రం వారికి సంజాయిస్తున్నాము.

——

కావలిలో వాణిజ్యటోరియల్ కాలేజి

సవరణ

27-5-66 శేది సమీక్షరైతు పత్రిక 6-వ పేజీలో వ్యాసరించబడిన ప్రకటనలో 8, 9, 10, పంక్తులకు బదులుగా "1, 2 ఫారములు చదివినవారిని 2 సంలోను, 3, 4 ఫారములు చదివినవారిని 1 సంలోను ఏ గ్రూపులోనైనను మెట్రిక్ పాస్ చేయించగలము" అని వాచించి చదువవలసినది. —మేనేజరు, ఆ. రై.

ఉన్నత పాఠశాలలను ప్రారంభించుటకు అర్జీలు కోరడమైనది

నెల్లూరు జిల్లాపరిషత్ అధ్వర్యమున 1966-67 సంలో ప్రస్తుతము జిల్లాపరిషత్ యాజమాన్యములోనుండు మాధ్యమిక పాఠశాలలలో పదు నొకండు పాఠశాలలను, ఉన్నత పాఠశాలలుగా మార్చుటకును మరియు జిల్లాలోని మూడు అప్పరు ప్రైమరీ పాఠశాలలను ఉన్నతపాఠశాలలుగా మార్చుటకును శ్రీ ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ డైరెక్టరువారు అనుమతించి యున్నారు. కనుక నదరు ఆదేశములమేరకు ఉన్నత పాఠశాలలను ప్రారంభించుటకు అర్జీలు కోరడమైనది. నదరు పాఠశాలలను మంజూరుచేయుటకు ఈ క్రింది షరతులను గ్రామస్తులు నెరవేర్చవలెను.

I. మాధ్యమిక పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా యేర్పాటు చేయుటకు.

1. రూ 5000/- లు, అక్షరములా, ఐదువేలరూపాయలు కాంట్రిబ్యూషనుక్రింద వెంటనే జిల్లాపరిషత్ నిధులకు జమకట్టవలెను.

2. ప్రస్తుతముండు అటస్థలముగాక మరిరెండు యకరముల అటస్థలమును (అనగా మొత్తముకలసి 5 యకరములు) పాఠశాలకు యేర్పాటు చేయుచు నదరు స్థలమును జిల్లాపరిషత్‌కు నమకూర్చవలెను.

3. ప్రస్తుతముండు ట్లాను రూములుగాక మరి అరు వక్కా ట్లాను రూములు హైస్కూలు యేర్పడిన ఒక సంవత్సరములోపల కట్టించి యిచ్చునటుల ధృవీకరణ పత్రములను దాఖలుచేయవలయును. ఈలోగా ట్లానులు నడుపుటకు అవసరమైన గృహవసతిని వెంటనే యేర్పాటుచేయవలయును.

II. అప్పరు ప్రైమరీ పాఠశాలలను ఉన్నతపాఠశాలలుగా మార్చుటకు

1. రూ. 10000 లు అక్షరములా, పదివేల రూపాయలు స్కూలుకు కావలసిన వర్నీచరు వగైరాలకొరకు కాంట్రిబ్యూషనుక్రింద నెల్లూరు జిల్లాపరిషత్ నిధులకు జమకట్టవలెను.

2. 5 యకరముల స్థలమును అటస్థలముగ వినియోగించుటకు పాఠశాలకు యేర్పాటుచేయుచు నదరు స్థలమును జిల్లాపరిషత్‌కు నమకూర్చవలయును.

3. పాఠశాలలకు తరగతులు పెట్టుకొనుటకు 12 వక్కాగదులను స్కూలు స్థాపించిన ఒకసంవత్సరములోపల కట్టించునటుల ధృవీకరణ పత్రములను దాఖలుచేయవలెను. ఈలోపున స్కూలును స్థాపించుటకు కావలసిన గృహవసతిని వెంటనే యేర్పాటుచేయవలెను.

అవసరమైన గ్రామములందలి పాఠశాల కమిటీలనుండి అభిప్రాయములు కోరడమైనది. నదరు అభిప్రాయములతోపాటు కాంట్రిబ్యూషను చెల్లించినమేరకు ట్రెజరీ చలానాయున్న, యివ్వదలచిన అటస్థలము మరియు కట్టించి యివ్వ వలసిన ట్లానురూములకు బాధ్యతకలవారియొద్దనుండి ధృవీకరణ పత్రముల తోబి శ్రీ నెల్లూరు జిల్లాపరిషత్ సెక్రటరీవారికి 10-6-66 శేదిలోగా చేరునట్లు పంపించగోరడమైనది. నదరు శేదితరువాత వచ్చిన అర్జీలు నిరాకరించబడును. నదరు శేదిలోగా వచ్చిన అర్జీలను విద్యాశాఖాధికారివారి ఆదేశములమేరకు పరిశీలించి నెల్లూరు జిల్లాపరిషత్‌వారిచే పాఠశాలలను స్థాపించబడుటకు చర్యతీసికొనబడును. నిరాకరించబడిన అర్జీదారులు కట్టిన కాంట్రిబ్యూషనులు వెంటనే వాపను చేయబడును.

——పి. కృష్ణారావు, సెక్రటరి,
జిల్లాపరిషత్, నెల్లూరు.

గత 16 సంవత్సరములుగా దృఢసంకల్పంతో నిర్విరామంగా విద్యాసేవ చేస్తూ ఈ నెల్లూరుజిల్లాలో విజయవంతంగా నడువబడుతున్న ట్యుటోరియల్ కాలేజి బహుశేవుందని మీకు తెలుసు. అన్ని విధాలుగా అత్యుత్తమ శిక్షణకు, క్రమశిక్షణకు అది నిలయమనితూడ మీకుతెల్సు. మరి వేరేలోచనఎందుకు?

శ్రీ వాణీ
ట్యుటోరియల్ కాలేజి,
51, (మంటపాలు) ఆచారివీధి - నెల్లూరు (స్థా : 1950)

లో నిస్సంకోచంగా వెంటనే చేరండి! విజయం పొందండి!!

—— కోర్సులు ——

మెట్రిక్యులేషన్ : ఆంధ్ర - శ్రీ వెంకటేశ్వర మెట్రిక్ కోర్సులకు అన్ని సబ్జక్టులలో మంది శిక్షణ - వెంకటేశ్వర మెట్రిక్. ఈ జిల్లావారికి మిక్కిలి అనుకూలము - నెల్లూరే సెంటరు - హాస్టలువసతి గలదు.

S. S. L. C: ప్రైవేటుగా చదువదలచిన కాలికలకు మంది అవకాశము - 1 నుండి 6 ఫారంలో తప్పినవారు S. S. L. C కి హాజరవుతారు. మంది శిక్షణ ఇవ్వబడును. కాలికలకు వ్యక్తిగత తరగతులు గలవు - లేబొరేటరీ కూడ గలదు.

—వి. శ్రీనివాసరావు - ప్రిన్సిపాల్.



శ్రీ యర్రంరెడ్డి వెంకటకృష్ణారెడ్డి– సౌభాగ్యవతి చంద్రసేన

పెండ్లిండ్లు

కె. పి. రెడ్డి – రాజేశ్వరి

వ్యవసాయ వంశతుడైన భూస్వామి; సౌమ్య, సరళ, గంభీరస్వభావశ్రీ కూకటి కోదండరామరెడ్డిగారు–తనవైశ్యవృత్తుడు, ఎం. ఎ. పట్టభద్రుడు, ఆంగ్ల వేషభాషా సాంప్రదాయక అత్యధునాతన నాగరీకు డైన యువకుడు శ్రీ కె. పి. రెడ్డికి; శ్రీ జక్కా కమలాకరరెడ్డిగారి కు మా ర్తె, అనగా తన సోదరుడు స్వర్గీయ వెంకురెడ్డి గారి దౌహిత్రి సౌభాగ్యవతి రాజేశ్వరిని యిచ్చి 29 తేది శ్రీ కస్తూరిదేవి విద్యాల యంలో వరిణయమహోత్సవం జరిపారు.

పెండ్లికొడుకు అహూతులతోపాటే రావడం; వివాహతంతు రెండు నిమిషా లలో పూర్తిగావడం; వచ్చిన అహూతులు దివరివరకు కుర్చీలు వదలకుండాకూర్చొని, కళ్యాణాన్ని రెప్పవాల్చకుండా చూడడం పేర్కొనదగిన విశేషాలు. శ్రీ కమలాకర రెడ్డి 30 తేది, శ్రీ కోదండరామరెడ్డి 1 తేది ప్రత్యేకప్రత్యేకంగా విందులుచేశారు. శ్రీ విజయవాడ గోపాలరెడ్డి ప్రభృతులు వివా హానికి–విందులకు హాజరైనారు.

వెంకటకృష్ణారెడ్డి – చంద్రసేన

గూడూరు పుర ప్రముఖుడు, మైకా వ్యాపారీయుడు శ్రీ యర్రంరెడ్డి కాల కృష్ణారెడ్డిగారి తనయుడు అయుష్మంతుడు వెంకటకృష్ణారెడ్డికి;మనుబోలు పంచాయతీ మాజీ అధ్యక్షుడు శ్రీ కోళ్లపూడి సుబ్బారెడ్డి గారి తనయ సౌభాగ్యవతి చంద్రసేనకు నాయుడుపేట శ్రీ వెంకటేశ్వర టాకీసులో వివాహం వైభవోపేతంగా జరిగింది. మైకా ప్రముఖులు, ఇతరపెద్దలు పెక్కుమంది హాజరై, వధూవరులను ఆశీర్వదించారు.

అంతర్రాష్ట్రపెళ్లి

అంతర్రాష్ట్రవివాహం– తెలుగు, మరా ఠీల వివాహం– అంటే కేవలం ప్రేమవివా హమే కానక్కర్లేదుగదా! మా న వు డు ర్మమంగా విశ్వపౌరుడవుతున్న యీ అధు నికయుగంలో అంతర్రాష్ట్ర ప్రేమవివా హాలుకూడా సంప్రదాయపద్ధతిలోనే జరుగు తుండడంలో ఆశ్చర్యమేముంది. కావలి విశ్వోదయులు శ్రీ వై. వి. బలవంతరావు గారి సో ద రు డు, ఇటీవలదాక మహా రాష్ట్రంలో దాండాకాలేజిలో లెక్చరర్‌గా పనిచేసి గత సంవత్సరంనుంది వారాడు విద్యానగర్ కళాశాలలో ఆంగ్లోపన్యా కులుగావుంటున్న శ్రీ వై. కృష్ణమూర్తికి మహారాష్ట్రంలోని నాందేడ్ నివాసిఅయిన సౌభాగ్యవతి అషాడు మొన్న 26 తేదిన తిరుపానూరులో నశాస్త్రీయంగా వివాహం జరిగింది.

రాఘవేంద్రరావ్ – సుగుణాబాయ్

సాహిత్యాభిమాని, మద న మో హ న పూళపీయ సాహిత్యమండలి స్థావక నిర్వా హకులలో ఒకరు, యూత్ కాంగ్రెస్ వత్రిక నవోయ సంపాదకుడు, చురుకైన యువ కుడు శ్రీ పి.వి. రాఘవేంద్రరావు బి.ఏ.కు; సౌభాగ్యవతి సుగుణాబాయ్‌కి 1 తేది మద్రాసులో వరిణయం జరిగింది.

థర్మల్‌స్టేషన్ పెళ్లిళ్లు

నెల్లూరు థర్మల్‌స్టేషన్ జూ ని య ర్ ఇంజనీరు శ్రీ కె వెంకటరావుకు, బి. ఏ. విద్యార్థిని సౌభాగ్యవతి లక్ష్మీకాంతంకు గుంటూరులోను–

సూ ప ర్ వై జ ర్ శ్రీ కె. చంద్రశేఖ రయ్యకు, కుమారి సుశీలకు భద్రావతి లోను వివాహాలు జరిగాయి.

థర్మల్‌స్టేషన్‌లోని ఇంజనీర్లలో అధిక భాగం అవివాహితులుగా వున్నట్లున్నారు. అందుకే వరుసగా ఒకటి వెంబడి ఒకటిగా వరిణయాలు జరుగుతున్నాయి.

ఐక్యతాప్రయత్నం

(మొదటి పేజీతరువాయి)

ఈ సంఘాలు ప్రధానికి నివేదింవజేటట్లు చూడడానికి కొండయ్య ప్రభృతులు ఢిల్లీ వెళ్తున్నారనికూడా తెలుస్తున్నది. ఈ విష యమై ముఖ్యమంత్రిగారి అనుయాయులు కొందరు హుషారుగా వున్నట్లున్నా ప్రహ్లా నందరెడ్డిగారుమాత్రం యేమాత్రం బయట వడకుండా మౌనగంభీరతను ప్రదర్శిస్తు న్నారు. అయితే రాజకీయపరిశీలకులకు వొకటిమాత్రం అర్థమవుతున్నది – సంజీవ రెడ్డిగారు దేశస్థాయిలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి క్రమంగా వ్యతిరేకులై కాస్త దూరమవుతూ వుండడం, రాష్ట్రస్థాయిలో ఎ సి. ప్ర భృ తు ల తో నయ్యాటాలాడు తుండడంవంటి విషయాలు ముఖ్యమంత్రి గారికి కొంతవరకు ఆందోళనను కల్గిస్తు న్నాయని అంటున్నారు.

ఈ ఐక్యతా ప్రయత్నాలు యిట్లా వాటి పాతికవి కొనసాగుతూవుంటే వొక అల్టిమే యుల వార్తవొకటి వినబడుతున్నది-ముఖ్య మంత్రిబ్రహ్మానందరెడ్డిగారు ఎ. సి. కి వొక 'వార్నింగ్' లాంటిది, లేదా 'అల్టిమేటం' వంటిది యిచ్చారని, ''నీ వ్యతిరేకోద్యమ ప్రవర్తనను మానుకోకుండావుంటే మంత్రి వర్గంనుండి వైదొలగివల్సి వుంటుందని'' పి. సి. కి ముఖ్యమంత్రి స్పష్టంచేశారని కొందరంటున్నారు. వీమైనా యీ నెలా ఖరువాటికిగాని యివన్నీ వొక కొలిక్కి రావేమో.

— —

కడప సబ్‌జడ్జి కోర్టులో

ఇ. పి. నెం. 1/65 అన్నలు నెం. 23/61

యలవలి వెంకటసుబ్బయ్య — వాది.

కి. మురికి కృష్ణమూర్తి — కి-వ్రతివాది.

ఈ నెంబరు వ్రతివాదుల కాలాపు స్థావరాస్తిని జప్తుచేయింది యూనమునకు తెప్పించుచున్నాడు. నీకు వీమైనా అభ్యం తరణ వున్నయెడల నీవు 30-6-66 తేదిన వైకోర్టుకు హాజరై తెలువుకోవలెను. లేని యెడల ఎక్‌పార్టీగా తీర్మానించబడును.

—ఎ. సత్యాజిరావు, వాదిఅడ్వకేటు.

పేలం ప్రకటన

కావలి నబుకోర్టు O. S. 80 of 62 దావా 'A' షెడ్యూలు దాఖలా కోవూరు కాంచారా, అన్నారెడ్డిపాలెం - పంచాయతీ గ్రామములలోని శ్రీ రామయోగి పకం భూములున్నూ - కొట్టున్నూ 1376 వనలకి మాత్యం 12-6-1966 తేది మధ్యాన్నం 2 గంటలకు కావలిలో మా ఆఫీసువద్ద యాలం జరిపి యెక్కువ పాటదారులకు రువులు యివ్వబడును. పాటతెగినవెంటనే యెక్కువ పాటదారుడు వూర్తి పాటమొత్త మును రిసీవరుగారికి చెల్లించి రువులు పొంద వలెను. యాలం వివరములు - షరత్తులు మామూలే.

—శ్రీరామగిరి రామమూర్తి, రిసీవరు O.S. 80/62 నబుకోర్టు - కావలి.

బాడుగకుగాని - అమ్మకమునకుగాని యిల్లు

***

స్థలము 60 అంకణములు,
కట్టుబడి 45 అంకణములు.

వివరములులకు:-

ఘంటసాల సీతారామయ్య,

మంజుశ్రీహోటలు యెదుట,
16/33, బొగ్గులగడ్డవారివీధి,
నెల్లూరు

SREE BALA GURUKUL

CHILDREN'S ENGLISH MEDIUM SCHOOL.

** శ్రీ బాల గురుకుల్ **

బాల బాలికల ఇంగ్లీషు మీడియం విద్యాలయము,

సాలెవీధి - స్టోవవున్‌పేట - నెల్లూరు

(వారసిమా ట్యుటోరియల్ కాలేజి ఎదురుగానున్న 275/1 బిల్డింగులో)

5-6-66 ఆదివారం ఉదయం 9-30 గంటలకు ప్రారంభింపబడును.

(1) ఈ విద్యాలయమునందు 5 సంవత్సరముల నుండి 11 సంవత్సరముల వరకు వయస్సుగల బాల బాలికలు చేర్చుకోబడుదురు.

(2) విద్యార్థులకు గురుకులవద్ధతిపై ఇంగ్లీషు మీడియములో లెక్కలు మొదలగు అన్ని సబ్జక్టులలో కిండరుగార్టెన్ క్లాసు మొదలు 5-వ స్టాండర్డు వరకు బోధింపబడును.

(3) తెలుగుభాష అమరముతో నవో నేర్పబడును.

(4) సమర్థులగు గురువులచే వసిబిడ్డల తత్వము ననుసరించి ప్రత్యేక బోధన యియ్యబడును.

(5) ముఖ్యగమనిక:-

మంది హాస్టలు - వైద్య - భోజనవసతులతో 5 సంవత్సరముల బిడ్డలనుండి 11 సంవత్సరముల బిడ్డలవరకు వారి ప్రత్యేక రక్షణ, పోషణకు, వసతులు కలవు. మీ బిడ్డల ప్రత్యేక విద్యాభివృద్ధికై స్థాపింపబడిన మా ఇంగ్లీషు మీడియం బాల గురుకుల్ విద్యాలయమునందు మీ బిడ్డలను చేర్చి మమ్ములను ప్రోత్సహింతురని ప్రార్థించుచున్నారము.

మా ఆఫీసునందు వివరములను తెలుసుకొని, మీ బిడ్డలను చేర్పుటకు త్వరపడుడు — ఆఫీసు అడ్మిషను వేళలు:-

ఉదయము: 8-00 గం॥ నుండి 11-00 గం॥ వరకు

సాయంత్రం: 3-30 గం॥ నుండి 5-30 గం॥ వరకు

—యస్. పద్మనాభమ్మ - మేనేజరు.

నెల్లూరు శ్రీనివాస్‌లో నేడే చూడండి!



ప్రకటన

నా ప్రథమభార్య రావూరి కమలావతమ్మ పేరుతోయున్న నెల్లూరు విట్టు 11 వట్టా నె 267 రు నర్వే నె 774 రు గల యు 1-88 ట్టు మాగాణి భూమిని, నెల్లూరుతాలూకా అల్లివూరు గ్రామంలో వట్టా నె 47 రు. నర్వే నె 356/ఎ రు యు 1-05 ట్టు మాగాణి భూమిని అమెకు సంపూర్ణ హక్కులతో చెందజేసియుంటిని. సదరు కమలావతమ్మ యిన్నాడు మనోవైకల్యముకలిగి వున్మాదావస్థలోవున్నది. అమె ప్రపంచజ్ఞానములేక, న్యబుద్ధిలేక పిచ్చివట్టియున్నది. అది అవకాశముగా తీసుకొని వైనచెప్పిన అస్తులను మోసవిధముగా విక్రయించి అందువలన రాబడు వ్రతివలధనము అక్రమముగా కాజేయ వలెనను దురుద్దేశ్యముతో, సదరు కమలావతమ్మ అన్నదమ్ములు, మోపర్ల వాసు మంతరావు వగైరా, ప్రయత్నము చేయుచున్నారు. కనుక సదరు అస్తులను ఎవ్వరూ కొనరాదు. అట్లుకొన్నచో చెల్లనేరవు-నేను తిల్లాకోర్టులో అమెఅస్తిని మేనేజిమెంటు చేయుటకు తగిన చర్యలు తీసుకొనుచున్నాను. కనుక సదరు అస్తులను ఎవ్వరూ కొనుగోలుచేసి మోసపోవద్దని యిందు వలన తెల్పడమైనది.

—రాచపూడి వెంకటసుబ్బారావు

పొగతోట – నెల్లూరు.

ఒంగోలు డి॥ ము॥ కోర్టులో

O. S. No. 179 of 63

గాడె రామవరెడ్డి వగైరా —వాదులు.
వరదా వీరలక్ష్మణరావువగైరా–ప్రతివాదు

వరదా సీతామహలక్ష్మమ్మ w/o భాస్కరరావుకు, ఒంగోలు.

—మీమీద వాదులు వర్మినెంటు and Mandatory Injunctions నిమిత్తం దావాదేసి సీకు నోటీసులు జారీకానందున కోర్టువారి వుత్తరువు ప్రకారం యీనెంబరు దావా నోటీసు వబ్లికేషన్‌ద్వారా జారీచేయు టకు వుత్తర్వు అయినందున నోటీసు వాయిదా 8-6-66 తేదిన వగలు 11 గంటలకు హైకోర్టుకు హాజరై న్యాయంగాగాని వకీలుద్వారాగాని తెలువుకోవలెను. లేనిచో నీ వకోక్షమందు తీర్మానించ బడును.

—బొల్లాపల్లి సత్యనారాయణ,
వాదుల అడ్వకేటు.

శ్రీకాకుళం సబార్డినేటు జడ్జికోర్టులో

S. C. 77 of 64 E. P. 50 of 65

బనవ కృష్ణారావురెడ్డి —డి. హో.
నాగుల హరికృష్ణ వగైరాలు—జె.డెటర్సు

ఈ నెంబరు డిక్రీమొత్తం ఖర్చులు వగైరాలు రాబట్టు నిమిత్తం శ్రీకాకుళంజిల్లా శ్రీకాకుళం సబు రిజిష్ట్రారు యిలాకాలో కలింగపట్నం. సాల్టుపేక్టరీ 3-వ ప్లాటు పారంలో 28-వ నెంబరున నాగుల హరికృష్ణపేర లైసెన్సుకాబడియున్న నె 487, 491 ట్లుగల సాల్టు జప్తీసులు ప్రైకోర్టు యొడిట 11-7-66 శేదీ వగలు 11 గంటలు లగాయతు వేలంచాబడును.

వేలం అస్తి వివరం: వ్రతి నెం. 1, ప్లాటువారీ నెం. 3, లైసెన్సు నెం. 28, సర్వే నెం. 487, విస్తీర్ణం య 0-94ట్లలో 0-24 ట్లకు హద్దులు: [తూ] సర్వే 486 [ద] సర్వే 465, [ప] సర్వే 488, [వు] సర్వే 494. 2 వ్రతి, 3, 28, సర్వే 491, య 0-98 ట్లలో 0-28 ట్లకు హద్దులు: [తూ] సర్వే 490, [ద] సర్వే 465 [ప] సర్వే 492, [వు] 494 డి. హో. విలువ 1-వ లాటు రూ 300 లు, 2-వ లాటు రూ 300 లు.

—జి. వి. చలపతిరావు,
డిక్రీహోల్డరు వీడరు.

వార్షికోత్సవంలో రాజకీయాలు

పాలేరు–బిట్రగుంట కాల్వకు ఎవరుకారకులు?

దుష్ప్రచారాలకు మంత్రి శ్రీ చెంచు రామానాయుడుగారి సమాధానం

పాకల గ్రామంపేరుకు తగ్గట్లే వూరి పాకల భవనాలతో గత సంవత్సరమే హైస్కూలు యేర్పడింది. వూరిపాకలైనా గదులవనతి యిప్పటివరకు బాగానేవుంది. పంచాయతీ రాజ్యమేర్పడి వొక దశాబ్దం కావస్తున్నా పాకలవంటి పెద్దగ్రామానికి గత సంవత్సరందాకా హైస్కూలు రాలేదంటే ఆశ్చర్యమే మరి. ఇటీవల పాకల హైస్కూలు వార్షికోత్సవానికి నాయకులంతావెళ్ళి హాజరేసుకొన్నారు. మంత్రి శ్రీ చెంచురామానాయుడు, జి. వ. చేర్మేన్ శ్రీ నల్లవరెడ్డి చంద్రశేఖరరెడ్డి, శాసనసభ్యులు జి. సి. కొండయ్య, వేమారెడ్డి వెంకురెడ్డి, రోశయ్యనాయుడు, కొండపి నమ్ముద్దారు పట్టాభియా వార్షికోత్సవంలో పాల్గొన్నారు. నభ జరిగిన తీరునుబట్టిమాస్తే ఇది స్కూలు వార్షికోత్సవమా లేక పాకల గ్రామోత్సవమో అర్థంకాలేదు. అమధ్య వి. సి.గారు పాకలపువెళ్లి 300 మందితో వూరేగితే-వీళ్ళు 3 వేల మందితో వూరేగింపు జరుపుకున్నారు. మంత్రి నాయుడుగారు, జి.వ. చేర్మేన్‌గారు వూలరథంమీద కూర్చొని గ్రామవీధులగుండా దాదాపు 1½ గంట సేపు వూరేగిన పిమ్మట స్కూలు మైదానంలో జరిగిన సభావరణంలోకివచ్చేశారు. అబ్బో, ఔట్లు, మేళతాళాలు, పూలమాలలు వగైరాలతో హడావుడిగానేవుండింది.

మంత్రిగారికి, జి. వ. చేర్మేన్‌గారికి ప్రత్యేకంగా ప్రశంసా పద్యరత్నాలు, వినతిపత్రాలు సమర్పించబడ్డాయి. అధ్యక్షుడి గారు స్వాగతంచెప్పగా, స్కూలు హెడ్మాస్టరు నివేదిక చదివి స్కూలుకు తగిన వర్నిచర్ వనతి వగైరాలను కల్పించాలని కోరారు. తర్వాత వుపన్యాసాలు సాగాయి. జి. సి. కొండయ్య, నల్లపరెడ్డి చంద్రశేఖర రెడ్డిగారు జిల్లా రాజకీయ పరిణామాలను గూర్చి వేడిగా, వాడిగానే మాట్లాడారు. మంత్రిగారు మాట్లాడుతూ పాలేరు – బిట్రగుంట కాల్వ రావడానికి ఎవరెవరో కారణమని యిక్కడ కొందరువ్యక్తులు అదేపనిగా ప్రచారం చేయించుకొంటున్నారని; ఈ గ్రామం ఋణం తీర్చుకోడానికే తాను కృషిచేసి కాల్వను సాధించడం జరిగిందని చెప్పారు. వేమారెడ్డి వెంకురెడ్డిగారు విద్యార్థులకు బహుమతులు వందారు. రోశయ్యనాయుడుగారు వేదికమీద కూర్చొన్నారేగాని వొక్క మాటకూడా మాట్లాడలేదు. సభ అయ్యేసరికి రాత్రి 1 గంట దాటింది. అతిధులకు శ్రీ పూనూరు వెంకురెడ్డిగారు రాత్రి 2 గంటలకు విందుచేశారు. వార్షికోత్సవం పేరుతో చూశారా ఎంత ఖర్చో, ఎంత వేస్టో?!

—మా. వి.

కరటుంపాడు

హైస్కూలు ప్రథమ వార్షికోత్సవానికి వందాయతిరాజు శ్రీ వేమన పావయ్య వాయుడు అధ్యక్షత వహించి, బహుమతులు పంచారు. వి. ఆర్. కాలేజి ఆంధ్ర భాషా కాలాధిపతి శ్రీ పోలూరు హనుమత్ జానకీరామశర్మ వ్యక్తీయ లాల్‌బహదూర్ రూపవభాన్ని అవిష్కరించి వుపన్యసించారు. మాళవీయ సాహిత్యమండలి వుపాధ్యక్షుడు శ్రీ పి. వి. రాఘవేంద్రరావుగారు కూడా ముచ్చటించారు. హెడ్మాస్టరు శ్రీ కె. కోటీశ్వరరావు సభా ప్రారంభంలో జండానెగురవేసి, సభాంతంలో వందన సమర్పణం చేశారు.



ఎవరు గొప్ప?

ఎగసి గొప్పవాడొ, ఎమ్మెల్లెనంటిది
గొప్పవాడొ ఎవరు తెప్పగలరు?
పోర్కుకోండికాన్త పోపిరబట్టండి
తేలిపోద్ది నిజము తెలిసిపోద్ది!

అరితేరినోళ్లు అన్నివిద్యలయందు
అనమోరు, భేరుమేను రోట
నలవరెడ్డి దిట్ట అబోతులీరెండు
పెనగసాగెమూడు వెనుకజేరి!

వత్తిరల్లామీదు ప్లాట్ఫారములమింద
నుఖములేదు వొకరినొకరు దయ్య
బట్టుకుంటె, బాహుబలముజూపించండి
కలునుకోండివద్ది కలబడండి!

మునువు అదినాల్లొ ముష్టియుద్ధముజేస్తె
రోడ్డెప్రాయపోళ్లు కుస్తిబడితె
దిళలుమారుమోగు వేదిమాడగరాదు
అలుమగలనందు అలుకయిదిర!

వేరారెడ్డి పెళ్లి

చూడచక్కనోడు, షోకైనవిల్లోడు,
ఊకటోరివడుము కుర్రవాడు
సీకుతగినజోడు సివంటబండె రా
జేశ్వరమ్మ! పుణ్యమేమిటమ్మ?

పెద్దవిందుజేసె పెళ్లికూతురుతండ్రి
నాటిరాత్రి బండుకోటెల్ల,
వ్రేలెడెసెలవట్టు వేఱుతీరియనువుద్దు
యింపితమ్ముగాల యివ్వవళ్ల!

వేలడబ్బుదెచ్చి వెదజల్లుకారు పె
ళ్లిల్లయందు వున్నవాట్ల కాని
ఆటపాట వద్యమంపె ముందుకురారు
ప్రాలుమాలుతారు వంటరెద్దు!

పెళ్లిమింద పెళ్లి కళ్లారజూచేసి
ముంటికొచ్చినాక కొంపెముద్ది!
మోజుగల్గెనాకు మునలిమువ్వన్నాన
పెళ్లిమీద, మూడుముళ్ళుబాధ!

శుభవార్త

మిత్రులార! మొన్న మేవస్తుతారీకు
వుత్సవమ్ముబొన్లొ వూరెగింపు
పోరెమ్మకొలువు వుజ్జెలేబ్దాడాయి
రైటురెవునందు రక్తపాతం!

ఆశపాటులేదు అధికారమిక్కరాదు,
గద్దెనెక్క అదృష్టం గలుగబోదు
తడవతడవజేరి తన్నుకుంటుంబారు
దెబ్బలాడుతారు దేనికొంకొ?

రైతిస్తులు, లెఫ్టిస్టులు
మాటల్లోకేడ వారి మార్గమబొకటె,
పోటీ వారిలోవారికి
చేటు, అందియాశుభము జేయమతండ్రి!

కర్తీకిరసనాయి

గువ్వగువ్వమంను కొవ్వుద్దిరోజ్జి
ఆర్థరాత్రికాడ అరిపోద్ది
పాడుకిరసనాయి వళ్లేము యీకార
మందిసిట్టుబొయ్యి మరొకర్జాను!

మానవుల్లొసితి మర్యాదశేవుంపే
పాలబల్లొశక్తి వవరువుంపె
సిట్టుబోస్తెదాలు సిప్పంటుకుంటుంది
అగ్గిపెట్టెఖర్చు అంతమటుశె!

స్టేట్ బ్యాంకు కాషియర్ (కోవూరు)

పాతకాగితాలు వట్టివు అంగట్లొ
తినుకొడుశెట్టి త్రిప్పికొట్టు
నాటువురుముమాది నాతండ్రికాషియర్!
తగలగట్టుదాక తరకతాలు!

లోకవృత్తం

(3 వ పేజీ కొరవ)

ఖుదిరికే, మధ్యప్రాచ్యంలో ఒకముఖ్యమైన స్థావరం బైనాకు దొరికినట్టవుతుందని అమెరికన్లు అందోళన చెందుతున్నారు. ఇంతకుముందువు అలెగ్జాండ్రియా రేవులో రష్యన్లకు ఆశ్రయం అరబ్ రివబ్లిక్ ఇస్తుందన్నారు. ఇప్పుడీ వార్త పొక్కింది. ఈ పరస్పర విరుద్ధ ప్రకటనలలో ఏదినిజమో, అబద్ధమో తెలియక అమెరికన్లు అందోళన చెందుతున్నారు.

ఇస్లామిక్ బ్లాక్ నృష్టికర్తలు అమెరికా బ్రిటిష్ సీములు గనక, దానికి విరుగుడుగా అరబ్ రివబ్లిక్ ఇటు రష్యానూ, అటు బైనానూ తృప్తిపరచి, వాటితో పాత్ర కుదుర్చుకుని తాను భద్రపడి, అ రెండికీ రాజీప్రయత్నం కూడా చేయవచ్చునుగదా!

• • •

పోరు వదలి సాధారణ రాజకీయ రంగానికి వస్తాం. ఎర్రబి ప్రపంచంలో ఒక నూత్న ప్రయోగం జరుగనున్నది.

ఈ ప్రయోగకర్త ఎవరనుకున్నారు? ఎర్రగావుంటూనే అతినవిధానమవలంబించి అమటనా మటన సామర్థ్యాన్ని ప్రదర్శించి నెగ్గిన యుగొస్లావియా సీమ.

పరిశ్రమలను కార్మికుల కాన్సిల్ద్వారా నడిపికూడా ఒకనూత్న మార్గాన్ని అసీమ ప్రదర్శించింది.

ఇవ్వాడు 'ఒకటిన్నర పార్టీ'ప్రయోగం జరగబోతుంది.

అంటే?

పార్టీ ప్రబోధిస్తుంది. తత్వప్రచారం చేస్తుంది. అ త ర్వా త పోటాపోటీలలో ఎక్కడికక్కడ ఎ న్ని క లు జరుగుతాయి. ఎన్నికల తర్వాత వీర్పడిన ప్రభుత్వానికి ప్రతిపక్షమనేది వుంటుందో లేదో యింకా తెలియదు.

కాని, శుభార్థక లోగా ఎగ్జిబిషనులు కొన్ని త్రొక్కివుంటే పోతాండ్. ఊ. జర్మనీ, హంగరీ సీమలలో వర్ధిస్తు తిరుగు బాట్లు రాకపోయేవి.

ఎర్రబారిన మూకాన మానవుడు స్వేచ్ఛను విడవాడలేడు. ఆ స్వేచ్ఛను ప్రకటించుకునే మార్గాలను కల్పించడం దివేకులైన రాజకీయిక్షుల కర్తవ్యం.

ఎగ్జిబిషనులలో రష్యాతోనూ రెండవ విశ్వవం రావలసివుంటెను. అధిప్రదాస్వాధీనం కోసం రావలసివుంటెను. రాజీదుగవక స్థాపిం వద్దాడు, క్యాపేవ్ జీవనమాధిలో వున్నాడు, బైనామొండిదయ్యమైపోయింది.

ఎర్రబ్రిప్రపంచం భవిష్యత్తులో నాగరక ప్రపంచంలో ఒక నవ్యమైన, గౌరవప్రదమైన స్థానాన్ని పొందడానికి యుగొస్లావియా నూత్న ప్రయోగం ఉపకరింప వచ్చును.

• • •

ద. పిత్‌నాంలో విద్రోహుల వాయకులు అమెరికా సాయాన్ని, ఆశీర్వాదాన్ని అపేక్షించినా, సామాన్యులు, ముఖ్యంగా యువకులు హద్దుమీరి అమెరికా లైబ్రరీలను, కార్యాలయాలను ధ్వంసం చేయడంనిషాదకరం.

ఆ సీమను రక్షించడానికని వెళ్ళిన అమెరికన్లమీద ఆసీమలోనివారే క్రోధాన్ని వెలిబుద్ధడం వింతగదా!

ఈ విద్రోహులు అతల వీక్‌కాంగ్ (గెరిల్లా దళాలు, ఎర్రబిది)తో ఎట్టినంబంధాన్ని కలిగివుండలేదు. ఐనప్పటికీ అమెరికాకు విరుద్ధంగా ప్రదర్శించడం విడ్డూరంగా వుంది.

ఇందులో నిజం నిలకడమీదగాని తెలియదు.

వారం వారం

(3 వ పేజీ కొరవ)

నెల్లూరే చేసేమార్గం కావలెము.

రోహిత్‌ఖాండా మే 24, 25, 26 తేదీల 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పత్రికలోప్రాసిన వ్యాసాలు వివరంగా మన బాంబు తయారీ నమన్యలను చర్చించాడు.

పురమంత్రేగదా అంతఃపురం?

దేశం వుంటేగదా మిగిలిన మన పథకాలన్ని? దేశాభిమానులవాణి గట్టిగా వినిపిస్తే త్వరలోనే మనం కర్తవ్యానికి వూనుకుంటామ.

జమీందారైతు

సంవత్సరం చందా ... రు. 12–00
6 మాసములకు ,, 7–00
అంతకు తక్కువకాలమునకు చందబడదు.

శేట్ వర్ధాజి మోహన్‌లాల్ & కో.,

(వస్త్ర వ్యాపారం)

13/20. అచారివీధి – నెల్లూరు.

ఇందువల్ల మీకు తెలియజేయునదేమనగా:– మేము యీ వ్యాపారం చాలింది, మీ కుటుంబ నగలు యావత్తు **శేట్ సాగర్‌మల్ గేనాజి, నె. 12/333 రు గిడ్డంగివీధి - నెల్లూరు** వారికి ఖాన్సువరు చేసినాము. గాన యీ కార్డు చేరిన వదినోజుల లోగా మీరు వచ్చి మీ కుటుంబ నగలు వానను తీసుకుని పోవలసినదిగా కోరుచున్నాము. అట్లు తీసుకుని పోవుటకు వీలుకానిచో వచ్చి చెల్లించి **శేట్ సాగర్‌మల్ గేనాజి** వారివద్ద వేరే కుటుంబ దిని వ్రాయించుకోవలెను. యింతమాత్రం అలస్యం చేయవద్దు.

— ఇట్లు —

శేట్ వర్ధాజి మోహన్‌లాల్ అండ్ కో.,



సిహెచ్. శ్రీనివాసులు — కావలి

ప్ర: అంజలీదేవి వయస్సెంత?

జ: నలబయ్యోపడిలో పడింది.

పి. మురుగేశం — ఏ. కె. సత్రం

ప్ర: శివాజీగణేశ్‌గారు తెలుగువద్దా! అత నిని నటునిగా గుర్తిస్తారా?

జ: అరవతెలుగు మాట్లాడతాడు. రాయడం రాదు. మనందరం గర్వించదగ్గనటు డతను.

డి. కన్నయ్య — నెల్లూరు

ప్ర: ఇప్పుడు వస్తూన్న చిత్రాలకంటే పాత చిత్రాలే బాగున్నాయనిపిస్తూంది పెద్ద పెద్ద సంస్థలవికూడా చెత్తగా తయా రవుతున్నాయి. కారణమేమి?

జ: Old is gold అన్నారుకదూ! పెద్ద సంస్థలు తమ బేనర్ చూచే జనం విరగ బడి వస్తారని కలలుకంటారు పాపం! ఏంచేస్తాం?

> **ప్రశ్నలను**
> ఈ క్రింది చిరునామాకే పంపాలి.
> శ్రీ కొలను బ్రహ్మానందరావు,
> 69 లేక్‌వ్యూరోడ్, మాంబళం,
> మద్రాసు—33.

జి. రాధాకృష్ణ — తర్లుపాడు

ప్ర: క్యాలెండర్లమీద సినిమావారి ఫోటోలు వుంటాయి. దానికేమయినా డబ్బు తీసుకుంటారా?

జ: ఆ కంపెనీ నరుకను పుచ్చుకుంటారు.

గీత — గూడూరు

ప్ర: అదుర్తికి-ముళ్లపూడికి మనస్పర్థలు వచ్చి 'విశాలనేత్రాలు' చిత్రనిర్మాణం ఆగిపోయినట్లు ఒక పత్రికలో చది వాను. అది ఎంతవరకు నిజం? అదుర్తి కన్నెమనసులు చిత్రంకాక మరేచిత్రాని కైనా దర్శకత్వం వహిస్తున్నారా?

జ: మనస్పర్థలు వచ్చినమాట నిజమే. కాని కేవలం ముళ్లపూడి కోసం అదుర్తి 'విశాలనేత్రాలు' విరమించడు అంత కన్నా పెద్ద 'పిట్టింగు'లే అడ్డమున్నాయి.

ఏ. సుబ్రహ్మణ్యం — నెల్లూరు

ప్ర: ఉత్తమ చిత్రానికి బహుమతినిచ్చుటలో 'ఆత్మగౌరవం'కన్నా పల్నాటియుద్ధం, వీరాభిమన్య చిత్రాలు దేనిలో తీసిపో యినవని ప్రభుత్వ ఉద్దేశ్యం?

జ: ప్రభుత్వ ఉద్దేశ్యాన్ని నేను చెప్పేదా? బాగుంది.

కె. రామయ్య — కావలి

ప్ర: రామారావుగారు తమ 'ఎ స్టైటు' హైదరాబాదులో కట్టించడం, తనకు మద్రాసు శాశ్వతం కాదనే వుద్దే శ్యంతోనా?

జ: చౌకగా స్థలంవచ్చింది. సినిమాహాలు కట్టిస్తున్నారు. అదే కాంపౌండులో షాపులుకూడా కట్టిస్తున్నారు. ఒక్కొక్క షాపువారు అడ్వాన్సుకట్ట డానికి పోటీలు పడుతున్నారు. లాభ సాటి వ్యాపారంకదూ!

దివాకర్ — నెల్లూరు

ప్ర: "ఆత్మగౌరవం" లో సూర్యకాంతం బావిలో దూకినపుడు అది ఆమె నడు మంతలోతుకూడా లేనట్లుచూపించారు. అది తప్పుకదా.

జ: చచ్చేందుకుసీళ్లులేనిబావిలో దూకిందని ఈ హాస్యాన్ని సృష్టించారు.

పెయింటర్ — నెల్లూరు

ప్ర: కీర్తిశేషులు కస్తూరి శివరావుగారు ఎంతోమంది తెలుగు నటీనటులకు అవకాశమిచ్చి ఆదరించినవ్యక్తి. కాని వారి మరణానంతరం కృతజ్ఞతాసూచ కంగా వారింటిదాయలకుగూడా వెళ్లని నటీనటులనంతా ఏమనాలి?

జ: ఎవరైనా తెలుగులోవుంటేనే గౌరవిస్తా రనేందుకు ఉదాహరణం.

పి. రాజయ్య — నెల్లూరు

ప్ర: పద్మశ్రీ భానుమతి యిటీవల నెల్లూ రులో జరిగిన సింహపురి లలితకళా మండలి వార్షికోత్సవ సందర్భమున ప్రసంగిస్తూ "నాకు నచ్చినపాత్ర లున్న చిత్రాలలో నటిస్తాను. నాకు యిష్టములేని పాత్రలను నటించను" అని చెప్పినది — "పల్నాటియుద్ధం" చిత్రములో 'నాగమ్మ' పాత్ర ఆమెకు నచ్చినదేనా? మీఅభిప్రాయము తెలియ చేయండి.

జ: నాగమ్మపాత్రను ఆమె బాగా అర్థం చేసుకునే నటించానన్నది. ఆమె వాద నకుకూడా కాదనలేము.

కె. రామయ్య — అల్లూరు

ప్ర: 'మొనగాళ్లకు మొనగాడు' చిత్రంలో చూపించిన సావిత్రి — రంగారావుల జవాలీ పాటలో సావిత్రి తెలుగు చిత్ర ములో నటించలేదని నా అభిప్రా యము. అది తమిళంలోనిది. దీనికి జోడించి వుండవచ్చు అనుకొంటు న్నాను. మీరేమంటారు?

జ: మీరు వేదాంతకులండీ!

భక్తవత్సలం — సౌత్ మోపూరు

ప్ర: కృష్ణపాండవీయంలో రాజసూయ యాగ ఘట్టంలో శ్రీకృష్ణుడు శిశుపా లుని తప్పులన్నియు లెక్కపెట్టినప్పు డికి వచ్చేంలోని పక్కలన్నియు జరిపో వును. శిశుపాలుని తప్పులెన్ని? పక్క లెన్ని? తప్పులు నూరుఅయితే రాజ సూయానికి తెచ్చిన పక్కలు సరిగా నూరేనా? ఎక్కువ తక్కువ వుండ కూడదా? ఇది లోపముకాదా? ఎవరి లోపము?

జ: ఆయన కృష్ణపరమాత్మ కాబట్టి ముందుగా ఊహించి అన్నిమాత్రమే తీసుకున్నాడేమో!

ఒంగోలు వార్తలు

(4 వ పేజీకొరవ)

కనకరాజు ప్రశ్నతులు హాజరయ్యారు. డి. పి. ఐ. ను, డి. ఇ. ఓ. ను కూడా ప్రిన్సిపాల్‌గారు ప్రత్యేకంగా పిలిపించారు. ఇంతఆర్భాటంగా జరిగింది సమావేశం.

కార్యదర్శిదార్థిని టి. రాఘవాచార్య గారికి జూన్ 1 తేదినుండి అప్పగించాలని తీర్మానించారు. ఇంగ్లీషులెక్చరర్ శ్రీ బృందావనంగారిని ట్యూటరుగా డీ ప్రమోటు చేయాలని ప్రిన్సిపాల్ చేసిన ప్రతిపాదన త్రోసివేయబడింది. రవికుమార్ అనే ఇంగ్లీషులెక్చరర్‌కు ప్రొబేషన్‌పీరియడ్ పొడిగిస్తూ ప్రిన్సిపాల్ చేసిన వుత్తర్వు త్రోసివేస్తూ ప్రొబేషన్ డిక్లేర్ చేశారు. ఇంకా చాలవిషయాలు చర్చకు వచ్చినట్లున్నాయి. గతంలో ఒకఅబ్బాయిని కాలేజీలో చేర్చుకొనేముందు ఆ అబ్బాయిప్రవర్తన బాగు లేదుగనుక, అతనిదగ్గరనుంచి ముందుగా సత్ప్రవర్తననుకోరుతూ లేఖ తీసుకొనిచేర్చుకోకూడదని ప్రిన్సిపాల్ చేసిన వుత్తర్వును బాతరుచేయకుండానే కార్యదర్శి ఆ అబ్బాయికి సీటిచ్చిన పద్ధతికూడా చర్చకువచ్చింది. డాః రామనాథశాస్త్రిని తెలుగుశాఖాధిపతిగా తొలగించి శ్రీ ఎం. వి ఎస్. శర్మగారిని హెడ్‌గా నియమించే విషయంకూడా చర్చకు వచ్చినట్లుంది. మొత్తాంకి కాలేజీవిషయం గొడవగానే వున్నట్లు స్పష్టమౌతున్నది.

ఒంగోలు అభ్యర్థులు

ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గానికి జిల్లాకాంగ్రెస్‌అధ్యక్షులు శ్రీ కొండా నారప రెడ్డిగారే పోటీచేయనున్నారని, ఎం. ఎల్. సి. అయ్యే అవకాశం యివ్వట్లేదని అందువల్లనే పోటీచేస్తారని అంటున్నారు. సంతనూతలపాడు రిజర్వుడుస్థానంనుంచి రాజ్యసభసభ్యుడు శ్రీ బి. సి. కేశవరావు తప్పక పోటీచేస్తారని, నీలం సంజీవరెడ్డి గారి ఆశీర్వాదంకూడా వుండగలదని ఒక ధృవపడనివార్త.

పేర్నమెట్ట దహనం— రూ 65,000 లు నష్టం

ఒంగోలుకు రెండుమైళ్ళ దూరానవున్న పేర్నమెట్ట గత 23 తేది సాయంత్రం అగ్నిప్రమాదానికి గురియైంది. సాయం కాలం 4 గంటలకు ప్రారంభమైన మంట లు రాత్రి 12 గంటలవరకుకూడా చల్లార లేదు. 142 పూరిళ్లు బూడిదైనవి. 65 వేల రూపాయలకుపైగా నష్టం వుంటుందని అంచనా.

అర్బన్‌బ్యాంకు ఎన్నిక

పుదియారం రాఘవయ్యగారి మరణం వలన ఏర్పడినఖాళీఆరునెలలకుగానిప్పుడు భర్తీ చేయబడింది. ఈ ఆలస్యానికి కారణం స్థానిక రాజకీయాలే డైరెక్టర్ పదవికి 23 తేది శ్రీ వేమూరి లక్ష్మణ-శ్రీ కొప్పరపు బ్రహ్మానందంగారల మధ్య పోటీజరిగి, లక్ష్మణగారు ఎన్నికైనారు.

పాలకల్తీకి సంవత్సరం శిక్ష

నయిూపు వెంకటేశ్వర్లు అను వలేటి వారిపాలెం గ్రామస్తుడు అమ్ముతుండిన పాలలో 130 శాతం నీళ్లుకలపబడివున్నట్లు తేలగా, ఫుడ్ఇన్‌స్పెక్టరు శ్రీ కోసూరి రాధాకృష్ణమూర్తిచే కేసు దాఖలుచేయబడి; అడిషనల్ మునిసిపల్ మేజిస్ట్రేటు శ్రీ వై. వి. కుటుంబరావుగారిచే విచారింపబడి, సదరు పాలకల్తీ వ్యాపారికి ఒక సంవత్స రం కఠినశిక్ష, పదిరూపాయల జరిమానా విధిస్తూ; జరిమానా చెల్లించనియెడల అద నంగా మరొకనెల శిక్ష అనుభవించవలసి నట్లు వుత్తరువుచేస్తూ, తీర్పుచెప్పబడింది.

ఈకేసులో ప్రాసిక్యూషన్‌కు శ్రీ ఆర్. ధనుంజయరావు, ముద్దయిపక్షంగా శ్రీ నాగిశెట్టి గంగారావు వాదించారు.

నీళ్లలో పాలుగలిపేసారనడం ఇలాంటిదే గదా!

రాధాకృష్ణమూర్తి బదిలీ

ఆహారపదార్థాల కల్తీనిరోధంలో గణ నీయమైన సేవచేసి, ఒంగోలు పౌరులకు కల్తీలేనిపాలు దొరకుటకు కారకులై, కల్తీ నేరాల నిరోధంలో జరిమానాల రూపేణా రెండేళ్లలో మునిసిపాలిటీకి రూ 20,000 ఆదాయం సంపాదించిన ఫుడ్ఇన్‌స్పెక్టరు శ్రీ కె. రాధాకృష్ణమూర్తిగారు తెనాలికి బదలీ చేయబడినారు. వారిస్థానంలో శ్రీ చిట్టిగుంట అంజనేయులు నియమింపబడి నారు. రాధాకృష్ణమూర్తివలెనే వీరూ కల్తీ నిరోధంలో కీర్తి సంపాదించగలరని ఆశిస్తాము.

శ్రీ రాధాకృష్ణమూర్తిగారికి మునిసి పల్ సిబ్బంది అల్పాహారవిందుతో వీడ్కో లిచ్చింది.

న్యాయవాది మృతి

ఒంగోలు న్యాయవాది శ్రీ వీరగంధం శ్రీరాములుగారు 26 తేది దివంగతులైరి. వారివయస్సు 65 సంవత్సరములు. వారి కుమారుడు ఉత్తరభారతంలో పి అండ్ టి. డిపార్టుమెంటులో చీఫ్ ఇంజనీరుగా వున్నారు.

శ్రీరాములుగారి మరణానికి స్థానిక న్యాయవాదసంఘం విచారాన్ని వ్యక్తం చేస్తూ, వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తు తీర్మానించింది.

కిసాన్ సమ్మేళన్

ఒంగోలు తాలూకా కిసాన్ సమ్మేళనం కార్యకర్తల సమావేశం మేదరమెట్లలో శ్రీ కాట్రగడ్డ పాపయ్యగారి అధ్యక్షతన జరిగింది. తాలూకా సంఘ అధ్యక్షుడుగా శ్రీ రావిపాటి అంకమ్మచౌదరి; వుపాధ్య క్షుడుగ శ్రీ మండువ అదెయ్య; కార్య దర్శులుగ శ్రీ మోపర్తి బలరామయ్య, శ్రీ సూదనగుంట వెంకటేశ్వర్లుగారలు ఎన్నుకో బడినారు.

రాష్ట్రకిసాన్ సమ్మేళనం మహాసభ జూన్‌లో మేదరమెట్లలో జరుపుటకు నిర్ణ యిస్తూ; శ్రీ నాగినేని వెంకయ్య అధ్యక్షుడుగ, శ్రీ మన్నె సీతారామయ్య కార్య దర్శిగ ఒక ఆహ్వానసంఘం ఎన్నుకో బడింది.

చంద్రభవన్
నెల్లూరు



31 సంవత్సరములుగా నెల్లూరులో అందరి మన్ననపొందుతూ యున్న నిలకడగల
కాఫీ భోజన హోటల్

నూజవీడు మునసబు మేజిస్ట్రేటు కోర్టులో

O. S. 173 of 64 E. P. 36 of 66

చిన్నం అంజమ్మ —డిక్రీహోల్డరు

కారంగుల వ. దయ్య వగైరా-జె. డెటర్సు.

ఈ నెంబరు డిక్రీదార్కింద జె. డెటర్సు తాలూకు దిగువ షెడ్యూలుదాఖలా స్థిరాస్తి 14-6-66 తేదీ వ. 11 గం. లగాయతు పైకోర్టువారివలన వేలం వేయబడును.

షెడ్యూలు:- కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా నూజవీడు సబ్‌రిజిష్టరీ యిలాకా చిన్నన్నపేట గ్రామంలో స్థిరాస్తి వివరం: (1) నె 441/2 రు వ ట్టా దాఖలా డి నె 335 రు య 1-00 ట్లు డి. నె 356 రు య 1-25 ట్లు వెరసి య 2-25 ట్లులో పడమరవైపు య 1-75 ట్లు శేరీ మెరక భూమికి హద్దులు: [తూ] సక్కా రాంయ్య మెరకభూమి కొంతవరకు 1 to 5 ప్రతి వాదులు మెరకభూమి కొంత [ద] కాటా శీతయ్య తాలూకు పల్లంభూమి కొంత వరకు దిగువ 2-వ అయిటం కొంత [ప] గవర్నమెంటు హైస్కూలు స్థలం [ఉ] తిరువూరురోడ్డు, పైడుకాలువ కొంతవరకు యీహద్దులమధ్య య 1-75 ట్లు శేరీమెరక భూమి (2) పట్టా నె 237 రు దాఖలా చింతకుంటనీరుపారు బడిన డి. నె 365 రు య 2-50 ట్లు శేరీ పల్లంభూమికి హద్దులు: [తూ] చింతకుంటకట్ట [ద] పోతురాజు రామయ్య తాలూకు పల్లంభూమి [ప] కాట శీతయ్య తాలూకు పల్లంభూమి [ఉ]సక్కా రాశయ్య తాలూకు మెరకభూమి కొంత వరకు పై 1-వ అయిటం భూమి కొంత వరకు యీ హద్దులమధ్య య 2-50 ట్లు శేరీపల్లంభూమి పై 2 అయిటములు కలిపి జెడ్జిమెంటుడెటర్సు 1 to 5 డి.హో. పేర 24-4-59 తేదీన రూ. 2500 లకు వ్రాసిన 2-వ తనఖాదాఖలా గిలిబి వడ్డీ మీద. సర్కారుపాట రూ. 3500 లు.

—వల్లభనేని పూర్ణచంద్రరావుచౌదరి డిక్రీహోల్డరు అడ్వకేటు.

నెర్వోటాల్

నరముల బలహీనత -
- రక్తపుపోటుకు

బంగారము, మంచిముత్యములు మొదలగు విలువగల దివ్యౌషధ ములతో తయారుచేయబడినది. ఎట్టి నర ముల బలహీనతనైనను హరించి, రక్తాని దేహానికి యిచ్చును. నిద్రలేమి, నిస్సత్తువ, మలబద్ధకము, కాళ్లతిమ్మిర్లు,తలతిరుగుట,పాలుమాలిక, కాళ్లు, చేతులు మంటలు, తిమ్మిరులు, చెవిలో ధ్వని, సరిగా నిద్రపట్టకుం డుట, గుండెదడ, రాతునష్టము మొదలగువాని నన్నిటిని నిర్మూ లించి, మంచికాంతిని, మనోల్లాస మును కలిగించుటలో మించిన మందిది వేరొకటి లేదు.

8 డాః సీసా రూ 6-50 న. పై.

ఇండియన్ మెడిసిన్‌హౌస్

విజయవాడ

బ్రాంచీలు: చాపిరెడ్డి - నెల్లూరు.
రాజీవి - గూడూరు.
బజారు వీధి - వాయుమపేట.

జమ్మిగారి **లివర్‌క్యూర్**
పిల్లల లివర్, స్ప్లీన్ వ్యాధులకు



మా డాక్టరు ప్రతినెలా వచ్చెదరు

ప్రదేశం:	తేది:	సమయం; పగలు:	అడ్రసు:
అనంతపురం	2	9 నుండి 12 వరకు	గ్రాండ్ రిటైరింగ్ రూమ్సు, బస్టాండు ఎదురు, బళ్ళారిరోడ్డు, (వివరములకు భవానీ మందులషాపు).
నెల్లూరు	6	9 నుండి 12 వరకు	అజంతా హోటల్, ట్రంకురోడ్డు.
చీరాల	13	9 నుండి 12 వరకు	రాజమహల్ లాడ్జి, రైల్వేస్టేషన్‌వద్ద.
గుంటూరు	14	9 నుండి 12 వరకు	మెడికల్‌స్టోర్సు - కొత్తపేట.
తెనాలి	14	2-30 నుండి సా॥ 5 వరకు కన్యకాపరమేశ్వరి సత్రము.	
విజయవాడ	15	9 నుండి 12 వరకు; 2 నుండి 4½ వరకు	మాడరన్ కేఫ్ - లాడ్జింగు సెక్షన్ - గాంధీనగర్.
రాజమండ్రి	16	9 నుండి 12 వరకు; 2 నుండి 4½ వరకు	ఈశ్వరదాస్ అండ్ కంపెనీ, యిన్నీసుపేట.

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్సు

వివేకనగర్ — ముషీరాబాద్ పోస్టు,
చిక్కడపల్లి - హైదరాబాద్-20. (ఆం. ప్ర.) ఫోన్ : 34061.

కుష్ఠు-బొల్లి

వ్యాధిగ్రస్తులకు చికిత్సలకు దివ్యౌషధము.

రెడ్డి అండ్ కో., (Regd)

H. O.

గోపాలపురం - తూ. గో. జిల్లా.

బ్రాంచి:

ట్రంకురోడ్డు-నెల్లూరు.

వేలాయుదలియార్ వర్కుషాపు ప్రక్కన

ప్రకటన

నెల్లూరుజిల్లా పొదలి తాలూకా రాజా గారిపల్లె గ్రామవాస్తవ్యురాలగు శేటు చెక్కా వెంకటచెన్నయ్యశ్రేష్ఠిగారి భార్య బాలమ్మ అనునేను స్వయముగా వ్రాయించుకొన్న స్టేటుమెంటు:-

నానాల్గవ కుమార్తె అగు చి॥ సౌ॥ రత్నమ్మను బుచ్చిరెడ్డిపాళెం వాస్తవ్యుడగు పొట్టి రాఘవయ్య ద్వితీయ పుత్రుడగు సుబ్బారావుకు యిచ్చి వివాహము చేయ నిశ్చయించుకొన్నాము. ఈ విషయము మా పెద్దల్లుడగు అచ్యుత శ్రీరాములుశ్రేష్ఠి గారితో చెప్పినాను. పై సంబంధమునకు ఒప్పుకొనలేదు. అమ్మాయి మాత్రము సదరు అబ్బాయిని చేసికొన నిశ్చయించి నది. నాతో మా పెద్దల్లుడగు అచ్యుత శ్రీరాములుశ్రేష్ఠిగారు ఈ వివాహము జరిగి నట్లయితే నీయొక్క ఆస్తినంతయు నాస్వాధీ నము చేసికొంటానని బెదరించియున్నాడు. నేను చాలాదఫాలుగా అల్లుడుగనుక వారి యింట్లోనే అప్పుడప్పుడు నిద్రించు చూ వుంటూవుండినాను. నేను నిషానిరాలును గనుక నాకు తెలియకుండా నిద్రలో నా వ్రేలిముద్రలు వేయించుకొన్నట్లు నాకు అనుమానంగావున్నది. గాన నాతరువాత చని పోయినది మొదలుకొని నాకు తెలియ కుండా నా వ్రేలిముద్రలతో నా వారక్కు అనుభవములుగల చిరచరాస్తులకు సంబం ధించిన స్టాంపులుగాని రిజిష్టర్లుగాని రసీ దులుగాని యేవస్తు పోతీలుగా నిర్ణయించ బడునుగనుక అట్లు యెవ్వరుగాని చేసి యున్నయెడలన్నూ యికచేయదలచు కొన్నయెడలన్నూ అవి చెల్లనేరవని ఇందు మూలకముగా తెలియచేయడమైనది.

ఇట్లు,

—చక్కా బాలమ్మ,

శ్రీ కస్తూరిదేవి పారిశ్రామిక విద్యాలయము - నెల్లూరు

జూలై 2 తేదిన తిరుగా విద్యాలయము తెరువబడును. బయట స్కూళ్ళలో కాలేజీ లలో విద్య నభ్యసించువారి కొరకుగా ప్రత్యేక హాస్టలు ప్రారంభింపబడును. టైలరింగ్ అండ్ యెంబ్రాయిడరీ-చేనేత S.S L.C. పరీక్షకు ప్రైవేటుగా కూర్చొ నుటకు శిక్షణ మొదలైనవికాక 5 తరగతి వరకూ యెలిమెంటరీ పాఠశాల 13-6-66 తేదిన తెరువబడును. విద్య నభ్యసించు కాలమందే ధనార్జన చేయులాగున లఘు పరిశ్రమల శాఖగూడ ప్రారంభించబడును. విద్యాలయం ఆఫీసు సా॥ 5 గం॥ నుండి రా॥ 7 గం॥ వరకు ప్రతిదినం తెరచి యుండును. ప్రవేశ దరఖాస్తులు సూపరిం టెండెంటుగారికి మే నెల 25 తేది లోగా చేరవలెను.

పొణకా వసుంధర,

సూపరింటెండెంటు.

పసిబిడ్డలు -

- కామెర్లు

భయపడవలసినలేదు

జనవాణి

'జమీన్‌రైతు'పై ఒక విమర్శ

గత సంవత్సరం నుండి 'జమీన్ రైతు'ను మేము చదువుతున్నాం. ఈ సంవత్సర కాలంలో మేము గ్రహించిందేమి టంటే-మీపత్రిక కాంగ్రెస్‌లోని ముఠా తగాదాలనుగూర్చి, గూడుపుఠానీలను గురించి అక్కసు వెళ్ళబోస్తున్నదని. ఎప్పుడు చూసినా జిల్లారాజకీయాలనే పేరుతో కాంగ్రెస్ ముఠాతగాదాలనుగూర్చి వ్రాయడమేగాని ప్రజాసమస్యలనుగూర్చి, సమాజ విజ్ఞాన విషయాలనుగూర్చి అరుదుగానైనా వ్రాయడంలేదు. ఎ. సి.-నాయుడుగారలమధ్య ముఠా కీచులాటలేనా మీ పత్రికకు ఆహారం?

ఒంగోలు — జి. కోటీశ్వరరావు

☘

మాసమాధానం:

కోటీశ్వరరావుగారు కాస్త మౌలిక మైన విషయాన్నే లేవదీశారు. దీనికి మేము కొంచెం సుదీర్ఘమైన సమాధానమే యివ్వవలసివుంది. నిజమే, రాజకీయాలతో, ముఠాతగాదాలతో మనకాలం వృధా అయిపోతున్నది. ప్రజాసమస్యలు, అవసరాలు, యింకా యితర అనేక సామాజిక విషయాలనుగూర్చి మనం ఆలోచించవల్సినంతగా ఆలోచించడంలేదు. ఇటువంటిదశలో పత్రికలను నిందించి లాభమేముంది? ప్రజలకు కావల్సింది అవే అయినప్పుడు పత్రికలు అందించేదికూడా అవే గదా! అందుకే వొక ప్రముఖ పత్రికా సంపాదకుడు వ్యంగ్యంగా అన్నాడు- "There are many definitions of news. But in practice, news is apt to be what an editor thinks his readers will be interested in, out of all that is going on." మనదేశ పరిస్థితికూడా దాదాపు అట్లనేవుంది. ఈమధ్యనే Nissim Ezekiel అనే రచయిత వొక పుస్తకాన్ని వెలువరించారు; Writing in India-అని అవుస్తకంపేరు. అందులో డి. జి. నడ్కర్ణి అనే ఆయన రాజకీయాలకే అంకితమైపోయిన మన భారతీయ పత్రికలనుగూర్చి తీవ్రమైన ఆరోపణలే చేశాడు. ఆయన మాటల్ని కొంచెం చెవియొగ్గి వినండి:-

The Indian press has an almost exclusive interest in politics. To what extent is this preoccupation a reflection of public interest? Is it imposed on readers by newspapers because of their own deficiencies in non-political fields?... SeanO'casey's death signified nothing to most of our papers! Is it because of a sub-editor's ignorance or because, in his scale of priorities sean O'casey's death is not 'newsworthy'?- అని ఆయన తీవ్రంగా ప్రశ్నిస్తున్నాడు. సారస్వత-సాంఘిక సమస్యా విషయాలపై మన పత్రికలు మరీ చిన్నచూపు చూస్తూ కేవలం రాజకీయాలతో, మంత్రుల, నాయకుల పూకదంపుడు ఉపన్యాస ప్రకటనలతో పేజీలు నింపుతున్నారని ఆరోపించారు.

ఇక అంతర్జాతీయంగాకూడా మనం నివసించే ఆసియాఖండం విషయాలపై భారతీయ పత్రికలు చాలా కొద్దిగామాత్రమే వ్రాస్తున్నవని దాణుక్యసేన్ అనే రచయిత 'Asian news in the Indian press' అనే పుస్తకంలో వర్ణించారు.

ఇవన్నీ అటుంచి-జిల్లావార్తలు, చిన్న పత్రికలు సంబంధించికూడా మన పత్రికలు కేవలం రోజువారీ రాజకీయాలుగురించి తప్ప ప్రధానంగా వేధించే మిజోలు, నాగా సమస్యల గురించిగాని, పంజాబీసుబా విషయాలగురించిగాని, రక్షణ విషయాలమీద గాని, యింకా అనేకానేక తీక్షణ సమస్యల గురించి పాఠకులకు సదవగాహన కల్గించే విపులమైన వ్యాసాలు (Investigative articles) వ్రాయడమేలేదని శ్రీ చంచల్ సర్కార్‌వంటి ఖావుకులే ప్రశ్నిస్తున్నారు.

ఇట్లా ప్రధానంగా మన దేశస్థాయి పత్రికలమీదనే యిట్లాంటి తీవ్రమైన ఆరోపణలు వినబడుతున్నప్పుడు మీరు మామీద విరుచుకబడిలాభమేమిటి? ప్రజలమానసిక స్థాయే అట్లావుంటున్నప్పుడు పత్రికా రచనలో సైతంకొంత విప్లవాత్మకమైనమార్పులు రావడానికి కొంతకాలం పడ్తుందేమొ. జమీన్‌రైతు ప్రధానంగా జిల్లా స్థాయివార్తా వారపత్రిక. జిల్లా విషయాలను, సమస్యలను, విశేషాలను సమగ్రంగానే శక్తికి తగినట్లుగానే అందించ గలుగుతున్నాము. అందించవల్సినంతగా అందిస్తున్నా మా అంటే అది వేరేప్రశ్న. రైతులోకమనీ, లోకవృత్తమనీ, వారంవారమనీ, పల్లెలనీ, సినిమాలనీ, గ్రంథసమీక్ష అనీ, పద్యాలు-గేయాలనీ, కూనిరాగాలనీ, ఆవనీ, యివనీ యెన్నో శీర్షికలక్రింద జిల్లావిషయాలే గాకుండా యెన్నో విషయాలు ప్రచురిస్తున్నాము. అవన్నీ యిప్పుడు మీరు చెప్పే అందరూ చదువుతున్నారా? అంతదాక ఎందుకు అసలు మీరు చదువుతున్నారా? చదువుతుంటే వాటినిగూర్చి మీతీర్పేమిటో చెప్పరే!

ఉదాహరణకు నెల్లూరుజిల్లా పారిశ్రామిక రంగంలో ముఖ్యమైనది 'మైకా రంగం'. ఆమైకాగురించి యీ రెండు దశాబ్దాల్లో మేమెన్నో వ్యాసాలు వ్రాశాం, యెన్నోవిషయాలు వెల్లడించాం, అవంతా ఎందరు చదివారు, చదివి యేంచేశారు? ఈనాడు మైకానుగురించి తెలుగులో ఎక్కడైనా విమర్శాత్మకమైనా సారస్వత మున్నదంటే అది జమీన్‌రైతు సంపుటాల్లోనే మీకు లభిస్తుంది. అయినా యేమి ప్రయోజనం? అట్లనే గతసంవత్సరం నెల్లూరుథర్మల్ స్టేషన్ ప్రారంభసందర్భంగా ఎలక్ట్రిసిటీని గురించి ఒక ప్రత్యేకఅనుబంధమే investigative reports లాసహా ప్రచురించాం. ఎందరు చదివారు? విద్యానుబంధంకూడా ప్రచురించాం. ఎందరు ఆకృషిని గమనించారు? ఇవన్నీ వందలు వేలసంఖ్యలో పాఠకులు చదివి ఆనందించినా ఆనందించకపోయినా మేమొక సంప్రదాయంగా యీ మార్గాన నడుస్తున్నాం. ఎవరో వొకరిద్దరు వ్యక్తుల మానసిక వికాసానికి, అంతరంగికమైన ఆరోగ్యకర పరిణామానికి యిలాంటి శీర్షికలు తోడ్పడకపోవనే నమ్మకంతోనే నిర్వహిస్తున్నాం. జమీన్‌రైతు కంఠధ్వని గుర్తుపట్టి, మేము చేసే యీ చిన్నపిలుపు యే వొక్కరు విన్నా అదే సంతృప్తి-అనే నమ్మకందాలు. అంతదాకా ఎందుకు-ఈ శీర్షికలన్నీ యెందుకయ్యా, జిల్లా రాజకీయాలెట్లా వున్నాయో వ్రాయకుండా? -అనే పిర్యాదుతో మమ్మల్ని నిత్యమూ ప్రశ్నించే పాఠకులు వందలున్నారంటే మీరునమ్ముతారా?

ఇంతెందుకు, వొక చిన్న వుదాహరణ చెప్పిముగిస్తాం-. ఈమధ్య జిల్లాకాంగ్రెస్ రాజకీయాలు తారుమారైన పిదప తాలూకాలకు వరుసగా జరిగిన లోకల్ లైబ్రరీ అథారిటీ ఎన్నికలప్పుడు ప్రతిదఫాకూడా మా కార్యాలయానికి డజన్లకొద్దీ ఫోన్ పిలుపులు వచ్చేవి ఎన్నికఫలితం యేమైందని? ఈ కొనకస్పాం లైబ్రరీ ఎన్నికలపైనే కిరికెందుకింత శ్రద్ధవుండాలో మాకినాటికీ అర్థం కాలేదు. ప్రజాజీవితం నానాటికీ యిట్లా రాజకీయరొచ్చుపై పోతూవుంటే పత్రికలు రాజకీయదూరమైన రచనలు చేయడం యిప్పట్లో సాధ్యమా? చేసినరచన సంస్కార పూర్వకంగా వుందా లేక సంస్కార దూరంగావుందా అనే కోణంలో చూడండి. ఆమీదటచెప్పండి.

—సం. జ. రై.

— —

కూనిరాగాలు

(4-వ పేజి తరువాయి)

మనం భరించాలి. కాని కరెంటుబిల్లులు నెలనెలా మీర్లు కరెక్టుగా చూస్తున్నారా? ఒకనెలలో 20 తేదినవచ్చి రీడింగ్‌చూస్తే ఇంకోనెలలో 30 తేది వచ్చికదా చూస్తున్నారు. అంటే నెలావదిరోజులకుగాను వాడిన కరెంటును నెలకుగా లెక్కవేసి కోటాకంటే ఎక్కువవున్నదానికి డబుల్ చార్జివేసి జనంమీద రుక్కుతుండడంవల్ల ఎందరు జోరులేనివాళ్లు ఎన్నిబిల్లాలుగా ఈ రకంగా యెక్కువమొత్తాలను ప్రభుత్వ ఖజానాకు చెల్లించుకొంటున్నారు? ఉదాహరణకు ఒకాయనకు నెలకు నిర్ణయించిన కరెంటుకోటా 30 యూనిట్లనుకొందాం-గతనెల 20 తేది రీడింగ్‌చూసిపోయి ఈ నెల 30 తేదివచ్చి రీడింగ్‌తీసుకొని బిల్లు తయారుచేస్తే 40 యూనిట్లకరెంటు అయిందని అనుకొందాం. నిర్ణయించినకోటా కంటే 10 యూనిట్లకరెంటు యెక్కువ వాడావుగనుక ఆ పదియూనిట్లకరెంటుకు రెండింతలు చెల్లించాలని బిల్లు చెప్తుంది. కాని, ఆ అమాయకుని వాదం వింటారా? "అయ్యా, నాకు ప్రభుత్వంవారు నెలకు 30 యూనిట్లకోటా నిర్ణయించింది వాస్తవమే. కాని మీరు గతమాసం 20 తేది వచ్చి రీడింగ్‌చూసిపోతే, ఈమాసం 30 తేది వచ్చారుగనుక 40 యూనిట్లు వాడినట్లు రీడింగ్ చూపిందిగాని 20 తేదినాడే వచ్చిచూస్తే 30 యూనిట్లు వాడినట్లేగదా వుండేది. ఇప్పుడు నెలావదిరోజుల వాడకాన్ని నెలకే బిల్లుచేస్తున్నారుగనుక కోటాకుమించిందని డబుల్ చార్జీచెల్లించుకో వలసి వస్తున్నది. అట్లాగాకుండా సరిగ్గా నెలరోజులకేవచ్చి రీడింగు తీసుకొంటే నేను యెక్కువ కట్టవుండాల్సిన పనిలేదు గదా! అంతకుముందు ప్రతి మెయిన్‌దగ్గర వొకకార్డుపెట్టి రీడింగ్ చూసిన తేదీ వివరాలు వగైరాలు వ్రాస్తుండేవారు. ఇప్పుడదీ తీసేసారు. ఏంటీ అలంధరలు. మీరుచేసే అలంధరలకు అర్పుకోవలసింది మేమా?-అని. ఆయనవాదన. ఈ వాదన యెంత సబబుగా వుందోచూడండి. ఈ మాత్రం తెలివున్నవాళ్లు ఎంతమంది వుంటారు? ఎందరమాయకులు యిట్లనే కట్టేసుకోవడంలేదు? ఇంకా ఎందరో అబండులు అసలు రీడింగునే వెనక్కు త్రిప్పించే యేర్పాట్లుచేసుకొని డబుల్ చార్జీలు తప్పించుకోవడంలేదు! అందుకే "చేసుకున్నవారికి చేసుకొన్నంత మహదేవ" అన్నారు. ఎలక్ట్రిసిటీ ఆకౌంట్సుశాఖవారు దీనికిచ్చే సమాధానమేమిటోమరి? అయినా మన వెర్రిగాని మన ప్రభుత్వ శాఖలకు సమాధానమిచ్చుకునే అలవాటు అసలువున్నదా? అని.

— —

పంచాంగం

మృగశిరకార్తె

జూన్‌నెల 8 తేదీ బుధవారం పగలు గం. 9-20 ని. లకు మృగశిరకార్తె ప్రవేశం, కటకజలరాశి.

ముహూర్తములు

జూన్‌నెల 5, 8, 9, 10 తేదీలు ముహూర్తదినములు.

జూన్‌నెల తిథులు

4 శని	కృపాద్యమి	మ. 12-05గం.వ	
5 ఆది	విదియ	మ. 12-23	,,
6 సోమ	తదియ	మ. 1-07	,,
7 మంగళ	చవితి	మ. 2-15	,,
8 బుధ	పంచమి	మ. 3-42	,,
9 గురు	షష్ఠి	సా. 5-23	,,
10 శుక్ర	సప్తమి	రా. 7-41	,,

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

— —

కొడవలూరు గ్రామ పంచాయతీ

టెండరు నోటీసు

ఈ దిగువ వుదహరింపబడిన పంచాయతీ పనులకు సీలు వేయబడిన టెండర్లు 14-6-66 తేది సాయంత్రం 4 గంటల వరకు పంచాయతీ ఆఫీసులో యెగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే తీసుకొనబడును. అదేరోజున సాయంత్రము 4-30 గంటలకు సదరు టెండర్లు హాజరైన టెండర్లదారుల సమక్షములో తెరువబడును. ప్రతి టెండరుదారు సముదుపరచిన డిపాజిట్టును ఆఫీసులో చెల్లించి రసీదుపొంది టెండరుకు జతపరచవలెను. ఇతర విషయములు పంచాయతీ ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

పనివివరము	యెస్టిమేటు మొత్తము	కట్టవలసిన డిపాజిటు
(1) V. M. గారి జండావీధిలో రేడియో రూము కట్టుట.	రు. 1600-00	రు. 80-00
(2) యానాదిసంఘంలో రేడియోరూముకట్టుట	రు. 1600-00	రు. 80-00
(3) హరిజనవాడలో రేడియోరూము కట్టుట	రు. 1600-00	రు. 80-00
(4) యానాది సంఘములో తూర్పువైపున రోడ్డు రిపేరు చేయుట	రు. 1200-00	రు. 60-00
(5) యానాది సంఘంలో పడమరవైపున రోడ్డు రిపేరు చేయుట	రు. 1700-00	రు. 85-00
(6) 4-వ వార్డులో బావికి ప్లాట్‌ఫారం మరియు రిపేరు చేయుట	రు. 600-00	రు. 30-00
(7) పిరముప్పిలివారివీధిలో కావమ్మగుడి వరకు మెటలింగు చేయుట	రు. 1350-00	రు. 70-00
(8) యిరుకలసాలెంలో కొడవలూరు - పూసూరు రోడ్డును కలుపుతూ రోడ్డును మెటలింగు చేయుట	రు. 800-00	రు. 40-00

—యం. వెంకటేశ్వర్లు,

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు - కొడవలూరు.

జిల్లాలో అగ్నిప్రమాదాలు

(ప్ర. వ పేజీతరువ)

అధికభాగం దిన్నరైతులవి. మహారు 30 ఇండ్లు పేదలవిగావుంటాయి. 91 ఆవు, 40 దొడ్డామూలు, 25 బాడిదదిబ్బలు, 13 గడ్డివామములు, 15 వుట్ల ధాన్యం కాలిపాయ్యాయి. ఒక ఆవు, రెండుదూడలు చచ్చాయి. నెల్లారు అగ్నిమాపకదళం వారుపోయి ఆర్పారు. వారి అంచనాప్రకారము మొత్తం నష్టం రూ 46,650 లు. కాని అనధికారుల అంచనాప్రకారం ఈ నష్టం రూ 75,000 లకు తక్కువ వుండదని అంటున్నారు. కాలిపోయిన వాటిలో రైతులవి యిక్కువఇండ్లు కావడం వల్ల ఇంతయిక్కువగా నష్టం సంభవించడానికి కారణమనిచెప్తున్నారు. కరెన్సీ కూడా కొంతకాలిపోయిందని చెప్తున్నారు. అగ్నిమాపకదళం రిపోర్టులో అదిలేదు.

కలెక్టరు, ఎస్. పి. వగైరా అధికారులు, శ్రీ దొడ్లనుబ్బారెడ్డి ప్రభృత అనధికారులు వెంటనే అగ్రామంపోయి, బాధితులను పరామర్శించి, సహాయక కార్యక్రమాల విషయంలో శ్రద్ధవహిస్తున్నారు. శ్రీ దొడ్ల చెంచురామారెడ్డి వగైరాలు ప్రతి బాధితకుటుంబానికి ఇంటిసామాను, గుడ్డలు సరవరాచేస్తున్నారు.

నాజరుసాహెబుపల్లె

దర్శితాలూకా నాజరుసాహెబుపల్లెలోని హరిజన, క్రిస్టియన్‌పాళెంలు అగ్నిప్రమాదానికి గురైనవి. 78 ఇండ్లు కాలిపోయినవి. నష్టం 50 వేలుంటుందని అంచనా. తాసిల్దారు శ్రీ బాదర్, సమితి అధ్యక్షుడు శ్రీ రావిపాటి మహానంద నష్టపడినవారిని పూరడించడంలో, తాత్కాలిక సహాయం అందించడంలో నిమగ్నులైనారు. జరిగిన నష్టాన్నిగూర్చి పూర్తివివరాలతో శ్రీమహానంద కలెక్టరుకు ఒక నివేదిక పంపారు.

శివరాంపురం

దర్శితాలూకా శివరాంపురంలో 47 ఇండ్లు బూడిదై, 15 వేలు నష్టం సంభవించినట్లు మా ఒంగోలు విలేఖరి తెలియజేస్తున్నాడు. ఒంగోలు అగ్నిమాపకదళం వారుపోయి మంటలనార్పివచ్చారట.

పాలేటిపాడు

కందుకూరుతాలూకా పాలేటిపాడులో గత 27 తేది 6 పూరిళ్లు కాలిపోయి, నాలుగువేలరూపాయల నష్టం సంభవించినట్లు, ఒంగోలు పైర్‌ఇంజన్ మంటలనార్పినట్లు మా ఒంగోలు విలేఖరి తెలిపాడు.

ముత్తుకూరు

నెల్లారుతాలూకా ముత్తుకూరులో శ్రీ కె. శివరామరెడ్డికిచెందిన పశువులకొట్టం, గడ్డివామి వరుసురామప్రీతిగైనవి. ఒక ఆవు, దూడ చనిపోయినవి. నష్టం మూడు వేలట.

చేజర్ల నష్టం 81 వేలు!

30 తేది అత్మకూరుతాలూకా చేజర్లలో అగ్నిప్రమాదం సంభవించింది. 54 ఇళ్ళు, 19 దొడ్డాలు, 11 గడ్డివాములు, 15 వుట్ల ధాన్యం దహనమైపోయాయి. గూడూరు అగ్నిమాపకదళంవారి అంచనాప్రకారం నష్టం రూ 81,700 లు. ఇక అనధికారికంగా, వాస్తవికంగాచూస్తే నష్టంఇంకెంతో యెక్కువవుంటుంది. బొయ్యిలోని నివ్వరవ్వే ఇంతటి విలయానికి కారణమైనదట. నర్‌వంద్ శ్రీ బి. కీరసాగరరెడ్డి అగ్నిమాపకదళాన్ని రప్పించడంలో, బాధితులకు తాత్కాలికసహాయాన్ని అందించడంలో ఎక్కువ కృషిజేశారు.

గుంతచెన్నంపల్లె

కనిగిరితాలూకా గుంతచెన్నంపల్లెలో గత 22 తేది 35 ఇండ్లు కాలిపాయ్యాయి. ధాన్యము, పశుగ్రాసము, పశువులు, మేకలు నష్టమైపోయినవి. స్కూలుకూడా కాలిపోయింది. పిల్లల వుస్తకాలు, పలకలు శేషంశేకుండా పోయినవి. అందరూ పేదవారు. ఆల్లాడుతున్నారు. ప్రభుత్వం తగిన విధంగా వెంటనే సహాయపడవలెను. జరిగిన నష్టాన్నిగూర్చి సర్‌వంద్ శ్రీ తోట చిన్నపెద్దయ్య అధికార్లకు తెలియజేశారు.

చెన్నారెడ్డిపల్లె

పొదిలితాలూకా చెన్నారెడ్డిపల్లెలో 26 తేది సాయంత్రం కుందురు చిన్నకాశయ్య ఇంటితో ప్రారంభమైన మంటలు 90 ఇండ్లను దగ్ధం చేసేశాయి. ఇందులో 60 ఇండ్లు హరిజనులవి. అందరూ చెట్టుకింద చేరి విలపిస్తున్నారు. ప్రభుత్వం ఎక్కువగా సహాయపడాలె.

ఇతరదోట్లు

గోవూరుతాలూకా సాల్టుఇన్కవల్లి, వద్మనాభునినత్రం; ఈదూరులోకూడా అగ్నిప్రమాదాలు సంభవించినట్లు వర్తమానం వచ్చింది. నెల్లారు అగ్నిమాపకదళం పోలేకపోయింది. వివరాలు తెలియలేదు.

— —



(ప్ర వ పేజీ తరువ)

170 గ్రామాలలో 60 గ్రామాలకుమాత్రం సమాచారం పూర్తిఅయినట్లు, యింకా 110 గ్రామాలు నిర్వలోవున్నట్లు తెలిసింది. సమాచారం సమయంలో కలెక్టరుగారు గ్రామాధికార్లను, రివిన్యూ అధికార్లను దాల గడునుగా మాట్లాడినట్లు అలజడిగా వుందినది, తనక్రింది తాబేదార్లను కలెక్టరుగారు మర్యాదగా చూడకుంటే ఇంకెవరు చూస్తారు?

ఈ సంవత్సరం తాలూకాలో పావలా పంటకూడాలేదు. రైతుల నిత్యజీవితమే గడ్డుగావున్నది. ప్రక్కనున్న సత్యవీడు, కాళహస్తి తాలూకాలలో ప్రభుత్వం పూర్తిగా శిస్తురెమిషన్‌ఇచ్చింది. కాని అంతకంటే దుస్థితిలోవున్న సూళ్లూరుపేట తాలూకాను మాత్రం దయచూపలేక పోయింది. భూమిశిస్తులుకాని, లోన్లుకాని మొత్తం ఖమారు 9 లక్షల రూపాయలు వసూలు చేసినట్లు తెలుస్తున్నది. అధికార్లు ఎంత నిర్దాక్షిణ్యంగా, నిర్బంధ పద్ధతులను ప్రయోగించకుంటే, ఇన్నిలక్షలు యెట్లా వసూలైవుంటాయో అదేమునకే తెలియాల.

రివిన్యూ అధికార్లు ఇంత కఠినంగా ఎప్పుడూ వ్యవహరించలేదు. ఇప్పుడైనా తాలూకానుకరవుప్రాంతంగా పరిగణించి, ప్రజలకు పనులు కల్పించి, వస్తులు లేకుండా చూడడం ధర్మం.

' ' '

నమితి సిద్ధోను నిధిలో రెండుమూడు వేలు వెలితివడిందని వినికిడి. గుమాస్తా శలవుకుకూడా ఇదే కారణమని వదంతి. ఇందులో నిజమేమైనా వుందా?

—మా. సూ. వి.

సర్వేపల్లి టెలిఫోన్

సర్వేపల్లిలో టెలిఫోన్ పబ్లిక్ కాల్ ఆఫీసుకు, టెలిగ్రాఫ్ సబ్ డివిజన్ ఆఫీసరు శ్రీ జయరామారావుగారు గత 29తేది ప్రారంభోత్సవం జరిపారు. ఈ పి.సి.ఓ. నెల్లారు టెలిఫోన్ ఎక్సేంజికి కలువబడింది. సర్వేపల్లి ముఖ్యమైన గ్రామం. పిర్కాకేంద్రం. రైస్‌మిస్తులు, వియ్యం వ్యాపారం ఎక్కువగాగల గ్రామం. అనలు టెలిఫోన్ ఎక్సేంజి నెలకొల్పదగినగ్రామం. అదీ త్వరలోనే రావచ్చు. ఈలోగా పి.సి.ఓ. ద్వారానైనా ఆ గ్రామానికి టెలిఫోన్ సౌకర్యం కలుగడం హర్షణీయం.

శ్రీ జయరామారావుగారు టెలిఫోన్ విస్తరణలో చాల శ్రద్ధానక్తులు ప్రదర్శిస్తున్నారు. టెలిఫోన్ ఎక్సేంజిలకంటే, పి. సి. ఓ. లు పెట్టుకోవడం సులభం. అనలు గ్రామాలలో వ్యక్తుల ఇండ్లలో ఫోనులు వుండడంకంటే, పి. సి. ఓ. వుంటే గ్రామానికంతా వుపయోగం. పి. సి. ఓ. పెట్టుకోవాలంటే అర్జు తక్కువకాబట్టి, అది మందారుకావడం సులభం. టెలిఫోన్ ఎక్సేంజిలున్న పరిసర గ్రామాలవారు పి. సి. ఓ. లకు ప్రయత్నించుకుందురు గాక.

చెన్నూరులో వర్ధంతి

గోవూరుతాలూకా చెన్నూరు నుండి తవ్వ, జవహరిలాల్ నెహ్రూ వర్ధంతి జరిగినట్లు ఒక్కపల్లెనుండీ వార్తరాలేదు. పల్లెపిసి, నెల్లారుంతటివట్టణంలోకూడా 27 తేది నెహ్రూను వంన్మరించలేదు. అధ్యక్షుడు వుల్లోశేకపోయినా, తిల్లాకాంగ్రెస్ అధ్యర్యాన వర్ధంతినభ జరగవలసింది గదా! ఆతని అవ్యాజే నవభారతనిర్మాతను విన్మరించిందా?

చెన్నూరు యువజనమండలి అధ్వర్యంలో, శ్రీ ఆర్. అనంతవద్మనాభరావు అధ్యక్షతన నెహ్రూవర్ధంతిసభ జరిగి ది. శ్రీయుతులు ఎన్ కె పెద్దాఁ, ఆర్. రామానుజశర్మగారలు వుపన్యసించారు.

శ్రీ అనంతవద్మనాభరావు శ్రద్ధాంజలి అతువద్యాలనుండి మద్దుకొకటి—

ఓ మహానియ! జాతిహితోక్తులు
నేర్పిన నాయకాగ్రణీ!
నీమధురామృతోక్తులను నెన్నడు
నేమఱఁబోముమేము నీ
నామ మహత్వమేమొ ప్రజనాడును
నేడు నమైక్యభావనా
రామమునం జరించు వరరాజులు
భీతిలవూజ్య నెహ్రూజీ!

కార్యదర్శి శ్రీ కె. వెంకటేశ్వర్లు వందననమర్పణం గావించారు. —ఒ. వి.

అంబేత్కర్ జయంతి

భారత రాజ్యాంగ రచయితలలో ఒకరైన డాక్టర్ వి. ఆర్. అంబేత్కర్ 75 వ జయంతినభ నరుకూరులో స్టూడెంట్సు యూనియన్‌వారిచే ప్రేమగౌరవాలతో జరుపబడింది. జిల్లా హరిజన సేవానంమ కార్యదర్శి శ్రీ వీనుగ వట్టాభిరామరెడ్డి గారు అధ్యక్షత వహించారు. తానన నభ్యుడు స్వర్ణవేమయ్య, ఎండ్లూరు తిరువెంగళయ్య ప్రభృతులు వుపన్యసించారు. కార్యదర్శి శ్రీ బాలకృష్ణయ్య ధన్యవాదములు చెప్పారు. శ్రీ ఎం. శ్రీనివాసనంగీతకచ్చేరి, తిరువెంగళయ్య విందు జరిగింది.

' ' '

గూడూరులోకూడా భారీఎత్తున అంబేత్కర్ జయంతి జరుపబడింది. శ్రీ ఇస్కా రామయ్యగారు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు అవుల గోపాలకృష్ణమూర్తి, ఎండ్లూరి, సిద్దయ్యనాయుడు, వాకాటి రమణారెడ్డి, రాయప్ప, నబ్బాస్వామి, నాగులు, వెంకటయ్య, మోహనదాసు, చెంగయ్య; శ్రీమతి శివరాజ్ మీనాంబాళ్ గారలు వుపన్యసించారు. ఆనందర్భంలో హరిజనులకు అత్యంత అవ్యుడైన శ్రీ వీనుగ వట్టాభిరామరెడ్డి సన్మానింప బడినారు. జయంతి నంమాధ్యక్షుడు శ్రీ పి. ఆదిశేషయ్య ప్రశంసావాక్యాలు పటుకగా, బీదరు శ్రీ కాంతయ్య వందనాక్షరాలు పదివారు. —ఒ. వి.

కలికవాయి చిలివేంద్ర

కలికవాయి బ్రతుగుంట రోడ్డువద్ద అనాదిగా వుంటు డిన చలివేంద్ర ఈ సంవత్సరం అవ్యవస్థమైంది. ఎండాకాలం మందిసీళ్ళకు ప్రజలు పడుతున్న బాధ భగవంతుడికే ఎరుక. ఇది తిల్లావరిపత్తు, పి. డబ్ల్యు. డి. కిందలో ఎవరి నిధులతో నడుస్తుందో, వారు వెంటనే మంజూరుచేసి, దీన్ని పునరుద్ధరించవలసిందిగా కోరుతున్నాము. —సి. నరసింహారావు

— —

వేద సంస్కృత కళాశాల - నెల్లూరు

నెల్లూరు వేదసంస్కృత కళాశాల యందు సాహిత్య వ్యాకరణ శిరోమణులకు A&B Vidwan కోర్సులకు entrance O. S. S. L. C. (సంస్కృతాంధ్రములలో మాత్రము పాస్‌అయిన దాలము.) S. S. L. C., Matriculation or equivalent పరీక్షలలో పాస్‌అయిన వారికి ప్రవేశమివ్వబడును. దరఖాస్తు ఫారము, నియమావళిని వంపుటకు M. O. ద్వారా రు. 2/- లను రు. 0-25 పైసల కవరును పెన్సిపాల్‌గారికి వంపుకొనవలయును. దరఖాస్తులు 20-6-66 తేది లోపల చేరవలెను.

1965-66-వ సంవత్సరంనందు ఈ కళాశాల యందు 90 మంది విద్యార్థులలో 60 మందికి రూ. 60/- P. M. వ్యకారము వ్యవస్థమువారు స్కాలర్‌షిప్స్‌లు మంజూరుచేసియున్నారు.

Udali Subbaramasastry, M. A.
Principal.
Veda & Sanskrit College,
NELLORE.

నెల్లూరు ప్రిన్సిపల్ మునిసిఫ్ మేజస్ట్రేటువారి కోర్టులో

E. P. 35 of 66 O. S. 62 of 56

నెల్లూరు మున్సిపల్ కౌన్సిల్ — పిటీషనరు

1. చివుకుల పార్వతమ్మ వగైరా

—రెస్పాండెంట్లు.

ఈ డిక్రీ బాకీగా నెల్లూరు నుబేదారుపేటలోని 15-వ వార్డు డోరు నె 84 రుగల 10 అంకణముల మిద్దె, 6 అంకణ అంకణముల పైమిద్దె, 6 అంకణముల ఖాళీస్థలముగల యింటిని 4-7-66 తేది సైకోర్డువద్ద వేలం వేయబడును. ఆరంభపాట రూ. 14000 లు. డిక్రీదారు విలువ రూ. 10000 లు.

—మేనకూరు మోహనరామారెడ్డి.
పిటీషనరు అడ్వకేటు.

కందుకూరు మునిసిఫ్ మెజస్ట్రేటువారి కోర్టులో

E. P. No. 23 of 1656

Kanigiri S. C. 489 of 59

తోకల కోటయ్య —వాది (డి. హో.)

చందు ఓబయ్య —ప్రతివాది (కౌ. డి.)

ఈనెంబరున జప్తీకాండినట్టి ప్రతివాది ఖాకు ఇందుక్రింద వివరించబడిన షెడ్యూలు దాలా స్థిరాస్తి పై కోర్టువారియిదుల 13-6-66 తేదీ బహిరంగంగా వేలంవేయబడును.నవరు స్థిరాస్తిని కొనదలచినవారు అదినం పాటలు పెట్టుకొనవచ్చును.

షెడ్యూలు:- నెల్లూరు రి. డి. యిలాకా కందుకూరు న. డి. లో చేరిన పెదమోపాడు గ్రామములో నె 1515 రు వల్లా దాళా మాగాణి నర్వే నె 644 రు య 1-92 శెంట్లలో వ్యష్టిన య 0-40 ట్టుకు హద్దులు:- [తూ] వాక [ద] యన మల నాగయ్య తూమి [ప] తన్నీరు సుబ్బయ్య, ఆ కోటమ్మదూదిన్ని [ఉ] చందు చెంచయ్య దూది ఈ నిమాగాణి య 0-40 ట్లు. నర్కారుపాట రూ. 500 లు

—చిమట రామారావు,
వాదితరపు అడ్వకేటు.

A 2 విజయవాడ సబు కోర్టులో

So No. 104 of 1965

పెట్టా సూర్యనారాయణ —వాది.

పొన్నవోలు రామచంద్రకావు—ప్రతివాది.

ఈ నెంబరు దావాలో ప్రతివాది దావా నమనులు వుద్యోగంరీత్యా వచ్చి కోవందున వచ్చి కోవకు నిమిత్తం 15-6-66 తేదికి వాయిదా వేసినారు. గనుక నదరు వాయిదానాడు పగలు 10 గంటకు నదరు కోర్టుకుహాజరై అజేవణలు తెలుపుకోవలెను. లేనియెడల ప్రతివాది పరోక్షమున దావా తీర్మానము చేయబడునని యిందు మూలకముగా తెలియజేయడమైనది.

—కె. వి. సుబ్బారావు,
వాది అడ్వకేటు.

విజయవంతమైన

ఆర్. ఆర్. ట్యుటోరియల్ కాలేజి,

16/639, శంకరఅగ్రహారము, నెల్లూరు.

అడ్మిషనులు జూన్ 1 నుండి ప్రారంభము

మార్చి 1967 ఆంధ్రా మెట్రిక్, యస్. యస్. యల్. సి. మరియు హెడ్. యస్. యస్. యల్. సి. పరీక్షలకున్నూ, విజయవాడగతి పబ్లిక్ పరీక్షలకున్నూ ఉత్తమశిక్షణ యివ్వబడును. అర్హులైన, యస్. యస్. యల్. సి. విద్యార్థులుకూడా చేర్చుకొనబడుదురు.

పిల్లలకు సులభముగా అర్థమగునట్లు బోధించుటలో నిపుణులు, అనుభవజ్ఞులు అయిన శ్రీ పి. వి. రామకృష్ణరాయల్‌గారు, శ్రీ కె అనంతరావు గారు మున్నగు ఉపాధ్యాయులు మా కాలేజి ఉపాధ్యాయులలో కలరు.

నెల్లూరులో మాచే నూతనముగా స్థాపించబడిన మా కాలేజి

యితర ముఖ్యలక్షణములు

రోజుకు 8 గంటలు విద్యాబోధన, 4 గంటల కాలము రాత్రులయందు వేరువేర చదివించుట, సువిశాలమైన కాలేజి భవనము, తరచు పరీక్షలు పెట్టుట, కొద్దికోజులుమాత్రమే శలవులు, గట్టి క్రమ శిక్షణ, అనుభవవంతులైన ఉపాధ్యాయులు, వెనుకబడ్డ విద్యార్థులకు ఫీజు తగ్గింపు, ప్రిన్సిపాలుగారు 24 గంటలు కాలేజిలోనేవుండుట, చదువుకాక నడువండు హాస్టల్, మీ మిత్రులను వెంటనే చేర్పండి. విజయము గ్యారంటీ. ప్రస్తుతం హైస్కూళ్ళయందు విజయవరగతి (పబ్లిక్ పరీక్ష)కు చదువుచున్న పిల్లలకు ఉదయము 2 గంటల, సాయంకాలం 2 గంటలు ప్రత్యేకశిక్షణనిచ్చి పబ్లిక్ పరీక్షలలో వుత్తీర్ణులగుటలో తయారుచేయబడుదురు. త్వరపడి మీ పిల్లలందరిని చేర్పించండి.

హిందీపరీక్షలు:- గవర్నమెంటు ఉద్యోగస్తులు సెకండు లాంగ్వేజి (హింది) చెప్పుకు మాస్టారులనివారందరికి సాయంకాలం 6 గం. నుండి 8 గం. మధ్య ప్రత్యేకశిక్షణనిచ్చి పరీక్షకు తయారుచేయబడుదురు.

ఇతర గ్రామములనుండి అడ్మిషనుకు వచ్చిన పిల్లలకు మంచి హాస్టలు వసతులు కల్పించబడును. గాన త్వరపడుడు.

ఏ. యన్. ఆర్. చారీ, బి. వి. బి. ఇడి.

ప్రిన్సిపాలు, 16/639, శంకరఅగ్రహారం,

నెల్లూరు

హైదరాబాదులేఖ

(మొదటి పేజీ తరువాయి)

ధానం అన్నివిశ్లేషకులుయిస్తానని హైదరాబాదులో మంగళవారంనాడు విలేఖరుల గోష్ఠిలో చెప్పారు.

కాకినాడనగరము మునిసిపల్ రెండవ రోజునే నంజీవయ్య అనువరవర్గం చీరాలలో కాంగ్రెసుఅధ్యక్షుడు కామరాజ్‌గారికి బ్రహ్మాండమైన సన్మానాన్ని ఏర్పాటు చేశారు. కాకినాడలోవలెనే పెద్ద ఊరేగింపులో కామరాజ్‌గారిని చీరాల వీధుల్లోత్రిప్పారు. స్థానిక హైస్కూలు ఆవరణలోజరిగిన బహిరంగసభకు వచ్చిన ప్రజలసంఖ్య కాకినాడసభకు వచ్చినవారికంటే వీసమాత్రంతీసిపోదు. ఇంకా హెచ్చుగానే వుండవచ్చును. నంజీవయ్యగారివర్గానికిచెందిన శాసనసభ్యులు తదితర్లు అన్నిప్రాంతాలనుంచి (వారినంత్య ఎగ్రైనవ్‌తికి) వచ్చారు. మధ్యాహ్నం జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో మంత్రి వెంకట్రావుగారు కామరాజ్‌గారి సమక్షంలో అంధ్రప్రదేశ్ కాంగ్రెసులో కరుడుగట్టుకొనిపోతున్న ఏకనాయకత్వ పెత్తనాన్ని, అప్రజాస్వామికవ్యవస్థను, ముఖ్యముగా తిమ్మారెడ్డిగారి సోషలిస్టువ్యతిరేక భావాలను విమర్శించ ప్రారంభించేసరికి కామరాజ్‌గారు కల్పించుకొని "వెంకట్రావుగారు చెబుతున్నవిషయాలన్నింటిని పరిశీలించవలసిందే, పరిశీలిస్తాము"నిచెప్పి, కాంగ్రెస్‌కార్యకర్తలకర్తవ్యంగురించి ప్రస్తావించి తమ ప్రవచనంగాన్ని పూర్తిచేశారు.

తరువాత బహిరంగసభలో దానికధ్యక్షత వహించిన కొత్త రఘురామయ్యగారు అంధ్ర కాంగ్రెస్ అధికార దాహంగూర్చి, ముఖ్యత్వం గురించి ప్రస్తావించినప్పుడు కూడా కామరాజ్‌గారు ఆ విషయమై ఏమీ వ్యాఖ్యానించలేదు.

రఘురామయ్యగారు నంజీవరెడ్డిగారి వర్గం ముఖ్యత్వానికి విసిగి వేసి సుబ్బారెడ్డిగారు ఇప్పుడు నంజీవయ్యగారితోకలిసి పనిచేయడానికి వచ్చేశారని వేదికపైగల సుబ్బారెడ్డిగారిని చూపుతూ చెప్పారు. సుబ్బారెడ్డిగారు మాత్రం తమ ప్రవచనంగంలో రఘురామయ్యగారు చెప్పింది కాదనలేదు కాని నంజీవయ్య నంజీవరెడ్డి ఉభయులు ఐక్యమై అంధ్రరాష్ట్ర శ్రేయస్సుకు దోహదం చేయాలని తమ అభిలాష అనీ, అలా చేయమని వారిద్దరికీ విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. ఆ తరువాత హైదరాబాదులో విలేఖరులతో మాట్లాడుతూకూడా తమ ఉద్దేశ్యం పీరిద్దరూఏకంకావడమేనన్నారు. నంజీవయ్యగారిసిద్ధాంతవిషయమై ప్రశ్నిస్తే, వారు చెప్పింది బాగానేవుంది; అలోచించదగినదేనని ఒప్పుకున్నారు, అలే నంజీవరెడ్డిగారిని కలుసుకునే కార్యక్రమమేదీ తమకు లేదన్నారు. పి. సి. గారు తమ ఐక్యతా ఉద్యమాన్ని ప్రారంభించడానికి పూర్వం పీరిద్దరి అభిప్రాయాన్ని అనుమతిసీ తీసుకున్నట్లు లేదు. "కలిసి ఉండండి" అనిచెప్పడానికి అనుమతి తీసుకోవాలాపేమి అని 'పి. సి.' అన్నారు.

కాకినాడనుంది తిరిగివచ్చిన నంజీవరెడ్డిగారు రాష్ట్రాభివృద్ధిలో బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో కలిగిన విభేదాలను తొలగించడానికి పూనుకున్నారు. పూర్వం రాజకీయ బ్రేక్‌ఫాస్ట్, లంచ్ మాత్రమే జరిగాయి. మంగళవారంనాడు రాజకీయ డిన్నరుకూడా జరిగింది. దీనివలితమివ్వడే బయటపడేట్టులేదు. ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు అసామాన్యమైన మూకీ భావాన్ని అవలంబిస్తున్నారు. "ఏమో బ్రదర్ రాజకీయాల విషయమై నేనేమీ అలోచించడంలేదు" అన్నారు. ఇందులో అసంతృప్తి, విరక్తి, ఔదాసీన్యం అస్పష్ట నిర్మితంగావున్నాయని వేరేచెప్పనక్కర లేదు. ఐతే మనసులోని భావాన్ని బైటికి కనపరచకపోగా అందుకు పూర్తిగా విరుద్ధమైన భావాన్ని ఎదుటమనిషిలో కలిగించగల నమస్కారాలు బ్రహ్మానందరెడ్డిగారు. ఇవాళమధ్య రాష్ట్ర రాజకీయాల్లోకలుగుతున్న పరిణామాలు, సంఘటనలు,నంజీవరెడ్డిగారి చారవ, బ్రహ్మానందరెడ్డిగారికంతగా రుచించడం లేదనడానికి తగిన ఆధారాలు లేకపోలేదు.

• • •

కాకినాడమహానగరంకాంగ్రెస్‌రాజకీయ మహానభ అనడంకంటే పంచాయతీ రాజ్య మహానభ అంటే నముచితంగా వుంటుంది. కాంగ్రెస్ పేరుతో జరిగిన మహానభకు ముందరోజున రాష్ట్ర పంచాయతీ రాజ్య మహానభ జరిగినమాట నిజమే. ఆ తర్వాత జరిగిన తతంగంకూడా దానికి సంబంధించినదే అంటే ఆశ్చర్యపడనక్కరలేదు.

పంచాయతీరాజ్య మహానభను రాష్ట్ర పంచాయతీ చేంబరు తరపున పంచాయతీ రాజ్య శాఖోద్యోగులు ఏర్పాటు చేశారు. ఇందుకు విశాలమైన పందిరిని, ఈ పందిరి కూడా అంధ్రదేశంలో తరతరాలుగా అలవాటున్న కాబాకుందికాదు; హైదరాబాదునుంది ప్రామియాలను అద్దెకు తెచ్చి వేశారు-దాని అలంకరణను, బహిరంగసభకు సుందరమైన విస్తృతమైన వేదికను, ఆహ్వానసంఘ కార్యకలను, అంతే వచ్చిన అతిథులకు స్వాగతమివ్వడం, వారి నివాసాది సౌకర్యాలు, భోజనాది అవసరాలను చూడడం, అందివ్వడం, వివరికి భోజన శాలను నిర్వహించడం, వడ్డించడం మొదలైన ఏర్పాట్లన్నీ, కాంగ్రెస్ వలంటీర్లు చేయవలసిన పనులన్నీ వివరికి ఈ.వి. నరోత్తా నృత్య ప్రదర్శనం మొదలైన వినోద కార్యక్రమాన్నికూడా అంతా వంధాయతీరాజ్య వుద్యోగులు, అధికార్లతోనవో నిర్వర్తించారు. లౌడ్ స్పీకర్లను రాష్ట్రసమాచార శాఖ నవ్వయించేయడమేకాక నిర్వహించింది.

ఒకప్పుడు కాంగ్రెస్ కార్యకర్తలను, సత్యాగ్రహాలను బ్రిటిష్ పోలీసులతో కలిసి కొట్టిద్ది, తన్నించిన తునిబుల్లి దాబుగారి అధ్యక్షతను, నంజీవరెడ్డిగారి అనుయాయ కర్తమే యోగ్యతగా బలామణి అవుతున్న ఎం. వి. యస్. సుబ్బరాజుగారి కార్యదర్శిత్వం క్రిందనువున్న రాజకీయ మహానభ అహ్వాననసంఘం చేసినదల్లా మహానభకు విచ్చేసిన ప్రత్యేకాతిథులకు, నాయకులకు భోజనాది సౌకర్యాలు ఏర్పాటు చేయడమే. అది వారు దాలా సంతృప్తికరంగా చేశారని చెప్పవచ్చును. ప్రభుత్వ కార్లను జీపుకార్లను విరివిగా వుపయోగించారు. కనీసం పెట్రోలు ఖర్చుకూడా అహ్వాననసంఘం పెట్టుకోలేదు.

మరికొన్నాళ్లుపోతే సోవియట్ యూనియన్‌లో మాదిరి మనదేశంలోకూడా ప్రభుత్వానికి పార్టీకి లేదాలేకుండా పోవచ్చు.

— —

కాకినాడ మహాసభలు

(5-వ పేజీతరువాయి)

లని యేదో కొరనరలో కొరబడి మాట్లాడమని శ్రీ బొమ్మా శేషారెడ్డిగార్ని శ్రీ అనంనంజీవరెడ్డి పురమాయించారటగాని ఎందువల్లనో అయనకూడా మాట్లాడే అవకాశాన్ని తీసుకోలేదు. ఎకాగ్రతేనేం అనంవర్గీయులు విద్యవంవర్గంవారిమీద అరోపణలు చేయడానికి కాకినాడ వేదికను బొత్తిగా వుపయోగించుకున్నట్లులేదు. విద్యవవర్గం వాడు మాత్రం కామనుకొన్నదేదో మాట్లాడివేయగలిగారు. అయితే వారది. రెండు వర్గాల వారు వేరువేరుగా, ప్రలుపేటుగా నాయకులను కల్సుకొని నెల్లూరుజిల్లా కాంగ్రెస్ అధ్యక్షతను గురించి చర్చించడం, నివేదించడం మాత్రం జరిగినట్టుంది. అగ్రనాయకుల అభిప్రాయమేమిటో అంత సులభంగా తెలుస్తుందా?

నంజీవరెడ్డిగారు మళ్ళీ 10 సంవత్సరాల పాటు పదవుల్లో వున్నవారు రిజైర్ అయి కాంగ్రెసుకు సేవచేయాలనే నినాదాన్ని విన్పించారు. ఊరికే చెప్పేదానికన్నా నంజీవరెడ్డిగారే ముందావనిచేసి మూపకూడదా అనిపించింది.

అంతరుమాట- ఒకరోజా సాయంత్రం నెల్లూరు విద్యవవర్గంవారు, మంత్రులు బి. వి. రామయ్యలు, వెంకురామానాయుడుగారల నమేతులై 'కాకినాడ' అనే స్టీమ్‌బోటులో నముద్రంమీద షికారువెళ్ళి ఎండ తావం పోగొట్టుకున్నట్లున్నారు.

— —

*** జూన్ 10 తేది విడుదల ***

కులంతో మతంతో
అందంతో అంతస్తుతో
ప్రమేయంలేనిది ప్రేమ
ప్రేమకుప్రతిఫలం ప్రేమే
ప్రేమకుఆలంబనం ప్రేమే
రెండునిండుగుండెల
అనుబంధానికి
అందమైన నిర్వచనమే
'చిలకాగోరింకా'

ఆత్మార్పణ
చిలకా గోరింకా
సంగీతం రాజేశ్వరరావు
నవయుగ
నిర్మాత దర్శకుడు
ప్రత్యగాత్మ



Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)